సూర్య 17 వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం | 24 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 235

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం బహుళ తదియ ఉ.10.42, శతభిషం రా.10.23, వర్జ్యం ఉ.6.35 నుంచి 8.05 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం మ.11.39 నుంచి 12.31 వరకు



# యువతరం బడ్జెట్



మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ 2024-25కు సంబంధించి వార్షిక బడ్జెట్‌లో యువతకు పెద్దపీట వేసింది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈసారి యువతకు, విద్యార్థులకు, ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది.

## 4.1 కోట్ల యువత కోసం 5 స్పెషల్ స్కీమ్స్

- దేశీయ విద్యా సంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు
- కొత్తగా ఉద్యోగంలో చేరితే నెల జీతం బోనస్
- విద్య, ఉపాధి, నైపుణ్యానికి రూ.1.48 లక్షల కోట్లు

### మహిళలకు పెద్దపీట


దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బడ్జెట్ ను ఉదయం 11 గంటలకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ వరుసగా ఏడోసారి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా రికార్డు నెలకొల్పారు. వీరికి లబ్ధి చేకూరేలా ఏకంగా రూ. 3 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు, వర్కింగ్ మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం హాస్టళ్లను ఏర్పాటు చేయనుందని మంత్రి తెలిపారు.

3 లో

# ఫలించిన బాబు వ్యూహం

## విమర్శలెన్ని వచ్చినా వెనక్కి తగ్గని వైనం

- బడ్జెట్ ముందు చేసిన ఢిల్లీ పర్యటనలు కలిసివచ్చాయి
- మిత్రధర్మం పాటించిన జనసేన - బిజేపీలు
- మునుపెన్నడూ లేనట్టు ఏపీకి నిధుల వరద
- కూటమి నేతలపై సర్వత్రా అభినందన జల్లు



ఎన్డీయే 3.0 కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యంగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం దక్కిందనే చెప్పాలి. పార్లమెంటులో తాజాగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించడం వెనుక చంద్రబాబు గతంలో చేసిన ప్రయత్నాలు ఫలించినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఏపీలో వివిధ సందర్భాలపై ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించమేకాదు విభజన తర్వాత ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రానికి ఆర్థిక సాయం ప్రకటించి చేయూత అందించారు.

7 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# వరాల జల్లు కురిపించిన నిర్మలమ్మకు ప్రశంసల వర్షం

- మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు
- ప్రజానీకం నుంచి పెద్ద ఎత్తున అభినందనలు
- కేంద్రమిచ్చే ఊతంతో ముందుకు దూసుకుపోతామంటున్న మంత్రులు



2 లో

# బడ్జెట్‌తో ఏపీకి ఊరట

- అమరావతి, పోలవరంల నిర్మాణం వేగవంతం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సహకారం
- భారత పరిశ్రమల సమాఖ్య ఏపీ చాప్టర్



2 లో

విభజన అనంతరం గత పదేళ్లలో ఈసారి కేంద్ర బడ్జెట్లో జరిగిన కేటాయింపులు రాష్ట్రానికి ఊరట కలిగించేవిగా ఉన్నాయని భారత పరిశ్రమల సమాఖ్య ఏపీ చాప్టర్ అభిప్రాయపడింది. అమరావతి రాజధాని అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తి, వెనుకబడిన జిల్లాల ప్రగతికి చేయూత, పారిశ్రామిక అభివృద్ధి నడవాకు సహకారం తదితర నిర్ణయాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సహకారం ఉందనే సంకేతాన్ని ఇచ్చిందని పేర్కొంది. చిన్న మధ్యతరహా పరిశ్రమలతోపాటు ఖాయిలా పరిశ్రమలు తిరిగి తమ ఉత్పత్తులను ప్రారంభించేందుకు అనువైన సాయం అందిస్తామని భరోసా ఇచ్చేలా ఈ బడ్జెట్ ఉందని కితాబిచ్చింది.

## అంతా ఇంతే!




లేదంటే మోడీ పీఠం కదులుతుందని భయపడ్డారేమో సార్

# నాడు-నేడులో భారీగా అవినీతి

- నివేదిక అందిన తరువాతనే నిర్ణయం
- వైసీపీ నేతల చేరికలపై ఉమ్మడి నిర్ణయం
- లోకేష్ ఛాంబర్‌లో బీజేపీ నేతల చర్చ



నాడు-నేడు పథకం అమలులో భారీగా అవినీతి జరిగిందని, దానిపై విచారణ జరుగుతుందని, నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో నాడు-నేడు ఒకటి. దీనికింద రాష్ట్రంలో వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించింది. ఇంగ్లీష్‌లో విద్యాబోధనకూ శ్రీకారం చుట్టింది.

వివరాలు-2లో

## పోలవరం, అమరావతికి మంచి రోజులు



- వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత
- బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామం
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

వివరాలు-2లో


# జగన్ వల్లనే కుంటుబడిన గ్రామీణాభివృద్ధి

- నిధుల మళ్లింపుపై విచారణ
- రూ.9 వేల కోట్ల కేటాయింపునకు రూ.998 కోట్లే విడుదల
- మౌలిక సదుపాయాలు లేని గ్రామాలే అధికం
- ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడి

మాజీ ముఖ్యమంత్రి జగన్ వల్లనే రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి కుంటుబడిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. గ్రామాల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వ విడుదల చేసిన నిధులను అప్పటి సీఎం జగన్ ఇతర పనులకు మళ్లించారన్నారు. దీని గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పన, ఇతర పనులకు నిధులు కేటాయించే అవకాశం లేకుండా పోయింది.



వివరాలు-2లో



# సర్వతోముఖాభివృద్ధి సాధించేవరకు కలిసే ఉంటాం

అమరావతి బ్యూరో ప్రతినిధి... అసెంబ్లీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం సర్వతోముఖాభివృాఎద్ధి సాధించేవరకు కూటమి కలిసే ముందుకు సాగుతుందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టత ఇచ్చారన్నారు సీఎం చంద్రబాబు. ఏపీలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొత్తం ఐదు రోజులు సమావేశాలు నిర్వహించాలని తీర్మానించారు. సభకు వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని ప్రారంభించారు. అమరావతికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందని తెలిపారు. అందుకు కేంద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేంద్రం పోలవరం పూర్తిచేస్తామనడం అభినందనీయం అన్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ఫలితాలపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ 4న వచ్చిన ఫలితాలు కొత్త చరిత్ర సృాఎష్టించాయన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమికి 93శాతం స్ట్రైక్ రేట్.. 57శాతం ఓట్లు వచ్చాయన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో కూడా ఇలాంటి ఫలితాలు రాలేదన్నారు. భవిష్యత్ తరాల కోసం బాధ్యతతో ఓటేశారని ఓటర్లను కొనియాడారు. టీడీపీ, జనసేనకు బీజేపీ తోడవడంతో ఎన్నికల ఫలితాల్లో సునామీ వచ్చిందని చెప్పారు. అలాగే సామాజిక బాధ్యతతో పవన్ ముందుకు వచ్చారని తెలిపారు. టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని, రాష్ట్రంలో అప్పుడు నెలకొన్న రాజకీయ పరిస్థితులను గమనించి పవనే ముందు పొత్తును ప్రకటించారన్నారు. బీజేపీ కూడా కలిసిరావడంతో భారీ విజయం సాధించామన్నారు సీఎం చంద్రబాబు. ఇదే క్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఉద్దేశిస్తూ చురకలు అంటించారు. ప్రతిపక్ష నాయకుడికి సభకు వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. గతంలో ఏమైనా మంచి పనులు చేసి ఉంటే చెప్పేందుకు ధైర్యం ఉంటుందన్నారు.

# జగన్ వల్లనే కుంటుబడిన గ్రామీణాభివృద్ధి



● నిధుల మళ్లింపుపై విచారణ ● రూ.9 వేల కోట్ల కేటాయింపునకు రూ.998 కోట్లే విడుదల
● మౌలిక సదుపాయాలు లేని గ్రామాలే అధికం ● ప్రశోత్తరాల సమయంలో వెల్లడి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి జగన్ వల్లనే రాష్ట్రంలో గ్రామీణాభివృాఎద్ధి కుంటుబడిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. గ్రామాల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వ విడుదల చేసిన నిధులను అప్పటి సీఎం జగన్ ఇతర పనులకు మళ్లించారన్నారు. దీని గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పన, ఇతర పనులకు నిధులు కేటాయించే అవకాశం లేకుండా పోయింది. దీంతో గ్రామీణాభివృాఎద్ధి కుంటుబడిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పంచాయతీ రాజ్ విభాగంలో భారీగా నిధుల మళ్లింపు చోటు చేసుకుందని, ఆ శాఖను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

ఆ నిధులు ఏమయ్యాయనే విషయంపై విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని సభలో అన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమ యంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు పవన్ కళ్యాణ్ సమా . దానాలను ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను అభివృాఎద్ధి చేయడం, మౌలిక సదుపాయాలను కల్పించాలనే ఉద్దేశంతో 14, 15వ ఆర్థిక సంఘం సుమారు 9,000 కోట్ల రూపా యలకు పైగా నిధులను గత ప్రభుత్వానికి మంజూరు చేసిందని అన్నారు. ఈ నిధులను గత ప్రభుత్వం మళ్లించి ందని వివరించారు. కేంద్ర ఆర్థిక కమిషన్ గ్రాంట్‌గా మంజూరు చేసిన ఈ నిధుల్లో భారీగా మళ్లింపు చోటు చేసుకుందని పవన్ కళ్యాణ్.. సభ దృాఎష్టికి తీసుకొచ్చారు.

ఫైనాన్స్ కమిషన్ 9,000 కోట్ల రూపాయలను మంజూరు చేసినప్పటికీ.. ఇందులో 998 కోట్ల రూపాయల మొత్తం ఇప్పటికీ విడుదల కాలేదని వివరించారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు గతంలో రాష్ట్రంలో అయిదు గ్రామ పంచాయ తీలను సందర్శించిన సందర్భంగా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని పవన్ తెలిపారు.

నిధుల మళ్లింపుపై 2023 అక్టోబర్ 23వ తేదీన కేంద్రం.. అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాసిందని ఆయన గుర్తు చేశారు.

ఈ నిధులను మళ్లించడం వల్ల గత ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృాఎద్ధి కుంటుపడిందని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

# ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ౄ) ప్రతినిధులతో సమావేశమయ్యారు. డిజిటల్ కామర్స్ మార్కెట్ ద్వారా రాష్ట్ర ప్రజలకు వేగవంతమైన వృాఎద్ధిని సాధించే అంశంపై చర్చించారు. ఆయా ఉత్పత్తులను డిజిటల్ కామర్స్, మార్కెట్ అవకాశాలు కల్పించడంపై ప్రధానంగా చర్చించారు. రైతులు, నేత కార్మికులు, కళాకారులు, డ్రైవర్లు, స్టార్టప్‌లు, లు, చిన్న దుకాణదారులతో సహా వివిధ వర్గాల ప్రజల జీవితాలను మార్చడానికి ౄ యొక్క ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవడంపై చర్చించారు. ౄ ప్లాట్‌ఫారమ్ ఇ-కామర్స్ ద్వారా కొనుగోలుదారులు, విక్రేతలు సులభంగా అనుసంధానం అయ్యేలా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. దీనిలో భాగంగా హార్టికల్చర్, ఆక్వా తదితర రంగాల ఉత్పత్తులను ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు సాగించే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు.

# నాడు-నేడులో భారీగా అవినీతి



● నివేదిక అందిన తరువాతనే నిర్ణయం ● వైసీపీ నేతల చేరికలపై ఉమ్మడి నిర్ణయం
● లోకేష్ ఛాంబర్‌లో బీజేపీ నేతల చర్చ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాడు-నేడు పథకం అమలులో భారీగా అవినీతి జరిగిందని, దానిపై విచారణ జరుగుతుందని, నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని మానవ వనరుల అభివృాఎద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో నాడు-నేడు ఒకటి. దీనికింద రాష్ట్రంలో వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించింది. ఇంగ్లీష్‌లో విద్యాబోధనకూ శ్రీకారం చుట్టింది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నాడు-నేడు పథకంపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయి. చంద్రబాబు సర్కార్ దీన్ని కొనసాగిస్తుందా? లేదా? అనే చర్చ మొదలైంది. దీనిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన లిఖిత పూరకంగా సమాధానం ఇచ్చారు. నాడు- నేడు కింద తొలిదశలో 15,713 పాఠశాలలను గత ప్రభుత్వం అభివృాఎద్ధి చేసిందని వివరించారు. రెండో విడత కింద 22,311 పాఠశాలల్లో పనులు చేపట్టిందని అన్నారు. ఇది పూర్తి కావడానికి 3,907.75 కోట్ల రూపాయలు అవసరమౌతాయని నారా లోకేష్ లెక్కగట్టారు. మూడో విడత కింద 14, 845 పాఠశాలల్లో ఎలాంటి పనులు ప్రారంభించలేదని నారా లోకేష్ చెప్పారు. వీటిని పూర్తి చేయడానికి మరో 3,008 కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వం 900 కోట్ల రూపాయల మేర బిల్లులను పెండింగ్‌లో ఉంచిందని నారా లోకేష్ సభ దృాఎష్టికి తీసుకొచ్చారు. అయినప్పటికీ- ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్లు భారీగా పెరిగాయని, 72,192 మంది విద్యార్థులు మధ్యలోనే బడి మానివేశారని నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ పథకంలో భారీగా అవినీతి చోటు చేసుకున్నట్లు కోర్టులో పిటీషన్ వేశారని, దీనిపై పూర్తిస్థాయి నివేదిక అందిన తరువాత చర్యలు తీసుకుం టామని అన్నారు. ఏడాది లోగా ప్రభుత్వ స్కూళ్లను ప్రైవేటుకు ధీటుగా అభివృాఎద్ధి చేస్తామని చెప్పారు. వైసీపీ నాయకుల చేరికలపై ఉమ్మడిగా నిర్ణయం తీసుకోవాలని టీడీపీ, బీజేపీ నాయకులు అభిప్రాయానికి వచ్చారు. మంత్రి లోకేష్ ఛాంబర్ లో ఈ రెండు పార్టీల శాసన సభ్యుల మధ్య ఆసక్తికర చర్చ జరిగింది.

చాలామంది వైసీపీ నేతలు బీజేపీలో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, పార్టీలో చేరికలపై తొందరపాటు నిర్ణయాలు తీసుకోవట్లేదని బీజేపీ నేతలు మంత్రి నారా లోకేష్‌కు తెలియజేశారట. పార్టీలో చేరికపై ఉమ్మడిగా నిర్ణయిద్దామని.. లోకేష్ దృాఎష్టికి తీసుకెళ్లారట బీజేపీ నేతలు. వైసీపీ నేతలు బీజేపీలో చేరికపై కూటమి నేతలు కలిసి కూర్చొని మాట్లాడుకుంటే మంచిదనే అభిప్రాయాన్ని లోకేష్ ముందుంచారట బీజేపీ నేతలు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. ఈ ప్రతిపాదన మంచిదని, ఈ విషయాన్ని తమ పార్టీ అధినేత దృాఎష్టికి కూడా తీసుకువెళ్తామని బీజేపీ నేతలకు ఆయన చెప్పినట్టు తెలుస్తోంది.

తోట త్రిమూర్తులు బీజేపీలో చేరుతున్నారంటూ వస్తోన్న వార్తలపై సైతం ఈ సమావేశంలో చర్చ జరిగింది. అయితే, తనకు తెలిసి తోట త్రిమూర్తులు చేరిక గురించి ఎటువంటి సమాచారం లేదని సత్య కుమార్ సమాధానం ఇచ్చినట్టుగా తెలుస్తోంది.


ఈ సమావేశంలో నారా లోకేష్, నల్లమిల్లి రామకృాఎష్ణ రెడ్డి, మంత్రి సత్యకుమార్‌లతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొన్నట్టు తెలుస్తోంది. అయితే వైసీపీ నేతలు టీడీపీలోకి కాకుండా ఇలా బీజేపీలో చేరడానికి ఆసక్తి చూపించడంతో ఆ పార్టీ నేతలు అసంతృాఎప్తిగా ఉన్నట్టు సమాచారం.

# సీఎం ఆలోచనలకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా కేంద్రం అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించిందని, ఇది ఎంతో శుభ పరిణామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృాఎహ నిర్మాణ శాఖాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. మీడియా సెంటరులో మంగళవారం మంత్రి మాట్లాడారు. రాష్ట్ర అభివృాఎద్ధికి 15 వేల కోట్ల రూ.ల ఆర్థిక సహాయం అందించడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అధిక నిధులు కేటాయించడం సుభ పరిణామని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు 2019 నాటికి 72 శాతం పూర్తి చేస్తే ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేయకుండా నాశనం చేసిందన్నారు. రాయలసీమ,పక్రాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ఫ్యాకేజి కింద కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించిందన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక నడవా,చెన్నై-బెంగుళూర్ పారిశ్రామిక నడవాలకు బడ్జెట్లో ప్రత్యేక ప్రాధన్యతను ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు. కొప్పర్తి,ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృాఎద్ధికి తగిన నిధులు కేటాయించారని, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిదులు కేటాయించడం వలన రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. విభజన చట్టంలోని హామీల అమలును కూడా విస్మరించకుండా నిధులు కేటాయించారని ఆయన వివరించారు.

# స్పీకర్ నూతన ఒరవడి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. సమావేశంలో ఒక్క ఇంగ్లీష్ పదం కూడా వాడకుండా అచ్చమైన తెలుగులో స్పీకర్ ప్రసంగించి అందరి అభినందనలకు పాత్రులయ్యారు. తెలుగు భాషా పట్ల స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయానికి మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో ప్రశంసించారు. తమ మాతృాఎభాషకు గౌరవం ఇచ్చే ఈ ప్రయత్నం అనేకమందికి స్ఫూర్తిదాయకమైంది. అలాగే, ప్రభుత్వ పనుల్లో తెలుగు భాషా వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా ఇది కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. స్పీకర్ గారి ఈ నిర్ణయం తరువాత, ఇతర నాయకులు, సభ్యులు కూడా తమ ప్రసంగాల్లో తెలుగు వాడాలన్న సంకల్పాన్ని ప్రదర్శించారు. ఈ ఒరవడి వల్ల భవిష్యత్తులో తెలుగుకు మరింత ప్రాధాన్యం కలిగే అవకాశం ఉందని ఆశిస్తున్నారు.

# పోలవరం, అమరావతికి మంచి రోజులు

● వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ● బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామం
● రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృాఎద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో పోలవరం, అమరావతికి మంచి రోజులు వచ్చాయని, వ్యవసాయ రంగ అభివృాఎద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామమని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. రాష్ట్ర రైతాంగం కలల ప్రాజెక్టు పోలవరానికి ఆర్థిక తోడ్పాటు, నవ్యాంధ్ర రాజధాని అమరావతి అభివృాఎద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించడం, వెనుకబడిన ప్రాంతాలకు - రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించడం పట్ల్యా ప్రభుత్వానికి, ప్రధాని మోదీ గారికి అచ్చెన్నాయుడు గారు ధన్యవాదాలు తెలియజేశారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన, ప్రజల సమస్యల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ఈ కేటాయింపులు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృాఎద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయని మంత్రి అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాది వ్యవసాయానికి రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు.ఉత్పాదకత పెంపుపై దృాఎష్టి సారించడం, ప్రకృాఎతి వ్యవసాయం ప్రోత్సాహంతో పప్పుధాన్యాలు మరియు నూనెగింజల కోసం మిషన్ల ఏర్పాటు.. ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయిలో క్లస్టర్‌లను వినియోగ కేంద్రాల దగ్గరలో అభివృాఎద్ధి చేసేందుకు కృాఎషి. కూరగాయల సాగులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు, ప్రోత్సాహం.. కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తి తయారీలో స్టార్టప్‌లు, సహకార వ్యవస్థను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు ఎన్నో ప్రయోజనాలు కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు.

ౄ ఉపయోగించి డిజిటల్ పంట సర్వే, రొయ్యల ఉత్పత్తి ఎగుమతి, నేషనల్ కోపరేటివ్ పాలసీ అనుసరించి నాబార్డు ప్రోత్సహంతో ఆక్వా ఉత్పత్తి మరియు ఎగుమతుల్లో అభివృాఎద్ధికి ప్రత్యేక చర్యలతో పాటు జాతీయ సహకార విధానం ద్వారా సహకార వ్యవస్థ సమగ్ర అభివృాఎద్ధికి చర్యలు వంటి సంస్కరణలు ఎంతగానో మేలు చేకూరుస్తాయని అభిప్రాయపడ్డారు.

# బడ్జెట్‌తో ఏపీకి ఊరట


● అమరావతి, పోలవరంల నిర్మాణం వేగవంతం
● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సహకారం
● భారత పరిశ్రమల సమాఖ్య ఏపీ చాప్టర్



అమరావతి బ్యూరో... విభజన అనంతరం గత పదేళ్లలో ఈసారి కేంద్ర బడ్జెట్లో జరిగిన కేటాయింపులు రాష్ట్రానికి ఊరట కలిగించేవిగా ఉన్నాయని భారత పరిశ్రమల సమాఖ్య ఏపీ చాప్టర్ అభిప్రాయపడింది. అమరావతి రాజధాని అభివృాఎద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తి, వెనుకబడిన జిల్లాల ప్రగతికి చేయూత, పారిశ్రామిక అభివృాఎద్ధి నడవాకు సహకారం తదితర నిర్ణయాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సహకారం ఉందనే సంకేతాన్ని ఇచ్చిందని పేర్కొంది. చిన్న మధ్యతరహా పరిశ్రమలతోపాటు ఖాయిలా పరిశ్రమలు తిరిగి తమ ఉత్పత్తులను ప్రారంభించేందుకు అనువైన సాయం అందిస్తామని భరోసా ఇచ్చేలా ఈ బడ్జెట్ ఉందని కితాబిచ్చింది. ఆక్వా రంగంలో పన్నుల రాయతీ వల్ల పరిశ్రమ మరింత వృాఎద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. నైపుణ్యాభివృాఎద్ధి, ఉద్యోగ అవకాశాల మెరుగుదల, వేతన జీవులకు పన్నుల ఊరట వంటివి ఆహ్వానించదగిన నిర్ణయాలుగా అభివర్ణించింది. ఆంధ్రప్రదేశ్ వునర్విభజన చట్టానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించడమే కాకుండా నిదులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించడం శుభపరిణామంగా పరిశ్రమ ప్రకటించింది. కేంద్ర బడ్జెట్‌ను ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్వాగతించింది. వ్యవసాయ అనుబంధ రంగాలకు ఊతమిచ్చేందుకు పరిశోధన, వంగడాల విడుదల విషయంలో దృాఎష్టి సారించిందని- ఏపీ ఛాంబరు ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు అన్నారు. పారిశ్రామిక రంగం ముందుకు తీసుకెళ్లేందుకు నైపుణ్యాభివృాఎద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ఆహ్వానించదగిన పరిణామంగా పేర్కొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి ఈ ఏడాది 15 వేల కోట్లు రూపాయలు కేటాయించడం, దేశీయ విదేశీయ ఏజెన్సీల ద్వారా ఆర్థిక వనరులను రాజధాని నిర్మాణానికి సమకూరుస్తామని ప్రకటించడం, పోలవరం నిర్మాణానికి అవసరమైన పూర్తి నిధులను సమకూరుస్తామని పేర్కొనడం సానుకూల అంశాలన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడల అభివృాఎద్ధి కోసం అవసరమైన నిధులు సమకూర్చడం ద్వారా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు రావడానికి ఈ బడ్జెట్ ఊతం ఇస్తుందన్నారు. పూర్వోదయ కింద తూర్పు భారతదేశ మౌలిక సదుపాయాల అభివృాఎద్ధికి అవసరమైన నిధులు కేటాయించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కి స్థానం కల్పించారన్నారు. యువతకు ఉపాధికి తగిన అవకాశాలు మెరుగుపరిచారని తెలిపారు.

# వరాల జల్లు కురిపించిన నిర్మలమ్మకు ప్రశంసల వర్షం

● మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు ● ప్రజానీకం నుంచి పెద్ద ఎత్తున అభినందనలు
● కేంద్రమిచ్చే ఊతంతో ముందుకు దూసుకుపోతామంటున్న మంత్రులు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళవారం పార్లమెంట్ లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ బడ్జెట్ లో ఆర్థిక మంత్రి వరాల జల్లును కురిస్తే ఏపీ ప్రజానీకం, కూటమి ప్రభుత్వం ప్రశంసల వర్షం కురిపిస్తోంది. చాలా కాలం తరువాత కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రాధాన్యత లభించిందని సామాన్య ప్రజానీకం చెబుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొనే సంబంధాలను బట్టి నిధుల కేటాయింపు ఉంటుంది. సంబంధాలు మంచిగా ఉంటే నిధులు అధికంగా కేటాయించే అవకాశాలు ఉంటాయి. వ్యతిరేకంగా ఉంటే తెలంగాణకు జరిగిన కేటాయింపుల వలే ఉంటాయి. ఏపీ ప్రభుత్వం ఎన్డీయేకు మిత్రపక్షంగా ఉండటం వల్ల నిధుల కేటాయింపు అధికంగా జరగడానికి ఒక కారణమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్రంతో కొనసాగించిన సంప్రదింపులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు వివరించడం వల్లనే ఈ కేటాయింపులు జరిగాయని కూటమి ప్రభుత్వంలో శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా అమరావతి రాజధానికి సుదీర్ఘ విరామం తర్వాత కేంద్రం నిధులు కేటాయించడంపై వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చాక నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ఇదే కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మొత్తంగా ఆమెకు ఇది ఏడవది. ఇప్పటి వరకు ఆరుసార్లు బడ్జెట్‌ను సభకు సమర్పించారు. వీటన్నింటిలోనూ ఇప్పటి బడ్జెట్ ఆంధ్రకు అత్యధి ప్రయోజనాలను కలిగించనుంది. నిర్మలమ్మ బడ్జెట్ ఏపీకీ అనుకూలంగా ఉండటంతో వివధ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాటి వివరాలు వారి మాటల్లోనే....

**సీఎం చంద్రబాబు :** రాష్ట్ర ప్రజల తరవున ప్రధాని మోదీ, నిర్మల సీతారామన్‌కు కృాఎతజ్ఞతలు తెలియజేస్తోన్నానని అన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం, పారిశ్రామిక రంగంతో పాటు వెనుకబడిన జిల్లాల అభివృాఎద్ధికి సహకారం అందిస్తామని ప్రకటించడం సంతోషకరమని అన్నారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఈ అంశాలతో పాటు కేంద్రం ప్రకటించిన మద్దతుతో రాష్ట్రాన్ని వునర్నిర్మించుకుంటామని చంద్రబాబు చెప్పారు. దీని కోసం సుదీర్ఘంగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్.. మరింత ప్రగతికారకంగా, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉందని చెప్పారు.

**మంత్రి లోకేష్ :** కేంద్ర బడ్జెట్ పై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేశారు. బడ్జెట్లో రూ.15 వేల కోట్లు కేటాయించి ఆంధ్రప్రదేశ్ వునర్నిర్మాణానికి కట్టుబడిన ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరవున కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

**పౌరవిమానయానమంత్రి రామ్మోహన్ నాయుడు :** కేంద్ర మంత్రి బడ్జెట్ ను స్వాగతించారు. తమ ప్రభుత్వంలో అమరావతి రాజధానికి నిధుల ప్రకటన రావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని నిధులు ఇస్తామని ఆర్థికమంత్రి ప్రకటించడాన్ని స్వాగతించారు. వెనుకబడిన ప్రాంతాలకు కూడా నిధులు ఇస్తామని చేసిన ప్రకటన కూడా శుభపరిణామం అన్నారు. ఐదుకోట్ల మంది ఏపీ ప్రజలు ఊపిరిపీల్చుకునే బడ్జెట్ ఇది అంటూ రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు.

## కేంద్ర బడ్జెట్ 2024-25లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య కేటాయింపులు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మునుపెన్నడూ లేని రీతిలో కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు జరిగాయి. వీటి వలన ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలు అభ్యున్నతికి అవకాశం ఏర్పడనుంది. అదే విధంగా , రైతులకు జీవనాడి పోలవరం నిర్మాణాల వలన ధాన్యాగారంగా పేరుగాంచిన ఉభయ గోదావరి జిల్లాల అభ్యున్నతి, అమరావతి నిర్మాణం వలన అమరావతి నిర్మాణం వలన విజయవాడ, గుంటూరు నగరాలు విస్తరించే అవకాశాలు ఏర్పడుతున్నాయి.ఆ కేటాయింపుల వివరాలు ఇవి.

1. భారతదేశానికి తూర్పున ఉన్న రాష్ట్రాలు సమృాఎద్ధిగా, బలమైన సాంస్కృాఎతిక సంప్రదాయాలను కలిగి ఉన్నాయి. బిహార్, జార్ఖండ్, పశ్చిమ బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ను కలువుతూ దేశంలోని తూర్పు ప్రాంతం సర్వతోముఖాభివృాఎద్ధికి 'పూర్వోదయ' ప్రణాళిక రూపొందిస్తాం. మానవ వనరుల అభివృాఎద్ధి, మౌలిక సదుపాయాలు, ఆర్థిక అవకాశాల కల్పనపై ఈ ప్రణాళిక దృాఎష్టి పెడుతుంది. 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ఇంజిన్‌గా ఆ ప్రాంతాన్ని మారుస్తుంది.

2. ఆంధ్రప్రదేశ్ వునర్విభజన చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం బలమైన ప్రయత్నాలు చేసింది. రాష్ట్రానికి రాజధాని ఉండాల్సిన అవసరాన్ని గుర్తించి, బహుపాక్షిక అభివృాఎద్ధి సంస్థల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) 15,000 కోట్లు కేటాయిస్తాం. రాబోయే సంవత్సరాల్లో అదనవు మొత్తాలు అందిస్తాం.



# మహిళలకు పెద్దపీట

- రూ.3 లక్షల కోట్లు కేటాయింపు
- వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్యం పెంపుపై ఫోకస్
- వర్కింగ్ లేడీస్ కోసం కేంద్ర ప్రభుత్వ హాస్టళ్లు

దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బడ్జెట్ ను ఉదయం 11 గంటలకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ వరుసగా ఏడోసారి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా రికార్డు నెలకొల్పారు. ఈ బడ్జెట్లో మహిళలకు, బాలికలకు పెద్దపీట వేశారు. వీరికి లబ్ధి చేకూరేలా ఏకంగా రూ. 3 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వర్క్‌ఫోర్స్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు, వర్కింగ్ మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం హాస్టళ్లను ఏర్పాటు చేయనుందని మంత్రి తెలిపారు. ఇక ఉపాధి, నైపుణ్యం, లు (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్)తో పాటు మధ్యతరగతి వంటి నాలుగు ప్రధాన రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దేశంలోని 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం ఈ నాలుగు రంగాలపై దృష్టి సారిస్తుందని ఆమె చెప్పారు. ఈ రంగాలకు రానున్న రోజుల్లో రూ. 2 లక్షల కోట్ల నిధులను కేటాయించనున్నట్లు మంత్రి వివరించారు. అలాగే జాబ్ మార్కెట్లోకి అడుగుపెట్టే దాదాపు 30 లక్షల మంది యువతకు ఒక నెల ప్రావిడెంట్ ఫండ్ సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

ఇదిలా ఉంటే కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్ కారణంగా దేశంలో బంగారం, వెండి ధరలు తగ్గనున్నాయి. అలాగే స్మార్ట్ ఫోన్ల ధరలు కూడా తగ్గే జాబితాలో ఉన్నాయి. సెల్ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గించనున్నారు. వీటితో పాటు మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఎక్స్రే మిషన్లపై జీఎస్టీ తగ్గించనున్నారు. ఇక 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీతో పాటు, సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గించనున్నారు. ఈ ఏడాది మొత్తం రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టింది.



# ఇది యువతరం బడ్జెట్

- 4.1కోట్ల యువత కోసం 5 స్పెషల్ స్కీమ్స్
- దేశీయ విద్యా సంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10లక్షల వరకు రుణాలు
- కొత్తగా ఉద్యోగంలో చేరితే నెల జీతం బోనస్
- విద్య, ఉపాధి, నైపుణ్యానికి రూ.1.48 లక్షల కోట్లు

న్యూఢిల్లీః మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ 2024-25కు సంబంధించి వార్షిక బడ్జెట్ లో యువతకు పెద్దపీట వేసింది. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఈసారి యువతకు, విద్యార్థులకు, ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ప్రధాన మంత్రి ప్యాకేజీలో భాగంగా నిరుద్యోగుల కోసం 3 ఉద్యోగ అనుసంధాన ప్రోత్సాహకాలను ప్రవేశపెడుతున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం విద్యార్థులకు రూ.10లక్షల వరకు రుణాలు ప్రకటించారు. విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ ఇస్తామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించేందుకు రూ.2 లక్షల కోట్లు కేటాయించారు. అలాగే 20 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పిస్తామని, అందుకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ పథకాలను ఈపీఎఫ్ఓలో నమోదు ఆధారంగా వీటి అమలు చేస్తామని వెల్లడించారు. తొలిసారి సంఘటిత రంగంలోకి ప్రవేశించిన ఉద్యోగులకు ఒక నెల వేతనం మూడు వాయిదాల్లో చెల్లిస్తామని నిర్మల పేర్కొన్నారు. గరిష్ఠంగా రూ.15వేలు చెల్లిస్తామని ప్రకటించారు. గరిష్ఠంగా లక్ష లోపు వేతనం ఉన్న వారు అర్హులు అని క్లారిటీ ఇచ్చింది. ఈ పథకం కింద 210 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరనుంది.

500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాలు

500 పెద్ద కంపెనీల్లో కోటికి మంది యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కేంద్రం వంద నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు నిర్మించనున్నట్లు ప్రకటించింది. 12 విస్తృతస్థాయి పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది.పీపీపీ విధానంలో డార్మిటరీ తరహాలో పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మించనుంది.

అలానే కాశీ తరహాలో గయా ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది.

బిహార్ రాజ్ గిరి జైన్ ఆలయాభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించింది. టూరిజం కేంద్రంగా నలందాను అభివృద్ధి చేస్తామంది.

## కొత్త పన్ను విధానంలో స్లాబ్‌ల మార్పు


- రూ.3లక్షల ఆదాయం వరకు జీరో టాక్స్
- స్టాండర్డ్ డిడక్షన్ 50 నుంచి 75వేలకు పెంపు





కొత్త పన్ను విధానంలో కేంద్రం మార్పులు చేసింది. రూ.3లక్షల వరకు జీరో టాక్స్ విధానాన్ని తీసుకొచ్చింది. రూ.3లక్షల నుంచి రూ.7లక్షల వరకు 5 శాతం, రూ.7లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 10 శాతం, రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు 15 శాతం స్లాబ్లు మార్చారు. కొత్త ట్యాక్స్ విధానంలో పన్ను స్లాబ్ లు మార్చిన కేంద్రం కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ను పెంచింది. అయితే మధ్యతరగతికి మేలు చేకూర్చేలా ఐటీ చట్టాన్ని సమీక్షిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి తెలిపారు. టీడీఎస్ను సరళీకృతం చేస్తామన్నారు. కొత్త విధానం వల్ల రూ.17,500 పన్ను ఆదా కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కామర్స్ టీడీఎస్ 0.1 శాతానికి తగ్గించారు.

## కేంద్ర బడ్జెట్ 2024-25 విశేషాలివే...

అంచనా రూ.32.07 లక్షల కోట్లు
టీడీఎస్ లో టీసీఎస్ కలిపే వెసులుబాటు
ఈ-కామర్స్ సంస్థలకు టీడీఎస్ రేట్లు తగ్గింపు
క్యాపిటల్ గెయిన్స్ పన్ను రూ.2.5 లక్షలకు పెంపు
అమోనియం నైట్రేట్ పై కస్టమ్స్ డ్యూటీ 7.5 శాతం నుంచి 10 శాతానికి తగ్గింపు
లెదర్ ఉత్పత్తులపై పన్ను తగ్గింపు
ఏంజిల్ ట్యాక్స్ పూర్తిగా ఎత్తివేత
ఈజ్ ఆఫ్ డూయింగ్ కోసం జన్ విశ్వాస్ 2 బిల్లుపై సమాలోచనలు
రొయ్యలు, చేపల ఫీడ్ పై బీసీడీ 5%కి తగ్గింపు
మొబైల్స్ పై 15 శాతం కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు
సోలార్ ఉత్పత్తులపై, 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు
బంగారం, వెండి పై 6 శాతం, ప్లాటినంపై 6.4 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు
అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
2024-25 బడ్జెట్ అంచనా రూ.32.07 లక్షల కోట్లు
3 రకాల క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
మరింత సరళతరంగా ఎఫ్.డి.ఐ నిబంధనలు
జీఎస్టీని మరింత సరళంగా, హేతుబద్ధంగా మార్చుతాం
జీఎస్టీతో పన్నుభారం తగ్గిందన్న నిర్మలమ్మ
పట్టణ ప్రాంతాల్లోని భూములకు జీఐపీతో డిజిటలైజేషన్
గ్రామీణ ప్రాంతాల్లో భూముల కోసం భూ ఆధార్
వారణాసి తరహాలో గయాలో టెంపుల్ కారిడార్..
కార్మికులకు సంక్షేమం శ్రమ్ పోర్టు
త్వరలో రూ.100 కోట్ల రుణాలు ఇచ్చే కొత్త పథకం
ఎం.ఎస్.ఎం.ఈలకు క్రెడిట్ గ్యారంటీ పథకాలు
వరదలతో నష్టపోతున్న బీహార్ కు రూ.11వేల కోట్లు కేటాయింపు
5 వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు
గృహ నిర్మాణాలకు రూ.2.2 లక్షల కోట్లు.. అర్బన్ హౌసింగ్ కు ఐదేళ్లలో నిధులు
ఎన్టీపీసీ బీహెచ్ఈఎల్ సంయుక్త నిర్వహణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికై రూ.11.11 లక్షల కోట్లు
రానున్న ఐదేళ్లలో 5 లక్షల మందికి నైపుణ్య శిక్షణ
పీఎం సూర్య ఘర్ కింద 1.8 కోట్ల రిజిస్ట్రేషన్లు
నాబార్డ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతి
మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్లపై స్టాంపుల డ్యూటీ తగ్గింపు
స్టాంపు డ్యూటీలు పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి
కోటి ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్.. 2.1 కోట్ల మందికి లబ్ధి
మహిళాభివృద్ధి కోసం రూ.3 లక్షల కోట్లు
కొత్తగా ఎన్సీఎల్టీ ట్రిబ్యునల్స్ ఏర్పాటు
కొత్తగా 12 పారిశ్రామిక కారిడార్లు మంజూరు
30 లక్షలకు పైబడిన 14 నగరాల్లో, ఈశాన్య ప్రాంతాల్లో ఇండియాపోస్ట్ పేమెంట్ బ్యాంకుల విస్తరణ
కార్మికులకు డార్మిటరీ తరహా అద్దె ఇళ్ల నిర్మాణం
ఎం.ఎస్.ఎం.ఈల క్లస్టర్లలో కొత్తగా 24 సిడ్బీ శాఖలు
ఎం.ఎస్.ఎం.ఈల అభివృద్ధికి చట్టంలో మార్పులు
గ్యారెంటీ, థర్డ్ పార్టీ హామీలు లేకుండా ఎం.ఎస్.ఎం.ఈలకు రుణాలు
దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యకోసం రూ.10 లక్షల వరకూ రుణం
బహుళ అభివృద్ధి ఏజెన్సీల నిధుల ద్వారా బిహార్ కు కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం
ముద్ర రుణాలు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంపు
ఏపీ సహా తూర్పు ప్రాంతాల అభివృద్ధిపై ఫోకస్
కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు
విశాఖ-చెన్నై- ఓర్వకల్లు బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధుల కేటాయింపు
తయారీరంగంలో కొత్త ఉద్యోగులకు నెల జీతం అందుతుంది
నెల జీతాన్ని మూడు వాయిదాల్లో ప్రభుత్వం చెల్లిస్తుంది
సంఘటిత రంగంలో ఈపీఎఫ్వోలో నమోదైన కార్మికులకు నెల జీతం ప్రభుత్వం చెల్లిస్తుంది
ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధికి రెండో ప్రాధాన్యత
సహకార రంగాన్ని సుస్థిరపరిచేందుకు నిర్మాణాత్మక విధానాల రూపకల్పన
కూరగాయలు ఉత్పత్తి చేసే 6 కోట్లమంది రైతుల డేటా సేకరణ
సేకరణ, నిల్వ, సరఫరాకు తగిన పెట్టుబడులు అందుబాటులోకి తెస్తాం
కూరగాయల సప్లయ్ చైన్ నిర్వహణకు కొత్త స్టార్టప్లకు అవకాశం
ఈ ఆర్థిక సంవత్సరంలోనే అమరావతి అభివృద్ధి
లక్షలోపు వేతనం ఉన్నవారు అర్హులు.. 210 లక్షల మంది యువతకు లబ్ధి
కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి ఈపీఎఫ్ఓ అమలు
అమరావతి అభివృద్ధికి బహుళ సంస్థల ద్వారా నిధుల సేకరణ
వీలైనంత త్వరగా పోలవరాన్ని పూర్తి చేస్తాం
ఏపీ విభజన హామీలకు కట్టుబడి ఉన్నాం-నిర్మల
ఏపీకి రూ.15 వేల కోట్ల సాయం
పేదలు, మహిళలు, యువతే లక్ష్యంగా పథకాలు
వచ్చే ఐదేళ్లలో నాలుగుకోట్ల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం
విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.1.48 లక్షల కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు
బడ్జెట్ లో 9 రంగాలకు ప్రాధాన్యం
కొత్తగా 107 వంగడాలను ప్రవేశపెట్టాం నిర్మల
నూనె గింజలు, పప్పుధాన్యాల ఉత్పత్తికి కృషి
వ్యవసాయరంగంలో స్టార్టప్స్ కు ప్రోత్సాహం
ప్రధానమంత్రి అన్నయోజన పథకం 5 ఏళ్లు పొడిగింపు
నాలుగు అంశాలపై మధ్యంతర బడ్జెట్
ఉద్యోగం, స్కిల్, ఎంఎస్ఎంఈపై దృష్టి
వికసిత్ భారత్ లక్ష్యంగా 3.0 బడ్జెట్
పీఎం గరీబ్ కల్యాణ్ యోజన పథకం ద్వారా 80 కోట్ల మందికి లబ్ధి
ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకం మరో 5 ఏళ్లు పెంపు






## మంత్రిత్వ శాఖలకు కేటాయింపులు






## స్టాంప్ డ్యూటీపై రాష్ట్రాలకు నిర్ణయాధికారం

మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ పై స్టాంప్ డ్యూటీ తగ్గింపు
ఎన్ పీఎస్ పథకంలో మైనర్లూ చేరేలా మార్పులు

స్టాంప్ డ్యూటీపై నిర్ణయాధికారాన్ని రాష్ట్రాలకే అప్పజెప్పనున్నట్లు కేంద్రం ప్రకటించింది. స్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు వీలు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. అదేసమయంలో మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ పై స్టాంప్ డ్యూటీ తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఇక ఎన్పీఎస్ పథకంలో మార్పులు చేస్తూ మైనర్లు కూడా చేరేందుకు వీలు కల్పించారు. గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లను కేంద్రం ఈ బడ్జెట్ లో కేటాయించింది. ముద్ర రుణాల పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో వెల్లడించారు.

### వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల అభివృద్ధి

నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం
భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంపు
రూ.26 వేల కోట్లతో బిహార్లో నూతన హైవేలు, వంతెనల నిర్మాణం

## గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు



రూ.32.07 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్
మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట
రూ.11.11 లక్షల కోట్లు కేటాయించిన కేంద్రం
మహిళాభివృద్ధికి రూ.3 లక్షల కోట్లు
గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు
స్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి
మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్పై స్టాంప్ డ్యూటీతగ్గింపు
ముద్ర లోన్ పరిమితి రూ.20 లక్షలకు పెంపు
యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజ్
విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు
కోటి ఇళ్లకు సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్
ఐదు వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు
ఎం.ఎస్.ఎం.ఈలకు క్రెడిట్ గ్యారంటీ పథకాలు
త్వరలో రూ.100 కోట్ల రుణాలు ఇచ్చే కొత్త పథకం
తనఖాలు, గ్యారంటీలు లేకుండా..యంత్రపరికరాల కొనుగోలుకు టెర్మ్ రుణాలు
100 నగరాల్లో ప్లగ్ ప్లే తరహా పారిశ్రామిక పార్కులు
దేశంలో చిన్న ఎయిర్పోర్టుల నిర్మాణానికి ప్రోత్సాహం
వారణాసి తరహాలో గయాలో టెంపుల్ కారిడార్

## చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం

ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్బీ బ్యాంకు బ్రాంచ్లు ఏర్పాటు
ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్ఫాం ఏర్పాటు
500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పన
వంద నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు
12 విస్తృతస్థాయి పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు
పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మాణం
కార్మికుల నివాసం కోసం పారిశ్రామిక కేంద్రాల్లో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం
మినరల్ మిషన్ ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా కీలక ఖనిజాల గుర్తింపు, ఎగుమతులకు ప్రణాళిక
ఆఫ్షోర్ మైనింగ్కు నూతన విధానం
సాగరగర్భంలో ఖనిజ నిక్షేపాల అన్వేషణ, తవ్వకాల కోసం ప్రత్యేక ప్రణాళిక



## ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల విధానంలో సరళీకరణ




ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల విధానంలో సరళీకరణ
ఇతర దేశాల్లో భారత్ పెట్టుబడుల విధానంలో సరళీకరణ
వాణిజ్య అనుకూల విధానాలకు జన్ విశ్వాస్ బిల్లుతో మరిన్ని సంస్కరణలు
భవిష్యత్ తరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
యూఎల్ పిన్ ద్వారా ప్రతి భూకమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయింపు
ప్రతి భూకమతానికి యూఎల్ పిన్ నెంబర్ కేటాయింపు
ప్రతి భూకమతాన్ని భూ ఆధార్ ద్వారా గుర్తింపు
ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు
దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు

## బడ్జెట్లో ఊరట కలిగించినవి

తగ్గనున్న బంగారం, వెండి ధరలు
సెల్ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గింపు
లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గింపు
మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగింపు
ఎక్స్రే మిషన్లపై జీఎస్టీ తగ్గింపు
25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు
సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు
రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

## బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు




## మోడీ సర్కారుకు 13వ బడ్జెట్

ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ రికార్డు
బడ్జెట్ లో ఆదాయ మార్గాలు
కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు
మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు
ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు అంచనా
శాఖల వారీగా కేటాయింపులు ఇవే..!
వ్యవసాయ, అనుసంధాన రంగాలు - రూ. లక్షా 52 వేల కోట్లు
విద్య, నైపుణ్యాభివృద్ధి - రూ.లక్షా 48 వేల కోట్లు
ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - రూ.2.2లక్షల కోట్లు
గ్రామీణాభివృద్ధి - రూ.2.66 లక్షల కోట్లు
మహిళాభివృద్ధి - రూ.3 లక్షల కోట్లు
మౌలిక సదుపాయాలు - రూ. 11.11 లక్షల కోట్లు
ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు - రూ.15 కోట్లు
కొత్త నిర్ణయాలు
నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు
సంప్రదింపుల కమిటీ సిఫార్సుల ఆధారంగా త్వరలో నిర్ణయం
ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల విధానంలో సరళీకరణ
ఇతర దేశాల్లో భారత్ పెట్టుబడుల విధానంలో సరళీకరణ
వాణిజ్య అనుకూల విధానాలకు జన్ విశ్వాస్ బిల్లుతో మరిన్ని సంస్కరణలు



భవిష్యత్ తరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
యూఎల్ పిన్ ద్వారా ప్రతి భూకమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయింపు
ప్రతి భూకమతానికి యూఎల్ పిన్ నెంబర్ కేటాయింపు
ప్రతి భూకమతాన్ని భూ ఆధార్ ద్వారా గుర్తింపు
ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు
దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు

విశ్వంలో రష్యా, ఉక్రైన్ యుద్ధం తీవ్ర ప్రకంపనాలు సృష్టించింది. దాడులు ఏమాత్రం తగ్గడం రెండు దేశాలు బాంబులతో భీతవహ వాతావరణం సృష్టిస్తున్నాయి. రష్యాకు అత్యంత ఇష్టమైన దేశం భారత్. భారత్, రష్యాల మధ్య స్నేహం ఇప్పటిది కాదు. ప్రప్రథమ భారత ప్రధాని జవహరలాల్ నెహ్రు కాలం నుండి కొనసాగుతున్నాయి. భారత్ లో అనేక పరిశ్రమలకు రష్యా చేయూత నిచ్చింది. రష్యా, భారత్ ల స్నేహం ఇందిరాగాంధీ కాలంలో కొత్త పుంతలు తొక్కింది. ఇక అప్పటి నుంచి రష్యా, భారత్ లో నేతలు మారిన స్నేహం అలానే కొనసాగుతా ఉంది. విశ్వంలోనే ఈ స్నేహం అపురూపమైనదిగా వాసి కెక్కినది. రష్యా, ఉక్రైన్ ల మధ్య ఉదృతంగా పోరు సాగుతున్న దశలో భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన విజయవంతం

## భారత్ మాటపై రష్యా కు గురి

అయింది. ఇరు దేశాల నేతలు ఆలింగనం తో చర్చలు ప్రారంభం అయ్యాయి. భారత్ ప్రధాని పుతిన్ ను ఆలింగనం చేసుకోవడం ఉక్రైన్ అధ్యక్షుడు జెలెన్ స్కి తీవ్రంగా వ్యతిరేకించాడు. ఓ దేశ యుద్ధ పిపాసిని ని, విశ్వంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశం అయినా భారత్ ప్రధాని ఆలింగనం చేసుకోవడం పై మండి పడ్డాడు. ఇక్కడ జెలెన్ స్కి పొరపాటు పడ్డాడు. కరచాలనం, అలింగనం చేసుకోవడం ఆయా దేశాల నేతల అభిమతం. మోదీ, రష్యా పర్యటన ముఖ్య ఉద్దేశం యుద్ధం ఆపాలనే. ఈ ప్రక్రియ రష్యా నుంచే మొదలు కావాలని కోరుకున్నారు. ప్రస్తుత సమయంలో యుద్ధం సరి కాదు అనే ధోరణి భారత్ ది. ఈ విషయం పైనే రష్యా, భారత్ చర్చలు ప్రారంభం అయ్యాయి. యుద్ధం అన్ని సమస్యలకు హేతువు. అభివృద్ధి కుంటుపడుతుంది. ముఖ్యంగా పౌరులు నష్ట పోతారు. దేశంలో మౌలిక వసతులు దెబ్బతింటాయి. అభివృద్ధి పదం లో నడవవలసిన రష్యా, ఉక్రైన్ దేశాలు దాడులు చేసుకోవడం భారత్ తన వైఖరిని వెల్ల డించింది. యుద్ధం ఆపాలని రష్యాకు నిర్వద్ధంగా చెప్పింది. కాని మోదీ రష్యా పర్యటనలో ఉండగానే ఉక్రైన్ పై దాడి చేసింది. అదే జెలెన్ స్కి అగ్రహావేశానికి కారణమైంది. భారత్ మాట రష్యా తప్పక వింటుంది, అంగీకరిస్తుంది కూడ అనే నమ్మకం అటు ఉక్రైన్ కు ఇటు రష్యాకు ప్రగాడ మైన నమ్మకం. మోదీ, పుతిన్ ల మధ్య ప్రధాన చర్చలు యుద్ధం గురించే సాగాయి. అనేక విధాలుగా, పలు రంగాలలో రష్యా, భారత్ సహాయ, సహకారాలు అంది పుచ్చుకుంటున్నాయి. యుద్ధ సమయంలో కూడ రష్యా నుంచి ఆయిల్ భారత్ కు దిగుమతి అయింది. భారత్ మార్కెట్ లకు అది ఊపిరి అయింది. మోదీ రష్యా పర్యటన చూసి అమెరికా కూడ స్పందించింది. యుద్ధం ఆపే శక్తి భారత్ కే ఉంది అని చెప్పడం గమనార్హం. అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ట్రంప్ ఒక అడుగు ముందుకు వేసి నేను అమెరికా అధ్యక్షుని అయితే ఒకే ఒక రోజులో యుద్ధానికి ముగింపు పలుకుతామని చెప్పడం అంతర్జాతీయ నిపుణులను ఆశ్చర్య పరచింది. మొత్తానికి యుద్ధం ఆగాలని కోరుకుందాం. భారత్ మాటను రష్యా అంగీకరించి శాంతి బాట పడుతుందని మనం అందరం ఆశీద్దాం.

# రేవంత్(తు) మార్క్(ర్పు) రాజకీయం

- జడ్పీటీసి గా రాజకీయం ఆరంభించి సిఎంగా ఎదిగి
- ఇప్పుడు దేశంలోనే కాంగ్రెస్ కీ లక నేతల్లో ఒకరు కావటం స్ఫూర్తి
- 6 పథకాలతో జనాలకు మరింత చేరువ
- ఆగస్టు 15లోగా పూర్తి రైతు రుణమాఫీకి సన్నాహాలు
- వ్యవసాయం,విద్యా, వైద్యం, రంగాలకు ప్రాధాన్యత

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతవారం ఓ ప్రభుత్వ కార్యక్రమంలో మాట్లాడుతూ "ఒకప్పుడు ప్రజల సమస్యల గురించి పోలీస్ స్టేషన్లో యస్.పి కి నేను వినతిపత్రం ఇచ్చేవాణ్ణి. ఇప్పుడు వారు ప్రజల సమస్యల గురించి నాకు వినతిపత్రాలు ఇస్తే తీసుకునే స్థాయిలో వున్నా. అందుకే మీరు కూడా ఓ లక్ష్యం పెట్టుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యం పై ఫోకస్ పెట్టి కష్టపడితే జీవితంలో ఏమైనా సాధిస్తారు" అన్నారు. 2006 లో మిడ్జిల్ మండలం జడ్పీటీసి గా రాజకీయ జీవితంలోకి ప్రవేశించి 18 సంవత్సరాలు గా తన కష్టంతో అంచెలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి గా, దేశంలోనే కాంగ్రెస్ పార్టీలో కీలక నేతల్లో ఒకరిగా వుండటం వెనుక ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకమనే చెప్పాలి. తెలుగుదేశం పార్టీలో చేరి,ప్రజల కోసం పనిచేసి స్వల్ప కాలంలోనే ప్రస్తుత నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దగ్గరవ్వడమే కాకుండా తెలుగుదేశం కార్యకర్తల అభిమానం, మద్దతు పొందారు. ఇప్పటికీ తెలంగాణ లోని తెలుగుదేశం కార్యకర్తలు రేవంత్ పై వున్న అభిమానాన్ని అవసరమైనప్పుడు ఓట్ల రూపంలో చూపుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా తెలుగు దేశం జెండాలు రెపరెపలాడాయన్నది అందరికీ తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక జరిగిన కొన్ని రాజకీయ పరిణామాల దృష్ట్యా రేవంత్ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వచ్చారు. అనతికాలంలోనే తన చతురతతో,కష్టంతో, వాక్ చాతుర్యంతో రాహుల్ గాంధీ దృష్టిలో పడ్డారు. కొందరి రాజకీయ అనూహ్య చర్యల వల్ల 2018 అసెంబ్లీ ఎన్నికల్లో యంఎల్ఎ గా ఓడినప్పటికీ వెంటనే జరిగిన 2019 సార్వత్రిక ఎన్నికల్లో మల్కాజ్గిరి నుండి కాంగ్రెస్ యంపీగా గెలిచి తన సత్తా చూపారు. ఇక అక్కడి నుంచి ఆయన దూకుడు రాజకీయం ప్రజల సమస్యల్ని పాలకులతో ప్రశ్నించడం వల్ల జననాయకుడిగా ఎదిగారు. కాంగ్రెస్ అంతర్గత రాజకీయ పోరును బలంగా ఎదుర్కొని టిపిసిసి అధ్యక్షుడు గా నియమించబడి యావత్ తెలంగాణ రాష్ట్రంలో సంచలనం అయ్యారు. రాహుల్ గాంధీ ప్రోత్సాహంతో రాష్ట్ర కమిటీ నాయకులను సమన్వయం చేస్తూ ఆరు గ్యారంటీలతో కూడిన హామీలతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ అవాంతరాలను అధిగమించి సోనియాగాంధీ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి గా అశేష జనసమూహం సాక్షిగా ప్రమాణస్వీకారం చేశారు. 2024 మే లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా 8మంది ఎంపీలు గెలవడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇక ఎన్నికల ఫలితాల తర్వాత రేవంత్ తన మార్క్ (మార్పు) రాజకీయాన్ని చూపిస్తున్నారు. ఒక ప్రక్క ప్రజల కిచ్చిన గ్యారంటీ హామీలు నెరవేర్చే కార్యక్రమాల్లో పాల్గొంటూనే,రాజకీయ కోణంలో చేరికలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లలోపు గృహాలకు ఉచిత విద్యుత్,?500 కే సిలిండర్, ఆరోగ్యశ్రీ వంటి పథకాల అమలు,పథకాలకు అర్హులైన వారికి అందని విషయంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రైతులందరికీ ఆగష్టు 15 వరకు రెండు లక్షల రూపాయిలు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన గ్యారంటీ హామీని నెరవేర్చే పనిలో ప్రస్తుతం లక్షరూపాయల రుణమాఫీ చేసి ముందడుగే వేసారని చెప్పవచ్చు. ఇంకా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కూడా ఆయన ప్రజాపక్షంగా ఎదుర్కొవాల్సి వుంది. డియస్సి, గ్రూప్-1, గ్రూప్ -2, గ్రూప్-3 ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన అభ్యర్థుల ఆందోళనలను తగ్గించడానికి గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ తేదిని మారుస్తూ,డియస్సి పరీక్షను షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తున్నారు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే విడుదల చేస్తామని,మాది నిరుద్యోగులకు న్యాయం చేసే ప్రభుత్వమని సందేశాన్ని ప్రజలకు చెరవేస్తున్నారు. త్వరలోనే నిరుద్యోగులు ఉద్యోగ నియామకాల శుభవార్తలు జాబ్ క్యాలెండర్ రూపంలో వింటారనే నమ్మకాన్ని రేవంత్ కలగజేయడంలో కొంతమేరకు సఫలీకృతం అవుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా రైతులు, నిరుద్యోగులు రేవంత్ ప్రభుత్వంపై చాలా ఆశలు పెట్టుకున్నారు. వివిధ ఉద్యోగ నియామక పరీక్షలు రాస్తున్న అభ్యర్థుల మరియు నిరుద్యోగుల సమస్యల్ని రాజకీయ కోణంలో మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా పరిష్కరించడంలో రేవంత్ ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అసెంబ్లీ సమావేశాల్లోను మరియు బడ్జెట్ కేటాయింపుల్లోను ప్రతిపక్షాల ఆలోచనలకు ప్రజాస్వామిక ప్రాధాన్యత ఇస్తూ,కక్ష్య, ద్వేష పూరిత రాజకీయాలకు దూరంగా వుండాలి. పదేళ్ళు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుందని, రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని పదే పదే చెబుతున్న రేవంత్ ప్రజల మద్దతుతో ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తూ తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక బాధ్యత పోషించాలి. రాష్ట్ర విభజన సమస్యలు, ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడం రేవంత్ ముందున్న పెద్ద సవాల్. ముఖ్యంగా వ్యవసాయం,విద్యా, వైద్యం, రంగాలకు ప్రాధాన్యత ఇస్తూనే పారిశ్రామిక పెట్టుబడులను కూడా పరుగులు పెట్టించటం రేవంత్ భవిష్యత్తు రాజకీయాలకు చాలా కీలకం. సాధారణ వ్యక్తి స్థాయి నుంచి ఎన్నో ఒడిదుడుకులతో, విమర్శలతో, రాజకీయ వివాదాలతో, న్యాయపరమైన కేసులతో అక్కడే ఆగకుండా నిత్యం పోరాడుతూ ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ తన ఆత్మవిశ్వాసంతో ప్రజాపాలన అందిస్తూ తెలంగాణను భారతదేశానికి ముఖచిత్రంగా మార్చాలని, "నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మహాకవి దాశరథి మాటల్ని నిజం చేస్తారని, మనమిచ్చిన పాలన బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తిస్తారని ఆశిద్దాం.

# అంతరిక్ష రంగంలో మైలురాయిగా నిలిచిన తొలి అడుగు !

- చందమామ వింతలు, విశేషాలపైనా పరిశోధనలు
- ఇస్రో చేస్తున్న చంద్రయాన్ ప్రయోగాలు
- రేపు అంతర్జాతీయ చంద్ర దినం-2024 వేడుక
- "నీడలను ప్రకాశింపజేద్దాం (ఇల్యూమినేటింగ్ ది షాడోస్)" థీమ్
- అంతరిక్ష చరిత్రలో మరో అపూర్వ అధ్యాయాలు సృష్టిస్తున్న ఇస్రో

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



20 జూలై 1969న అంతరిక్ష చరిత్రలో మరో అపూర్వ అధ్యాయం ప్రారంభమైంది. ఆ రోజున తెలిసారని మానవుడు చంద్ర గ్రహంపై కాలుమోపడం ఓ అద్భుత సందర్భం. అమెరికాకు చెందిన నాసా ప్రయోగించిన 'అపోలో 11' అంతరిక్ష వాహన నౌకలో బయలుదేరిన ముగ్గురు వ్యోమగాములు ప్రప్రథమంగా చందమామ ఉపరితలానికి చేరడం ప్రత్యక్షంగా వీక్షించిన ప్రజలు ఆశ్చర్య ఆనంద కేరింతలు కొట్టడం ఇంకా గుర్తుంది. ప్రథమ మానవ లాండింగ్ వార్షికోత్సవంగా 20 జూలై 1969న నీల్ ఆర్మ్స్ట్రాంగ్ తొలిసారి చందమామ ఉపరితలంపై కాలుమోపుతూ 'మనిషి వేసిన ఈ చిన్న అడుగు, మానవజాతి ప్రగతికే ఒక మహత్తర ముందడుగు' అంటూ తీపి పలుకులు పలకడం సముచితంగా ఉన్నది. తర్వాత నీల్ ఆర్మ్స్ట్రాంగ్ సహచరుడు ఎడ్విన్ బజ్ ఆల్డ్రిన్ చంద్రమండల ఉపరితలంపై కాలుమోపిన రెండవ వ్యక్తిగా రికార్డుల్లోకి ఎక్కారు. వీరిరువురు రెండున్నర గంటల పాటు చందమామపై కలియతిరిగి ఉపరితలం నుంచి 47.5 పౌండ్ల పదార్థాలను పరిశోధనల నిమిత్తం సేకరించి తిరుగు ప్రయాణంలో 24 జూలై 1969న భూమిపైకి చేరడం ఒక ముఖ్యమైన మైలురాయి అని, మానవాళికి ఓ గొప్ప అంతరిక్ష విజయమని తెలుసుకోవాలి. అపోలో 11లో ప్రయాణించిన మూడో వ్యక్తి పైలెట్ మైఖేల్ కోలిన్స్ వ్యోమనౌకలోనే ఒంటరిగా వేచి ఉన్నారు. 1969 - 72ల మధ్య మరో ఆరు వ్యోమనౌకల ద్వారా 12 మంది వ్యోమగాములు చందమామపై కాలుమోపడం జరిగిపోయింది. అంతరిక్ష చరిత్రలో సువర్ణాక్షరాల్లో లిఖించబడిన 20 జూలై రోజును ప్రతి ఏట 'అంతర్జాతీయ చంద్రుడి దినం లేదా ఇంటర్నేషనల్ మూన్ డే'గా పాటించాలని 'మూన్ విలేజ్ అసోసియేషన్' చేసిన విజ్ఞాపనాలు మన్నించి 2021లో ఐరాస నిర్ణయం తీసుకోవడం, 2022 నుంచి పాటించడం ముదావహంగా ఉన్నది. అంతర్జాతీయ చంద్ర దినం-2024 వేడుకల్లో థీమ్గా "నీడలను ప్రకాశింపజేద్దాం (ఇల్యూమినేటింగ్ ది షాడోస్)" అనబడే అంశాన్ని తీసుకొని అంతరిక్ష రహస్యాల గుట్టు విప్పడానికి మరింత కృషి జరగాలనిప్రభుత్వ, స్వచ్ఛంద, పారిశ్రామిక, విద్యావేత్తల సమాజం చొరవతో పలు సెమినార్లు, చర్చలు, వెబినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, అంతరిక్ష వీడియోల ప్రదర్శనలు, విద్యాలయాల్లో యువతకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. చంద్రమండలంపై మానవ నివాస సాధ్యా సాధ్యాలు, మానవాళి సుస్థిరాభివృద్ధికి అవకాశాలను శోధించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. గత ఐదు దశాబ్దాలకు పైగా అంతరిక్ష ప్రయోగాల్లో మానవుడు ఎంతో ప్రగతిని సాధించడం జరిగినా, తెలుసు కావలసిన దృగ్విషయాలు మరెన్నో శాస్త్రవేత్తలకు సవాళుగా నిలుస్తున్నాయి. ఐరాస ఆశీస్సులతో ఈ వేడుకలు ప్రపంచ దేశాల్లో నిర్వహించబడడం, యువత దృష్టిని అంతరిక్ష పరిశోధనల వైపు మరల్చటం కొనసాగుతున్నది. స్వయం ప్రకాశిత నక్షత్రాల చుట్టు స్వయంగా ప్రకాశించలేని గ్రహాలు పరిభ్రమిస్తున్నాయి. గ్రహాల చుట్టు స్వయం ప్రకాశితం కాని ఉపగ్రహాలు తిరుగుతున్నాయి. భూగ్రహం చుట్టు శాశ్వత ఉపగ్రహమైన చంద్రుడు పరిభ్రమిస్తున్నాడు. భూమి కన్న నాలుగు రెట్లు చిన్నగా, 2.39 లక్షల కిమీల దూరంలో చందమామ ఉన్నది. ద్రవ్యరాశిలో భూమి కన్న 80 రెట్ల తక్కువగా, పగలు ఉష్ణోగ్రతలు 107 డిగ్రీల సెల్సియస్, రాత్రి ఉష్ణోగ్రతలు -153 డిగ్రీలు నమోదు అవుతున్నాయి. భూమ్యాకర్షణ కన్న చంద్రుడి ఆకర్షణ చాలా తక్కువగా ఉండడంతో 150 కేజీల బరువు చంద్రమండలంపై 25 కేజీలు మాత్రమే చూపగలుగుతుంది. సౌర మండలంలో 5వ అతి పెద్ద ఉపగ్రహమైన చందమామపై సూర్యుడి కిరణాలు పడి పరావర్తనం చెంది రాత్రివేళల్లో చల్లని వెన్నెలలు కురిపిస్తున్నది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో తలపెట్టిన చంద్రయాన్-1 వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలో 2008-09లో పరిశోధనలు జరిపింది. 2019లో చంద్రయాన్-2 ప్రయోగం పాక్షికంగా విజయవంతం కావడం, హార్డ్ ల్యాండింగ్ కారణంగా చివరలో విఫలం కావడం చూసాం. చంద్రయాన్-3 ప్రయోగం 14 జూలై 2023న ప్రారంభమై, 23 ఆగష్టు 2023న విజయవంతంగా చంద్రమండలంపై విక్రమ్ లాండింగ్ కావడం, చంద్రుడి ఉపరితలంపై తిరగడం, పరిశోధన ప్రయోగాలు జరపడం చూసి అబ్బురపడి పోయాం. చంద్రయాన్-3 దిగిన ప్రదేశాన్ని శివశక్తిగా నామకరణం చేసి ప్రతి ఏట 23 ఆగష్టు రోజున 'జాతీయ అంతరిక్ష దినం'గా పాటించాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామం. అంతరిక్ష వింతలు, విడ్డూరాలను శోధిస్తూ, మానవ సుఖజీవనానికి ఉపయుక్తమయ్యే ప్రయోగాలు చేస్తూ, అంతరిక్ష రహస్యాల ఛేదనకు నేటి డిజిటల్ యుగపు యువత ముందుండి కృషి చేయాలని ఆశిద్దాం, మనసారా ఆశీర్వదిద్దాం.

# అధికార పక్షానికి వారి భాషలోనే రాహుల్ హితబోధ

- వ్యక్తిగత విమర్శలు అధికార పక్ష 'బలహీనతే'
- రాహుల్ సభ్యత్వరద్దు చేసేందుకు సిద్ధమైన ఎన్డిఏ
- సభలో నాడు ప్రతిపక్షంగా కూడా లేని కాంగ్రెస్
- కానీ విపక్ష నేతగా నేడు రాహుల్ నోటి నుంచి మాటల తూటాలు
- జవాబులు చెప్పలేని సంకటస్థితికి బిజేపి మంత్రులు



"పరిస్థితులెప్పుడూ ఒకేలా ఉండబోవు. సమయమెప్పుడు తలవంచి సాగదు. బండ్లు ఓడలవుతాయి.. ఓడలు బండ్లవుతాయి..అలా జరగడం రాజకీయాల్లో మరీ సహజమే. అణకువ, అప్యాయత, ప్రేమ ఎన్నటికీ తగ్గని బలాన్నిస్తే..అతి ఎప్పటికీ కోలుకోని దెబ్బనే మిగులుస్తాయనేది" ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒకనాడు పార్లమెంటులో అసలు బంగ్లానే లేకుండా ఖాళీ చేయించిన సందర్భం..ఓ కేసులో 2 ఏండ్ల పాటు జైలు శిక్ష విధించబడిన నేపథ్యంలో స్పీకర్ సభ్యత్వాన్ని రద్దు చేసిన పరిస్థితి నుంచి ఇప్పుడు ఆయనకు మాట్లాడే హక్కును అదే సభాపతి తప్పనిసరిగా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదంతా ఎవరి గురించి చెప్తున్నామో ఈ పాటికే మీకు అర్థమయ్యి ఉంటుంది. లోక్సభ ప్రతిపక్షనేత(ఎల్వోపీ-లీడర్ ఆఫ్ అపోజిషన్), కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ గురించేనండోయ్.. రాజ్యాంగబద్ధ పదవి హోదాలో లోక్సభ సమావేశాల నేపథ్యంలో రాహుల్ చేసిన తొలి ప్రసంగం ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కావడి బరువు మోససెటోనికెర్క అన్నట్టు ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీని ఎదుర్కోనేందుకు గట్టిగా ఆలోచన చేయడం ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి తెలియొచ్చు. పదేండ్లు దాదాపు ఏకపక్షంగా సాగిన ఎన్డీఏ ప్రభుత్వానికి ఇప్పుడు బలమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. పప్పు, నిలకడ లేని మనిషితో పాటు వ్యక్తిగతంగా ఎన్నో విమర్శలు, ఛీవాట్లను ఎదుర్కొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ..'ఇంతింతై వటుడింతై' అన్నట్టుగా 2014 నుంచి 2024 ఎన్నికల కాలంలో తన బలాన్ని క్రమంగా పెంచుకుంటూ వచ్చారు. ఎల్వోపీగా తొలి ప్రసంగంలో ఆయన మాటల్లో పరిణతి ప్రస్ఫుటంగా కనబడుతోంది. 'విద్వేషమనే బజారులో ప్రేమను పంచి తాను ముందుకుసాగుతున్నాననే' సందేశాన్ని బలంగా లోక్సభ వేదికగా రాహుల్ స్పష్టం చేశారు. స్వయంగా ప్రధాని మోడీ సైతం లీడర్ ఆఫ్ ది హౌజ్గా రాహుల్గాంధీ ప్రసంగంమధ్యలో ఇంటరెప్ట్ చేసేలా ఆయన ప్రసంగం సాగింది. రాహుల్ ప్రసంగానికి ఆదినుంచి అడుగడుగునా అధికార పక్షం అడ్డుపడేందుకు ప్రయత్నించినా 'జైసంవిధాన్' అంటూ ఒక చేత్తో రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తూ..మరో సందర్భంలో శివుడు, వివిధ మతాల చిత్రపటాలను ప్రదర్శిస్తూ..శివుడి అభయముద్రను కాంగ్రెస్ 'హస్తం' గుర్తుగా పేర్కొంటూ..బలంగా తన వాదనను ప్రజల ముందుఉంచారు. యాంటీ హిందూగా రాహుల్గాంధీని బీజేపీ చిత్రీకరించే ప్రయత్నం చేయగా..'డరో మత్ ..డరావో మత్' "భయపడొద్దు..భయపెట్టకూడదు" అనినినదిస్తూ..బీజేపీ, ఆర్ఎస్ఎస్, ప్రధాని మాత్రమే హిందువులు కాదనివాదించారు. విద్వేషాన్ని, అసత్యాన్ని ప్రచారం చేయొద్దని సూచించారు. తను సుదీర్ఘ 'జోడో యాత్ర', 'న్యాయ్ యాత్ర'ల్లో ప్రజలను కలిసిన రాహుల్గాంధీ..ప్రజలు ఎదుర్కొంటున్న విషయాలను గంభీరంగా సభలో ప్రస్తావించినట్లు స్పష్టమౌతోంది.. ధరల పెరుగుదల, సిలిండర్ ధర వంటి విషయాల వల్ల దేశవ్యాప్తంగా మహిళలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారు. అగ్నివీర్' పథకం వల్ల కలిగే నష్టాలను సవివరంగా చెప్పే ప్రయత్నించారు. తాము అధికారంలోకి రాగనే దానిని రద్దు చేస్తామని, ఆ స్కీమ్ సైన్యం ఆలోచన కాదని, ప్రధాని మోడీ ఆలోచన మాత్రమేనని విమర్శించారు. పరమాత్మ పీఎం ఆత్మతో ప్రత్యక్షంగా మాట్లాడుతారని సెటైరికల్గా విమర్శలు చేస్తూనే..ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం గురించి ప్రస్తావించారు. తాము బయోలాజికల్ మనుషులమని కానీ, ప్రధాని దేవుడితో సంబంధాలు కలిగిన వారని చెప్పారు. అదానీ, అంబానీలకు మేలు చేయాలని దేవుడు పీఎంకు చెప్పారంటూ విమర్శించారు. ప్రధాని మోడీని తాను బలంగా ఎదుర్కొనగలననే విశ్వాసాన్ని, సంకేతాన్ని పార్లమెంటు వేదికగా రాహుల్గాంధీ చేసిన తొలి ప్రసంగం ద్వారా విపక్షాలు, ప్రజలకు పంపగలిగారు. స్పీకర్ తనతో కరచాలనం చేసినప్పుడు నిటారుగా నిలబడి ఉన్నారని, ప్రధానికి షేక్ హ్యాండ్ ఇచ్చినపుడు మాత్రం వంగినట్టుగా కనిపించారని..స్పీకర్ సభకు నాయకుడని, ఆయన అలా ప్రవర్తించి ఉండొద్దని రాహుల్ పేర్కొన్న విధానం కూడా సభ లోపల, బయట చర్చకు దారి తీసింది. రాహుల్గాంధీని అసలు సీరియస్గా తీసుకోవాలిసిన అవసరమే లేదన్నట్టుగా బీజేపీ నాయకులు చాలా సార్లు మాట్లాడారు. కానీ, స్వయంగా ప్రధాని మోడీయే మాట్లాడుతూ ప్రతిపక్ష నేతను గంభీరంగా తీసుకోవాలని తనకు రాజ్యాంగం సూచించిందని పేర్కొన్నారు. అయితే, ఆతర్వాత రాహుల్ గాంధీవి పిల్లచేష్టలు(బాలక్) అని విమర్శించారు. కానీ, ఆచరణలో రాహుల్గాంధీ మాటలతో పాటు చేతల్లోనూ పరిణతి ప్రదర్శించి..నాయకుడిగా తన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించుకున్నారని చెప్పొచ్చు. రాహుల్గాంధీ ప్రస్తావన వస్తే చాలు..ప్రతిసారి ఒంటి కాలు మీద లేచి విమర్శలు చేసే స్మృతి ఇరానీ విషయంలో రాహుల్ చూపిన ఆదర్శం కూడా ఆహ్వానించదగ్గ పరిణామం. రాయ్బరేలీ, అమేథీలు గాంధీ కుటుంబానికి సం బంధించిన లోక్సభ స్థానాలు కాగా, అమేథీలో రాహుల్గాంధీని గత ఎన్నికల్లో ఓడిం చిన స్మృతి ఇరానీ..ఓడిపోతాననే భయంతో రాహుల్ వయనాడ్కు పారిపోయారని విమర్శించారు. కానీ, కాలం గిర్రున తిరిగింది. 2024 పార్లమెంటు ఎలక్షన్స్లో అమేథీలో గాంధీల కుటుంబానికి నమ్మకస్తుడైన కిశోర్లాల్ శర్మ చేతిలో అమేథీలో స్మృతి ఇరానీ ఓడిపోయింది. వయనాడ్, రాయ్బరేలీ రెండు స్థానాల్లో మంచి మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు. ప్రధాని మోడీకి వారణాసిలో మెజార్టీ తగ్గడం పైనా చర్చ జరుగుతోంది. ఇక, రాహుల్గాంధీపైన విమర్శలు చేయడంలో ఎప్పుడూ ముందుండే స్మృతి ఇరానీ పార్లమెంటు బంగ్లా ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిన క్రమంలో..రాహుల్ 'ఎక్స్' వేదికగా తన అభిమానులు, కాంగ్రెస్ లీడర్లు, కార్యకర్తలకు చేసిన అప్పీల్ నాయకుడిగా ఎదిగిన క్రమాన్ని సూచిస్తోందని చెప్పొచ్చు. 'ఎన్నికల్లో గెలుపోటములు సహజం..ఓడిన స్మృతి ఇరానీని కానీ, ఆ మాటకొస్తే ఎలక్షన్స్లో ఓడిన ఎవరినైనా కానీ విమర్శిచొద్దు..వ్యక్తిగత దూషణలకు దిగొద్దు. వ్యక్తిగత దూషణలు బలాన్ని కాదు 'బలహీనత'ను సూచిస్తాయి' అని రాహుల్ పోస్టో పేర్కొన్నారు. స్మృతి ఇరానీ పట్ల రాహుల్ కనబరిచిన ఆదర్శాన్ని కాంగ్రెస్ శ్రేణులే కాదు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరముంది. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు, విమర్శలకు తావు లేదనే గ్రహించాలి. కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపిన బీజేపీకి గత పదేండ్లు ఒక లెక్క..ఇప్పుడు మరొక లెక్క అనే సంగతి ఇప్పటికే అర్థమయింది. అయితే, ఈ సారి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్లోనూ తాము బీజేపీని ఓడిస్తామని రాహుల్ పేర్కొనడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపుతోంది. ఉప ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం నైతికంగా రాహుల్ నాయకత్వాన్ని బలపరుస్తుంది. కానీ, హస్తం పార్టీని అధికారానికి అల్లంత దూరానే ఆపేసిన సంగతిని గుర్తెరగాలి. వేసిన అడుగులకు ఉత్సాహపడితే మంచిదే కానీ, మరిన్ని అడుగులు నిర్మాణాత్మకంగా వేయడానికి ఆయాసపడితే..తేలికగా తీసుకుంటే మాత్రం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పరిస్థితి మళ్లీ మొదటికే వచ్చే ప్రమాదం పొంచి ఉంటుంది.

# రాజకీయ నాయకులు మాటకు కట్టుబడడమనేది లేదు

ఎల్లప్పుడూ సత్యాన్నే పలకాలన్న దాన్ని పక్కకు పెట్టి సమయానుకూలంగా మాట మార్చుకునే సంస్కృతి వేళ్ళూనుకున్నాక సత్యాన్వేషణ వృధా ప్రయాసే అనిపిస్తుంది. దేవుని బొమ్మ మీదనో, రాజ్యాంగం ప్రతి మీదనో చేయిపెట్టి పక్షపాతం చూపకుండా ప్రజాసేవ చేస్తాననే ప్రమాణంతో పదవి స్వీకరిస్తున్న నాయకులు దాన్ని కేవలం పది నిముషాల ఫార్మాలిటీ తంతుగానే చూస్తున్నారు తప్ప సీరియస్నెస్ లేదు. 'ఆడి బొంకరాదు' అన్న మాటపోయి 'అబద్ధానికి జంకరాదు' అని నోటి శబ్దంగా పలికే మాటతో మిగతా శరీరానికిగాని, మనసుకు గాని సంబంధం లేనట్లు ఉంటున్నారు. 'ఎదుటి మనిషికి చెప్పేటందుకె నీతులు వున్నాయి' కాని మనం ఆచరించడానికి కాదనేది సత్యమని నమ్మబలుకుతున్నారు. సత్యవాక్కులతో సత్కీర్తి సంపాదించిన సహ సామ్రాజ్య చక్రవర్తి హరిశ్చంద్రుడిలా సత్యం కోసం తాము రాజ్యాలను పోగొట్టుకునేందుకు సిద్ధంగా లేమని ఖరాఖండిగా చెప్తున్నారు. ప్రతిపక్షంలో ఉంటే పేదలను లక్షాధికారులను చేస్తామంటారు. అధికారంలోకివస్తే బిచ్చమెత్తుకునే వారు కూడా లక్షలు సంపాదిస్తున్నారు కాబట్టి పేదరికమే లేదంటారు. అధికారానికి రావడమే ఎజెండాగా అడిగిన వారికి, అడగని వారికి కూడా తామే అన్నీ సమకూర్చే ప్రకటిత దైవంగా భావించుకుని మేనిఫెస్టోల్లో వరాల జల్లులు కురిపించి అధికారం వచ్చాక వాటిపై అబద్ధాల రంగుపూసి అంతా గత ప్రభుత్వపు తప్పులంటూ బూచి దయ్యాలను చూపిస్తుంటారు. దేశంలోని కేంద్ర ప్రభుత్వమే కాకుండా అనేక రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. పెద్దనోట్లు రద్దుచేసి దేశంలో ఉండే నల్లధనమంతా బయటకు తీసి అందరి ఖాతాల్లో జమచేస్తామన్న మాట కాలగర్భంలో అప్రస్తుతమ్మైంది. ప్రత్యేక హోదా కావాలని అరచి ప్రజలను రెచ్చగొట్టిన వాళ్ళే దాన్ని అమలు చేసే అవరమే లేదంటారు, లేక కుదరదంటారు. మన రాష్ట్రంలో రాజధాని, పోలవరం, లాంటివి కాకుండా మిగతా రాష్ట్రాలో అనేకమ్మైన ప్రాజెక్టుల్లాంటి పెద్ద విషయాలు కూడా మారిన ప్రభుత్వాల, కొత్త ప్రభుత్వాల మాటలకు పరిమితమ్మై టెస్ట్ బుక్కుల్లో సబ్జెక్టుల్లా ఎంత చదివినా ఇంకెంతో మిగిలి చివరిపేజీకి చేరడంలేదు. చేరేందుకు థాబ్దాలు దాటవచ్చు. ఈ దేశ పౌరులుగా దేశానికేమ్మైనా సేవచేయాలనే విషయం మర్చిపోయి తాము సమాజానికి ఆదర్శంగా ఉండడం కంటే దీర్ఘకాలం అధికారంలో ఉండడం ఈ దేశానికే అవసరమంటారు. అధికారమే ఎజెండాగా 'ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో అప్పటికా పాట పాడు' అని తన మాటకు తానే కొత్తభాష్యం చెప్పేందుకు అలవాటు పడ్డారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోని వారిని పట్టించుకోని ప్రజలు కూడా గ్రహించి సర్దుకొని తాత్కాలిక ప్రయోజనం కోసం మాత్రమే వెతుక్కుంటున్నారు. ప్రతి నేతా పలుకుల్లో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుంటుంది. కానీ రాత్రికి రాత్రే భుజాన జెండాల రంగులు, రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిపోతుంటాయి. ధరలు నియంత్రిస్తామని, అంతా అభివృద్ధి కనబరుస్తామనే మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక అది పక్కనబెట్టి గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల ఈదేశం లేదా రాష్ట్రం ముప్పయ్యేళ్ళు వెనక్కి వెళ్ళిందని తాము తిరిగి ముప్పైఏళ్ళు పాలించకపోతే ప్రజలకు భవిష్యత్తే ఉండదని, గత ప్రభుత్వానికి ఓటేసినందుకు ప్రజల గతి ఇంతే నంటారు. కోర్టుల్లో భిన్నమ్మైన తీర్పులు గమనించినా, చట్టాల్లో మార్పులు గమనించినా, ఎఫ్.ఐ.ఆర్లలో కూర్పులు, చేర్పులు గమనించినా నిరంతరం మాటలు మార్చి మాట్లాడుతున్న నేతలకు అనుకూలంగానో, ప్రతికూలంగానో గోచరిస్తుంటాయి. వ్యక్తిగత ఎజెండాల జెండాల నీడలు వ్యవస్థల నిష్పాక్షికతమీద దెబ్బతీస్తుంటాయి.. చెప్పింది చెప్పినట్లుగా ప్రజారంజకమ్మైన పనులు అమలు చేసే నాయకత్వం క్రమేణా కనుమరుగవుతోంది. నిజాయతీగా ఉంటే చాపకిందికి నీరు వస్తుందని దాన్ని అబద్ధాలతో అడ్డుకోవాలని చూస్తుంటారు. భిన్నమ్మైన రాజకీయ పార్టీలలో విభిన్న వాదనలు కలిగి ఉండడం సహజం. మనుషులంతా ఒక్కటేననే భావన మనసులో లేనప్పుడు అస్మదీయులు, తస్మదీయులుగా విడగొట్టి విపరీతార్థాలు చెబుతారు. కానీ, అధికారంలో ఉన్న వాళ్ళు పార్టీలకతీతంగా ప్రజలందరినీ ఏక దృష్టితో మాత్రమే చూడాలి. కుల మత, ప్రాంతీయ తత్వాలకు తావులేకుండా, ప్రధాని అయితే దేశం మొత్తానికి, ముఖ్యమంత్రులైతే రాష్ట్రం మొత్తానికి అనే భావనవారి మాటల్లో ప్రతిధ్వనించాలి. ప్రభుత్వమ్మైనా, ప్రతిపక్షమ్మైనా అబద్ధాలతో దర్జాగా కాలక్షేపం చేస్తూ గడపాలనుకుంటే మాత్రం ఏదో ఒక సందర్భంలో నిజం నిప్పులా అనుభవిస్తున అవకాశాలను దహించివేస్తుంది.

జోస్యుల వేణుగోపాల్, 9440436806

బోలె బాబాను మొదటి ముద్దాయిగా

## ఎఫ్ఐఆర్ లో చేర్చాలి

ఈమధ్య యూపీ లో బోలె బాబా ఏర్పాటుచేసిన ఒక అధ్యాత్మిక సభలో జరిగిన తొక్కిసలాటలో 121 మంది చనిపోయారు .బాబా కాళ్ళను తాకితే పుణ్యమొస్తుందని , బాబా కాళ్ళకింద ఇసుకను తాకితే రోగాలు పోతాయన్న ప్రచారంతో అమాయక భక్తులు ప్రాణాలుకోల్పోయారు. వీటిఅన్నిటికి మూలకారణం బోలె బాబా. ఈబాబాను మొదటిముద్దాయిగా చేర్చాలి . అయితే ఎఫ్ఐఆర్ లో అసలు బోలెబాబా పేరేలేదు. సంఘటనజరిగిన వెంటనె దొడ్డిదోవకుండా ఈబాబా పారిపోయాడు. నిన్న ఈబాబా ఆశ్రమానికివచ్చి వాళ్లకి అంతవరకు రాసివుంది , పోయారు అని కర్మసిద్ధాంతాన్ని బోధించాడు. వచ్చిన భక్తులు ఈయన పాదధూళి కోసం , ఈయనదర్శనంకోసం వచ్చారు . జరిగిన సంఘటనకు బోలెబాబానే భాద్యుడు. తక్షణమె బోలెబాబాను అరెస్టుచేసి జైలులో కుక్కాలి. 121 మంది చనిపోతే కర్మసిద్ధాంతం భోదిస్తాడా ? ఎవరినో భాద్యులుగాచేసి ఎవరిమీదనో కెసు పెట్టింది యూపీ ప్రభుత్వం . మోడీప్రభుత్వంలో బాబాలమోసాలు పెరిగిపోతున్నాయి. మోడీనే కొంతమంది బాబాలను బుజాన మోస్తున్నాడు. రాందేవ్ బాబాను సుప్రీంకోర్టు ఎన్నోసార్లు చీవాట్లుపెట్టింది . జగ్గీ బాబాపై ఎన్నొకేసులున్నాయి. రవిశంకరః బాబాపై పర్యావరణ పరిరక్షణ సంస్థవారు , యమునానదిని నాశనం చేసినందుకు వందకోట్లరూపాయలు జరిమానావేసింది . చెల్లించలేదు...చెల్లించనందుకు అరెస్టు కూడాచెయ్యలేదు. నూతన పార్లమెంటు భవన్ ప్రారంభోత్సవసమయంలో వందమంది బేతాళ మాంత్రికులకు ప్రధానిమోడీ సాష్టాంగపడ్డాడు. మనరాష్ట్రంలో కూడా కొంతమందిబాబాలు ప్రభుత్వభూములు ఆక్రమణచేసి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తున్నారు .గతప్రభుత్వం విశాఖపట్నందగ్గర స్వరూపానందకు 300 కొట్లవిలువచేసే భూమిని జీఓ నంబరు 48 క్రింద దారాదత్తం చెసింది. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలంలో రామదూత అనేదొంగస్వామి అటవీభూమిని , చెరువు పొరంబోకును ఆక్రమించి ఆశ్రమం పేరుతొ మోసంచేస్తున్నాడు . తిరుపతిజిల్లాలో కల్కి అనిదొంగస్వామి వరదయ్య పాళెము మండలంలో , బుచ్చినాయుడు కండ్రిక మండలంలో దళితులభూములు , అటవీభూములో ఆక్రమించి మోసంచేస్తూన్నాడు . కనుక యూపీ ప్రభుత్వం మొన్నజరిగిన సంఘటనలో బోలే బాబాను నంబరు ఒకటి ముద్దాయిగాచేసి అరెస్టు చెయ్యాలి. ఇక్కడ మనరాష్ట్రంలో బాబాలు , స్వాములపేర్లతో ఆక్రమించినభూములను స్వాధీనం చేసుకుని , స్వరూపానందను , కల్కిని , రామదూతను అరెస్టు చేసినట్లయితే , భవిష్యత్తులో దొంగబాబాలు రాకుండా గుణపాఠంగా ఉంటుంది.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 73, నిఫ్టీ 30 పాయింట్లు చొప్పున నష్టం**

ముంబయి: బడ్జెట్ వేళ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు తీవ్ర ఒడుదొడుకుల అనంతరం ఫ్లాట్గా ముగిశాయి. బడ్జెట్ ప్రవేశానికి ముందు లాభాల్లో ట్రేడయిన సూచీలు.. మార్కెట్ సంబంధిత ప్రకటనలు చేయడంతో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా లాంగ్టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పన్నును 10 శాతం నుంచి 12.5 శాతానికిబీ షార్టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్సు 15 శాతం నుంచి 20 శాతానికిబీ సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్సు స్వల్పంగా పెంచుతున్నట్లు నిర్మలమ్మ ప్రతిపాదించడతంతో మదుపర్ల సెంటిమెంట్ను దెబ్బతీసింది. దీంతో ఇంట్రాడేలో గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర కుంగింది. సెన్సెక్స్ ఉదయం 80,724.30 (క్రితం ముగింపు 80,502.08) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. బడ్జెట్ ప్రసంగం ప్రారంభమయ్యాక కూడా స్థిరంగానే కొనసాగింది. ఆయా పన్నుల ప్రస్తావన రావడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 79,224.32 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 73.04 పాయింట్ల నష్టంతో 80,429.04 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.20 పాయింట్ల నష్టంతో 24,479.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.73గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, ఐటీసీ, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడగా.. ఎల్అండ్టీ, బజాజ్ ఫైనాన్స్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 82.40 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2409 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



## యూనియన్ బడ్జెట్ 2024 పై
# పాలసీబజార్ ప్రశంసలు



పాలసీబజార్ భాగస్వాములు, పాలసీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ క్రింద ఉన్న బ్రాండ్, సమాజంలోని వివిధ వర్గాలలో ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణ మరియు సామాజిక చేరికలను ప్రోత్సహించడానికి రూపొందించబడిన దాని దూరదృష్టి విధానాన్ని గుర్తించి, భారత ప్రభుత్వం యొక్క యూనియన్ బడ్జెట్ 2024కి బలమైన మద్దతును తెలియజేస్తుంది. బడ్జెట్ యొక్క కేటాయింపులు బీమా రంగంపై మరియు అంతకు మించి గణనీయమైన సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. పిబి పార్ట్నర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సారిన్ మాట్లాడుతూ, "సమాజంలోని అన్ని వర్గాలలో ముందుకు సాగే విధానం కోసం భారత ప్రభుత్వం యొక్క యూనియన్ బడ్జెట్ 2024ని మేము అభినందిస్తున్నాము. బీమా పాలసీలను విక్రయించే వ్యక్తిగత ఏజెంట్లకు టిడిఎస్ (మూలం వద్ద పన్ను మినహాయించబడింది) రేట్లను 5% నుండి 2% వరకు తగ్గించడం అనేది ప్రత్యేకంగా ప్రశంసించదగ్గ చొరవ, ఎందుకంటే ఇది వారి పునర్వినియోగపరచదగిన ఆదాయాన్ని నేరుగా పెంచుతుంది. "భారతదేశం యొక్క యువ శ్రామికశక్తి యొక్క సాధికారత కూడా కేంద్ర దృష్టి కేంద్రాలలో ఒకటి. ఐదు సంవత్సరాల్లో 41 మిలియన్ల యువతకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ఐదు లక్ష్య పథకాలతో మరియు ?2 లక్షల కోట్ల కేంద్ర వ్యయంతో మద్దతునిస్తుంది, ఈ చర్య మరింత ఉపాధి అవకాశాలకు దారి తీస్తుంది మరియు భారతదేశ యువతను గణనీయంగా మెరుగుపరుస్తుంది. మహిళా-నిర్దిష్ట నైపుణ్య కార్యక్రమాలు మరియు శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని పెంచే కార్యక్రమాలు కూడా సమ్మిళిత వృద్ధికి మెచ్చుకోదగిన దశలు. ఈ కార్యక్రమాలు భారతదేశ దిగువ మధ్యతరగతి విభాగం మరియు యువతను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా స్థిరమైన ఆర్థిక వృద్ధికి గట్టి పునాది వేస్తాయన్నారు.

## విజయవంతంగా ఎన్ఎస్ఆర్టీసీ 2024 సదస్సు



వరల్డ్ పీస్ యూనివర్సిటీ (ఎంఐటీ-డబ్ల్యూపీయూ) 2024 జూలై 19 నుంచి 21 వరకు నిర్వహించిన తొలి జాతీయ శాస్త్రవేత్తల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ (ఎన్ఎస్ఆర్టీసీ 2024)ను విజయవంతంగా ముగించింది. "సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ విక్సిత్ భారత్ 2047" అనే థీమ్ తో జరిగిన ఈ సదస్సులో గౌరవనీయులైన ప్రముఖులు, పండితులు, దార్శనికులు భారతదేశ శాస్త్రీయ భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక అంశాలపై చర్చించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పండితులు పాల్గొన్నారు. ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్ మరియు ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీలో అంతర్దృష్టులు మరియు పరిశోధనలను పరస్పరం పంచుకోవడంపై దృష్టి సారించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ, సైన్స్ అండ్ స్పిరిచ్యువాలిటీ, సస్టెయినబిలిటీ, హెల్త్ కేర్, వరల్డ్ పీస్ వంటి కీలక అంశాలను ఎన్ఎస్ఆర్టీసీ 2024 హైలైట్ చేసింది. ముఖ్యంగా యువ పరిశోధకుల్లో వినూత్న ఆలోచనలను రేకెత్తించడం, కొత్త ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి కోసం ఇంటర్ డిసిప్లినరీ, గ్లోబల్ సహకారాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఎన్ఎస్ఆర్టీసీ-24 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్ఐఆర్ మాజీ సలహాదారు/శాస్త్రవేత్త డాక్టర్ సుజాత చక్లానోబిస్ హాజరయ్యారు. గౌరవ పద్మవిభూషణ్ డాక్టర్ ఆర్.ఎ.మషేల్కర్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ మాజీ వైస్ ఛాన్సలర్ గణపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పద్మభూషణ్ డాక్టర్ విజయ్ భట్కర్, సి-డాక్ వ్యవస్థాపక డైరెక్టర్, పుణె, యునెస్కో చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వనాథ్ డి.కరాడ్, ఎంఐటీ-డబ్ల్యూపీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఐటీ-డబ్ల్యూపీయూ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ రాహుల్ వి.కరాడ్, పుణెలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్ భగవత్, ఎన్ఎస్ఆర్టీసీ జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ మిలింద్ పాండే, ప్రొఫెసర్ డాక్టర్ భరత్ బి. పాల్గొన్నారు.

## 25 నుండి అమేజాన్ బ్యూటీ లో
# 'ద బ్యూటీ సేల్'




బెంగళూరు : మీరు మచ్చలేని రంగు, ఆకర్షణీయమైన జుత్తు మరియు మెరుపు యొక్క అనుభూతి గురించి కలలు కంటున్నారా? ఇక చూడకండి! మీ బ్యూటీ రొటీన్ను విలాసపరచడం వల్ల ఎక్కువ ఖర్చు చేయవలసిన అవసరం లేదు. నిరీక్షణ దాదాపు ముగిసింది - ఈ సంవత్సరం ఎంతగానో ఎదురుచూస్తున్న బ్యూటీ కార్యక్రమంగా, లోరియల్ ప్రొఫెషనల్ మరియు లవ్ బ్యూటీ అండ్ ప్లానెట్తో కలిసి అమెజాన్ బ్యూటీ లోరియల్ పారిస్ సమర్పించిన 'ది బ్యూటీ సేల్' మళ్లీ వచ్చింది. జూలై 25 నుండి 29 వరకు అమలు చేయడానికి నిర్ణయించబడింది, ఈ షాపింగ్ కార్యక్రమం యొక్క నాల్గవ ఎడిషన్ ప్రముఖ బ్రాండ్ల ఎంపిక, ట్రెండింగ్ స్కిన్కేర్ పదార్థాలు, కొత్త ఉత్పత్తి విడుదలలు మరియు ప్రత్యేకమైన అన్వేషణలతో మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది, ఇవన్నీ అమెజాన్ వారి వేగవంతమైన డెలివరీ సౌలభ్యంతో గొప్ప విలువతో మరియు విశ్వసనీయ షాపింగ్ అనుభవంతో ఉంటాయి. లోరియల్ ప్రొఫెషనల్ మరియు లవ్ బ్యూటీ అండ్ ప్లానెట్తో కలిసి లోరియల్ పారిస్ సమర్పించిన 'ది బ్యూటీ సేల్' లోరియల్ పారిస్, లోరియల్ ప్రొఫెషనల్, లవ్ బ్యూటీ మరియు వంటి ప్రముఖ బ్యూటీ బ్రాండ్లపై, ప్లానెట్, మేబిలైన్, లాక్మే, షుగర్ కాస్మెటిక్స్, రామ్ అండ్ ఎన్డీ, కలర్ బార్, ఇన్నిస్ ఫ్రీ, సెరావే, జగువార్, ఫారెస్ట్ ఎసెన్షియల్స్, కామా ఆయుర్వేద, %నా%3ం, ఆక్సిస్ %-% వై, లాఈంజ్, టిప్సీ బ్యూటీ మరియు మరిన్నింటిపై 60% వరకు తగ్గింపును ఇస్తుంది. మీ బ్యూటీ రొటీన్ను పెంచుకోవడానికి మీకు ఇష్టమైన వాటిని నిల్వ చేసుకోవడానికి లేదా కొత్త బ్రాండ్లను కనుగొనడానికి ఇది సరైన అవకాశం. ఫస్ట్ ఎయిడ్ బ్యూటీ, డీజిల్, డీఆర్ వంటి బ్రాండ్ల నుండి కొత్త ఉత్పత్తి విడుదలతో కస్టమర్లు ఎంపిక కోసం మోజు పడతారు. , నివియా, మినిమలిస్ట్, ఇతరులలో 8000ం కంటే ఎక్కువ డీల్స్ ఉన్నాయి, వీటిలో ప్రతి లగ్జరీ బ్యూటీ బ్రాండ్ కొనుగోలుతో ఉచిత బహుమతి, 2 లేదా అంతకంటే ఎక్కువ ఉత్పత్తులను కొనుగోలు చేయండి మరియు 20% వరకు తగ్గింపు పొందండి, ప్రైమ్ సభ్యులు కూపన్లతో 10% వరకు అదనపు తగ్గింపును పొందవచ్చు, కూపన్లతో అదనంగా ఆదా చేసుకోవచ్చు 15% తగ్గింపు, ప్రతి కొనుగోలుపై ఉచిత బహుమతి, సబ్స్క్రైబ్ చేయండి మరియు సేవ్ చేయండి మరియు ఇంకా చాలా ఎక్కువ చేయండి. షాపింగ్ కార్యక్రమంలో మేకప్, సువాసనలు, లగ్జరీ బ్యూటీ మరియు మరిన్నింటిలో ఉత్తేజకరమైన కొత్త విడుదలలు కూడా ఉంటాయి.

# ప్రీమియం డిజైన్‌తో ఒప్పో కె12 X5జి




ఒప్పో ఇండియా కె12%ఇ% 5జి ని విడుదల చేస్తుందితన కె-సిరీస్కి సరికొత్త జోడింపుమొరటుతనాన్ని పునర్నిర్వచించే హ్యాండ్సెట్ అవసరమయ్యే వారి కోసం నిర్మించబడింది. జూలై 29న ప్రారంభించబడే స్మార్ట్ఫోన్, సెగ్మెంట్-లీడింగ్ మన్నికను కలిగి ఉంది, ఇది కఠినమైన సైనిక ప్రమాణాలకు వ్యతిరేకంగా పరీక్షించబడింది మరియు దుమ్ము మరియు నీటి నిరోధకత కోసం ఐపి 54 రేటింగ్ను కలిగి ఉంది. ఫోన్-రెండు రంగులలో లభిస్తుంది, బ్రీజ్ బ్లూ మరియు మిడ్నైట్ వైలెట్-అలాగే సెగ్మెంట్-ఫస్ట్ స్ప్లాష్ టచ్ టెక్నాలజీతో వస్తుంది, ఇది వినియోగదారులను తడి చేతులతో లేదా స్క్రీన్ తడిగా ఉన్నప్పటికీ దాని టచ్స్క్రీన్ను ఆపరేట్ చేయడానికి అనుమతిస్తుందిబీ కె12%ఇ% 5జి అంతర్గత భాగాలు 360-డిగ్రీల డ్యామేజ్ ప్రూఫ్ ఆర్మర్ బాడీ ద్వారా రక్షించబడ్డాయి. దీని అంతర్గత రూపకల్పన ఒక డ్రాప్-రెసిస్టెంట్ మెటీరియల్ని ఉపయోగిస్తుంది-స్పాంజ్ నిర్మాణం ద్వారా ప్రేరణ పొందింది-ఇది షాక్ శోషణ కోసం అంతర్గత భాగాలను పరిపుష్టం చేస్తుంది. అదనంగా, దాని డిస్ప్లే రెండుసార్లు రీన్ఫోర్స్డ్ పాండా గ్లాస్ ద్వారా రక్షించబడింది. బాక్స్ ప్యాక్లో కార్నర్ కుషనింగ్తో కూడిన అధిక-విలువ ఎయిర్ కుషన్ ఆర్మర్ కేస్ మరియు ప్రమాదవశాత్తూ చుక్కలు పడకుండా ఉండేలా రీన్ఫోర్స్డ్ బ్యాక్ కూడా ఉన్నాయి. స్ప్లాష్-రెసిస్టెంట్ ఐపి54-రేటెడ్ కె12%ఇ% 5జి స్ప్లాష్ టచ్ అల్గారిథమ్లు దాని స్క్రీన్ తడి చేతులతో ఉపయోగించినప్పుడు కూడా పని చేస్తూనే ఉండేలా చూస్తుంది.

# ఎయిర్‌బస్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఒప్పందం



ఫార్న్బరో/హైదరాబాద్ : టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ సొల్యూషన్స్లో భారతదేశపు ప్రముఖ ప్రైవేట్ రంగ సంస్థ మరియు ఎయిర్బస్ హెలికాప్టర్లు భారతదేశంలో హెచ్125 ఫైనల్ అసెంబ్లీ లైన్ ని స్థాపించడానికి ఒప్పందాన్ని అధికారికం చేశాయి. భారతదేశంలో హెలికాప్టర్ అసెంబ్లింగ్ సదుపాయాన్ని ప్రైవేట్ రంగం ఏర్పాటు చేయడంలో ఫాల్ మొదటి ఉదాహరణ, ఇది భారతదేశం మరియు పొరుగు దేశాల కోసం దాని పౌర శ్రేణి నుండి ఎయిర్బస్ యొక్క అత్యధికంగా అమ్ముడైన హెచ్125 హెలికాప్టర్లను ఉత్పత్తి చేస్తుంది. ఫార్న్బరో ఇంటర్నేషనల్ ఎయిర్షో 2024లో ఒప్పందంపై సంతకం చేశారు. ఫాల్ ఏర్పాటును ఈ ఏడాది జనవరి 26న ఎయిర్బస్ సిఈఓ గుయిలౌమ్ ఫౌరీ మరియు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ప్రకటించారు. "భారతదేశంలో హెచ్125 హెలికాప్టర్ల కోసం చివరి అసెంబ్లింగ్ లైన్ను ఏర్పాటు చేయడానికి ఎయిర్బస్తో భాగస్వామ్యం కావడానికి మేము సంతోషిస్తున్నాము. ఎయిర్బస్ గ్రూప్తో మా కొనసాగుతున్న భాగస్వామ్యం యొక్క బలం మరియు ఎయిర్బస్ గ్రూప్తో టిఏఎస్ఎల్ నైపుణ్యం ఆధారంగా ఈ సహకారం నిర్మించబడింది. భారతదేశం యొక్క పెరుగుతున్న హెలికాప్టర్ మార్కెట్ సామర్థ్యాన్ని ఈ ప్రాజెక్ట్ భారతదేశంలో హెలికాప్టర్ తయారీ సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది మరియు భారతదేశంలో పౌర విమానయాన వృద్ధికి తోడ్పడుతుంది, "అని టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సుకరన్ సింగ్ అన్నారు. "భారతదేశం హెలికాప్టర్లకు గొప్ప సామర్థ్యం ఉన్న దేశం మరియు ఈ మంచి మార్కెట్ను అన్లాక్ చేయడానికి 'మేడ్ ఇన్ ఇండియా' మెచ్ 125 హెలికాప్టర్ కంటే మెరుగైన మార్గం లేదని మేము నమ్ముతున్నాము. స్థానికంగా అసెంబుల్ చేయబడిన హెలికాప్టర్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ మరియు ఇతర పబ్లిక్ సర్వీసెస్ వంటి కొత్త సివిల్ మరియు పారాపబ్లిక్ మార్కెట్లను తెరుస్తుందని, హెలికాప్టర్లను దేశ నిర్మాణంలో కీలకమైన అంశంగా మారుస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ఎయిర్బస్ ఇప్పటికే బహుముఖ భాగస్వామ్యాన్ని కలిగి ఉన్న మా విశ్వసనీయ భాగస్వామి టాటా గ్రూప్తో కలిసి మేము ఈ మార్గదర్శక ప్రయాణాన్ని ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము, "అని ఎయిర్బస్ హెలికాప్టర్ల సిఈఓ బ్రూనో ఈవెన్ అన్నారు.

# నకిలీ విడిభాగాలపై పియాజియో ఇండియా ఉక్కుపాదం

తమ కస్టమర్ల ప్రయోజనాలను పరిరక్షించడం తో పాటుగా బ్రాండ్ యొక్క చిత్తశుద్ధిని చూపే నిర్ణయాత్మక చర్యగా, పియాజియో ఇండియా విజయవాడలో నకిలీ పియాజియో విడిభాగాల ఉత్పత్తి , పంపిణీకి వ్యతిరేకంగా భారీ స్థాయిలో చట్టపరమైన దాడులను నిర్వహించింది. వినియోగదారుల భద్రత , ఉత్పత్తి విశ్వసనీయత ప్రధాన ప్రాధాన్యతలుగా , నకిలీ విడిభాగాల సమస్యపై కఠినమైన చట్ట చర్యల ద్వారా చురుకుగా పియాజియో పోరాడుతోంది. విజయవాడ పోలీసు కమిషనర్ మార్గదర్శకత్వంలో , స్థానిక పోలీసుల సహకారంతో ఇటీవల విజయవాడలో జరిపిన దాడిలో నిందితులను అరెస్టు చేయడంతోపాటు 350కి పైగా నకిలీ విడిభాగాలు మరియు ఉపకరణాలతో పాటుగా నకిలీ ప్యాకేజింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై పియాజియో

POP
PIAGGIO ORIGINAL PARTS
SAFETY • RELIABILITY • LONGER LIFE

వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్పేర్ పార్ట్స్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మలింద్ కపూర్ మాట్లాడుతూ, "మేము భారతదేశంలోని చట్టాలను అమలు చేసే సంస్థలతో కలిసి పని చేస్తున్నాము. వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యత నివ్వడమే కాకుండా తమ కార్యకలాపాల వల్ల ఎదురయ్యే సంభావ్య చట్టపరమైన పరిణామాలు గురించి నకిలీ వ్యాపారులకు గట్టి హెచ్చరిక కూడా చేస్తున్నాము. పియాజియో ఒరిజినల్ స్పేర్ పార్ట్లను అధీకృత/పంపిణీదారు/డీలర్షిప్/షాప్/రిటైలర్ నుండి మాత్రమే కొనుగోలు చేయగలరు. అత్యధిక నాణ్యత మరియు సేవలను పొందగలమనే భరోసా పొందేందుకు అధీకృత దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని మేము మా కస్టమర్లను కోరుతున్నాము..." అని అన్నారు. పియాజియో యొక్క అసలైన విడి భాగాలు కఠినమైన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి మరియు పియాజియో వాహనాల భద్రత మరియు పనితీరును నిర్ధారిస్తాయి.

# శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్‌తో ఉచిత హాలిడే టిక్కెట్లు



ఢిల్లీ : ఈ జూలై మరియు ఆగస్టులో శ్రీలంక టూర్ 2024 కోసం వెళ్లే భారత క్రికెట్ జట్టు అభిమానులకు ఆన్లైన్ ద్వారా చేసుకునే టిక్కెట్ బుకింగ్లతో పాటుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నమోదు చేసుకునే అభిమానులకు ఉచిత హాలిడే ప్యాకేజీని గెలుచుకునే అవకాశాన్ని అందిస్తున్నట్లు శ్రీలంకన్ ఎయిర్లైన్స్ వెల్లడించింది. అభిమానులు క్రికెట్ పట్ల ఉన్న తమ అభిరుచిని ప్రయాణం యొక్క థ్రిల్తో మిళితం చేయవచ్చు. ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా శ్రీలంకలోని అద్భుతమైన దృశ్యాలను అన్వేషిస్తూనే , బ్లూ టీమ్ (భారత క్రికెట్ జట్టు ) ఆటను అద్వితీయమైన రీతిలో ఆస్వాదించే అవకాశాన్ని సైతం పొందవచ్చు. శ్రీలంకన్ ఎయిర్లైన్స్ తొమ్మిది భారతీయ నగరాల నుండి 85 వీక్లీ విమానాలతో శ్రీలంకకు అత్యంత అందుబాటు రీతిలో ఛార్జీలను అందిస్తోంది. శ్రీలంకన్ విమానయాన సంస్థ ప్రస్తుతం ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, త్రివేండ్రం, చెన్నై, తిరుచ్చి మరియు మదురై నుంచి తమ సేవలను అందిస్తుంది. లాటరీలో పాల్గొనడానికి, ప్రయాణికులు తమ టిక్కెట్లను 20 జూలై 2024 మరియు 6 ఆగస్టు 2024 మధ్య కొనుగోలు చేయాలి, అలాగే తమ ప్రయాణాలను 25 జూలై 2024 మరియు 10 ఆగస్టు 2024 మధ్య పూర్తి చేయాల్సి ఉంటుంది. ఏదైనా భారతీయ నగరం నుండి కొలంబోకు ఎకానమీ మరియు బిజినెస్ క్లాస్ రిటర్న్ టిక్కెట్లు రెండూ ఈ పోటీలు పాల్గొనేందుకు అర్హత గానే భావిస్తారు. అయితే శ్రీలంకన్ ఎయిర్లైన్స్ వెబ్సైట్ ద్వారా కొనుగోలు చేసినట్లయితేనే ఏ టిక్కెట్లను పరిగణలోకి తీసుకుంటారు. టిక్కెట్లను కొనుగోలు చేసిన తర్వాత, ప్రయాణికులు రాఫిల్లోకి ప్రవేశించడానికి తమకు అందించిన %ు=% కోడ్ను స్కాన్ చేసి, వారి ప్రయాణ వివరాలతో కూడిన ఫారమ్ను పూరించాలి. విజేతలను రాఫిల్ డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. సరసమైన ఛార్జీలు మరియు కాంప్లిమెంటరీ మొదటి తేదీ మార్పుతో పాటుగా, %ఒఒ.ంతీఅ-శ్రీఖఅన్ఖఅ.ఒశీవ% ప్రతి ప్రయాణాన్ని విలువైనదిగా లెక్కించడానికి బిడ్ ఫర్ బిజినెస్ క్లాస్, చౌకైన ప్రీపెయిడ్ సామాను, ప్రత్యేకమైన ప్రీపెయిడ్ భోజనం మరియు ముందస్తు సీట్ రిజర్వేషన్ల వంటి విలువ-ఆధారిత సేవలను కూడ అందిస్తుంది. ఈ ఆన్లైన్ రాఫిల్ డ్రా ప్రచారం, "ఫాలో ది బ్లూస్" అనే ట్యాగ్లైన్తో, భారత క్రికెట్ అభిమానులకు ప్రయాణాన్ని మరింత ఉత్తేజపరిచేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీలంకన్ వెబ్సైట్ ద్వారా బుక్ చేసుకోవడం ద్వారా, ప్రయాణీకులు సరసమైన రీతిలో ఛార్జీలను పొందడమే కాకుండా శ్రీలంకకు పూర్తి చెల్లింపు సెలవు ప్యాకేజీని గెలుచుకునే అవకాశాన్ని కూడా పొందవచ్చు.

## విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు అదరహో



విద్య కోసం బడ్జెట్ కేటాయింపుపై నిపుణుల అభిప్రాయాన్ని పొందడంలో ఈ కోట్ సహాయకరంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను. అని టీచ్ ఫర్ ఇండియా వ్యవస్థాపకుడు షాహీన్ మిస్త్రీ అన్నారు. "ఈ సంవత్సరం ఆర్థిక బడ్జెట్ ఉన్నత విద్య, నైపుణ్యం మరియు ఉపాధి పట్ల సానుకూల నిబద్ధతను ప్రదర్శిస్తుంది. విద్య యొక్క నాణ్యతను మెరుగుపరచడానికి మరియు భవిష్యత్తుకు తగిన నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడానికి ఇది ఒక గొప్ప అవకాశం. ఐటిఐల స్థాపన మరియు తగిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం. భారతదేశంలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని అభివృద్ధి చేయడంపై యువతకు నైపుణ్యం కల్పించడం, సాంకేతికతతో నడిచే ఆర్థిక వ్యవస్థ వైపు మనం పురోగమిస్తున్నందున, యువతను మాత్రమే కాకుండా ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యా స్థాయిలలోని విద్యార్థులను కూడా అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు మరియు జ్ఞానంతో సన్నద్ధం చేయడం చాలా కీలకం. ఈ సంవత్సరం బడ్జెట్లో ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, భవిష్యత్ విధానాలు కూడా ప్రాథమిక స్థాయి విద్యకు ప్రాధాన్యత ఇస్తాయని మేము ఆశిస్తున్నాము, ఇది మెరుగైన ఫలితాలు మరియు దేశంలోని విద్యార్థుల మొత్తం అభివృద్ధికి చాలా ముఖ్యమైనది." అని అన్నారు.

# ప్రైమ్ డే రోజ ను షాలిని మట్టా ను కలవచ్చు

అందరూ ఎంతగానో ఆసక్తిగా వేచి చూస్తున్న ప్రైమ్ డేను అమెజాన్ ఇండియా జులై 20 మరియు 21, 2024న తీసుకువస్తోంది. గొప్ప డీల్స్, కొత్త విడుదలలు, బ్లాక్బస్టర్ ఎంటర్టైన్మెంట్లను కేవల తన వినియోగదారులకు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా వినియోగదారులను సంతోషాలను అందించేందుకు కట్టుబడిన అమెజాన్ ఉద్యోగులకు కూడా అపారమైన ఆనందాన్ని అందిస్తుంది. అమెజాన్లో బ్యూటీ అండ్ లగ్జరీ కేటగిరీల సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ షాలిని మట్టాను భేటీ అవ్వండగి. ఆమె ఇంజినీరింగ్ నుంచి కంటెంట్, సోషల్ మీడియా మార్కెటింగ్కి చేస్తోన్న ప్రయాణం ఆమె అభిరుచికి, అనుకూలతకు నిదర్శనం.

ప్రశాంతమైన రైల్వే పట్టణం జంషెడ్పూర్లో జన్మించి, విశాఖపట్నంలో పెరిగిన షాలిని ఐఐటి ఢిల్లీలో ఇంజనీరింగ్ డిగ్రీని, ఐఐఎం కోల్కత్తాలో ఎంబీఏ పూర్తి చేసుకున్నారు. ఇవి ఆమె విద్యాభ్యాసానికి గట్టి పునాదులుగా ఉన్నాయి. అయితే, ఆమె మార్గం సంప్రదాయానికి భిన్నంగా మారింది. ఇంజనీరింగ్, వ్యాపారంలో ఉన్న బలమైన నేపథ్యంతో, ఆమె కంటెంట్, సోషల్ మీడియా మార్కెటింగ్కు సంబంధించిన డైనమిక్ రంగాలలోకి ప్రవేశించింది. మెటర్నిటీ లీవ్లో ఉన్న ఉద్యోగికి తాత్కాలిక బ్యాక్ఫిల్గా ఉండటంతో షాలిని అమెజాన్లోకి అడుగుపెట్టడం ప్రత్యేకం కాగా, అనంతరం ఆమె ప్రోగ్రామ్ మేనేజర్గా పూర్తి స్థాయి విధి నిర్వహణలను నిర్వహించేందుకు అవకాశం కలిగింది. కేవలం రెండేళ్లలో ఆమె సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ స్థానానికి చేరుకున్నారు. ఈ రివార్డుతో కూడిన ప్రయాణం డైనమిక్గా ఉండే అమెజాన్ వాతావరణంలో ఆమెకు లభించింది.

తన ప్రస్తుత విధుల్లో భాగంగా షాలిని ఫ్యాషన్, బ్యూటీ కోసం కంటెంట్ ప్రోగ్రామ్లకు నాయకత్వం వహిస్తున్నారు. లైవ్ వీడియో షాపింగ్ను పర్యవేక్షిస్తుస్తూ, క్రియేటర్ కమ్యూనిటీలను నిర్మించడం, బ్యూటీ సోషల్ మీడియా, ఇన్ఫ్లుయెన్సర్ కంటెంట్ క్రియేషన్ వర్టికల్స్‌ను నిర్వహిస్తున్నారు. బ్యూటీ మరియు లగ్జరీ కేటగిరీల కోసం ట్రస్ట్ బిల్డింగ్ చార్టర్లో ఆమె ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. భారతదేశంలో అమెజాన్ బ్యూటీలో అందుబాటులో ఉన్న బ్రాండ్లు, ఉత్పత్తుల ప్రామాణికతను ధృవీకరించేందుకు, కమ్యూనికేట్ చేసేందుకు బలమైన ఫ్రేమ్వర్క్ను నిర్మిస్తుంది. దీని ఆమె వివరిస్తుంది, "నా పాత్ర డైనమిక్, వ్యవస్థాపకత, తరచుగా మార్గదర్శక కార్యక్రమాలను ప్రారంభిస్తుంది. అమెజాన్లో నేర్చుకునే మరియు ఆవిష్కరించే అవకాశాలను



నేను ఇష్టపడుతున్నాను. నేను ఆలోచన మరియు కమ్యూనికేషన్లు మరింత నిర్మాణాత్మకంగా మరియు ఆవిష్కరణ-ఆధారితంగా మారుతున్న ప్రదేశంలో ఉన్నాను, "అని అతను చెప్పాడు. అమెజాన్లో తన ప్రయాణం ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ సంస్కృతికి సమగ్రమైన కంపెనీ లీడర్షిప్ ప్రిన్సిపల్ ద్వారా రూపొందించారని షాలిని తెలిపారు. దీని గురించి ఆమె వివరిస్తూ, "ఉద్యోగ విధులు లేదా స్థానంతో సంబంధం లేకుండా నాయకత్వ సూత్రాలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. నేను ప్రత్యేకంగా 'నేర్చుకోండి మరియు ఉత్సుకతతో ఉండండి' అనే నాయకత్వ సూత్రంపై మొగ్గు చూపుతున్నాను. ఎందుకంటే, ఇది నిరంతరం కనిపెట్టడం, మళ్లీ ఆవిష్కరించడం, వ్యక్తిగత మరియు వృత్తిపరమైన రంగాలలో కొత్త ఆవిష్కరణలు మరియు వృద్ధిని ప్రోత్సహించే ఆలోచనను ప్రోత్సహిస్తుంది" అని వివరించారు.

## వెర్సుని ఇండియా లోకల్ ఏరియా డెవలప్మెంట్



ప్రముఖ గృహోపకరణాల కంపెనీ మరియు లెగసీ బ్రాండ్లు ఫిలిప్స్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ మరియు ప్రీతికి నిలయమైన వెర్సుని ఇండియా, దేశంలోని విద్యను సాధికారత చేయడానికి కొత్త చొరవను ప్రకటించింది, దాని కార్యకలాపాల పరిధిలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా మౌలిక సదుపాయాల కోసం విస్తృత సహకారం అందించింది. చెన్నైతో మొదలవుతుంది. బ్రాండ్ కిక్ చెన్నైలోని వెలుచై మరియు తయ్యూర్ గ్రామాలలో దాదాపు 50 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రాజెక్ట్ను ప్రారంభించింది. ఈ చొరవ వెర్సుని ఇండియా యొక్క విశాల దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది, పేద విద్యార్థులకు వారి అభ్యాస వాతావరణాలను మెరుగుపరచడం ద్వారా మద్దతునిస్తుంది. సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడం మరియు విద్యార్థులందరికీ మెరుగైన, ఉజ్వల భవిష్యత్తును సృష్టించడం దీని లక్ష్యం. దేశవ్యాప్తంగా వినియోగదారులు మరియు కమ్యూనిటీల సాధికారత కోసం అంకితం చేయబడింది, వెర్సుని ఇండియా మరింత సమన్వయ మరియు ప్రభావవంతమైన కార్యక్రమాన్ని రూపొందించడానికి దశలవారీ విధానాన్ని అమలు చేసింది. మొదటి దశలో, వెర్సుని ఇండియా ప్లేగ్రౌండ్లను నిర్మించడం, భవనాలను పునరుద్ధరించడం మరియు టేబుల్లు, కుర్చీలు మరియు బులెటిన్ బోర్డులు వంటి అవసరమైన ఫర్నిచర్ను అందించడం ద్వారా రెండు ప్రాథమిక పాఠశాలలను మెరుగుపరిచింది. అదనంగా, బ్రాండ్ స్వచ్ఛమైన తాగునీటి కోసం 1000 లీ కెపాసిటీ గల %=నా% నీటి వ్యవస్థను ఏర్పాటు చేయడం, చెట్లను నాటడం మరియు సమీపంలోని చెరువు చుట్టూ ఫెన్సింగ్తో ప్రాంగణాన్ని భద్రపరచడం ద్వారా స్థానిక ప్రాంత అభివృద్ధిని మెరుగుపరిచింది. ఈ ప్రయత్నాలు విద్యార్థుల విద్యా మరియు వ్యక్తిగత వృద్ధికి కీలకమైన అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అంతేకాకుండా, విద్యార్థుల శ్రేయస్సు కోసం పరిశుభ్రమైన మరియు సురక్షితమైన పరిస్థితులను నిర్ధారించడానికి పాఠశాలల పారిశుధ్యాన్ని పర్యవేక్షించడానికి మరియు మెరుగుపరచడానికి వెర్సుని ఇండియా కట్టుబడి ఉంది. "సమాజ అభివృద్ధికి మరియు అభివృద్ధికి విద్య పునాదిగా పనిచేస్తుంది. వెర్సుని ఇండియాలో, ప్రతి బిడ్డ అడ్డంకులను అధిగమించి, వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోగలిగే భవిష్యత్తును రూపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడడం ద్వారా వ్యక్తులు మరియు సంఘాలను సాధికారత సాధించడం మా లక్ష్యం. మా చొరవ ఈ కారణంపై మా అంకితభావాన్ని ఉదహరిస్తుంది మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కంటే ఎక్కువగా ఉంటుందిబీ విద్యార్థులు విద్యాపరంగా మరియు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందగల వాతావరణాన్ని పెంపొందించడం గురించి. అవసరమైన వనరులు మరియు మద్దతును అందించడం ద్వారా, మేము సంవత్సరాలుగా కమ్యూనిటీకి ప్రయోజనం చేకూర్చే స్థిరమైన ప్రభావాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ప్రయత్నం ఆర్థిక, భావోద్వేగ మరియు సామాజిక స్వావలంబన గురించి మన దృష్టికి అనుగుణంగా ఉంటుంది. ఈ చొరవ తీసుకువచ్చే సానుకూల మార్పులను చూడటానికి మేము ఆసక్తిగా ఉన్నాము" అని వెర్సుని ఇండియాలో ఐఎస్ఈ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గుల్బహర్ తౌరానీ అన్నారు.

## యూనియన్ బడ్జెట్ 2024
# ఆహార భద్రతకు భరోసా



మంగళవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన కేంద్ర బడ్జెట్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, "వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మిగిలిపోయినందున, ఆహార భద్రతకు భరోసా ఇవ్వడానికి కేంద్ర బడ్జెట్ను మేము స్వాగతిస్తున్నాము. , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, అలాగే వ్యవసాయంలో స్థితిస్థాపకత మరియు ఉత్పాదకతను నిర్మించడం. ఉత్పాదకతను మెరుగుపరచడం మరియు వాతావరణాన్ని తట్టుకునే పంటలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించడానికి వ్యవసాయ పరిశోధన సెటప్ యొక్క ప్రతిపాదిత సమగ్ర సమీక్ష భారతీయ వ్యవసాయం వాతావరణ ప్రభావాన్ని తట్టుకోగలదని నిర్ధారించడానికి ఒక ప్రేరణనిస్తుంది. ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగానికి చెందిన నిపుణులను ఒకచోట చేర్చే చొరవ వ్యవసాయ రంగంలో చాలా అవసరమైన పూరకం ఇస్తుంది. 1 కోటి మంది రైతులను సేంద్రీయ వ్యవసాయంలోకి తీసుకురావడానికి మరియు రాబోయే రెండేళ్లలో పెద్ద ఎత్తున ఉద్యానవన ఉత్పత్తిని ప్రోత్సహించాలనే ప్రభుత్వ నిబద్ధత వ్యవసాయ ఉత్పాదకత మరియు స్థిరత్వాన్ని గణనీయంగా పెంచుతుంది. ప్రతిపాదిత 10,000 అవసరాల ఆధారిత బయో-ఇన్పుట్ వనరుల కేంద్రాల ఏర్పాటు సహజ వ్యవసాయాన్ని భారతీయ రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఇంకా, రొయ్యల పెంపకానికి ఫైనాన్సింగ్తో పాటు పప్పుధాన్యాల ఉత్పత్తి, నిల్వ మరియు మార్కెటింగ్ను బలోపేతం చేయడం, విభిన్న వ్యవసాయ కార్యకలాపాలకు మద్దతునిచ్చే సమగ్ర విధానాన్ని ప్రదర్శిస్తుంది. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ?1.52 లక్షల కోట్ల కేటాయింపులు ఈ కీలక రంగాన్ని మార్చేందుకు ప్రభుత్వం చూపుతున్న అంకితభావానికి స్పష్టమైన సూచన అని అవివరించారు. సాంకేతికత వ్యవసాయాన్ని మారుస్తుంది మరియు 400 జిల్లాల్లో ఖరీఫ్ పంట కోసం డిజిటల్ పంటల సర్వేను అమలు చేయడానికి ప్రభుత్వం యొక్క ప్రణాళిక అలాగే 109 వాతావరణ నిరోధక విత్తనాలను విడుదల చేయడం, వ్యవసాయ పద్ధతులలో ఆవిష్కరణ మరియు సామర్థ్యాన్ని పెంచుతుంది. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈ విధానాలను అమలు చేయడానికి ఆసక్తిగా ఉంది, ఇవి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి మరియు వ్యవసాయ సమాజానికి మద్దతు ఇవ్వడానికి మా నిబద్ధతను మరింత పెంచాయి అన్నారు.

సూర్య
విజయవాడ
బుధవారం
24 జూలై 2024


# జనగణన ఈ ఏడాదీ లేనట్లేనా?

ఢిల్లీ: దేశంలో జనాభా లెక్కల కార్యక్రమం మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కన్పిస్తోంది. బడ్జెట్లో జనగణన కోసం పరిమిత కేటాయింపులు చేయడమే దీనికి నిదర్శనం. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జనగణన, జాతీయ జనాభా నమోదు ప్రక్రియకు కేంద్ర బడ్జెట్లో పరిమిత కేటాయింపులే చేశారు. జనగణన, జాతీయ జనాభా నమోదు ప్రక్రియ కోసం రూ.1,309.46 కోట్లను కేటాయించారు.

మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువ. 2021-2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. 2023-24 బడ్జెట్లో జనాభా లెక్కల కోసం కేవలం రూ.578.29కోట్లు మాత్రమే కేటాయించారు. తాజా బడ్జెట్లో ఈ మొత్తాన్ని కాస్త పెంచినప్పటికీ.. జనగణన అంచనా వ్యయం కంటే ఇది చాలా తక్కువ కావడం గమనార్హం.


జనాభా లెక్కలు ఎన్పీఆర్ ప్రక్రియకు దాదావు రూ.12వేల కోట్ల పైనే ఖర్చవుతుందని దాదావు ఐదేళ్ల క్రితం కేంద్రం అంచనా వేసింది. రూ.8,754 కోట్లతో 2021లో జనగణన చేపట్టాలని, రూ.3,941 కోట్లతో జాతీయ జనాభా నమోదు నవీకరించాలన్న ప్రతిపాదనలకు 2019 డిసెంబరులో అప్పటి కేంద్ర కేబినెట్ ఆమోదించింది. అయితే, కొవిడ్ కారణంగా ఆ ప్రణాళిక ఆగిపోయింది. అప్పటి నుంచి ప్రభుత్వం దీన్ని హోల్డ్లోనే పెట్టింది. సార్వత్రిక ఎన్నికల తర్వాత జనగణన ఉంటుందని గతంలో అమిత్ షా ప్రకటన చేసినప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నాలేమీ జరగట్లేదు. ఇప్పుడు బడ్జెట్లో స్వల్ప కేటాయింపులు చేయడంతో జనాభా లెక్కలు ఈ ఏడాదీ జరిగే అవకాశాలు కనిపించడం లేదు.



# అధికార పక్షం అలా.. ప్రతిపక్షాలు ఇలా

## కేంద్ర బడ్జెట్ ఎవరెవరు ఏమన్నారంటే..

### ప్రజల ఆకాంక్షలే లక్ష్యం



కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన కీలక ప్రకటనలపై అధికార, ప్రతిపక్షాలు స్పందించాయి. అధికార, ప్రతిపక్షాల స్పందన అందరి దృష్టిని ఆకర్షించాయి. 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా ఈ బడ్జెట్ను కేంద్రం రూపొందించింది. వికసిత్ భారత్, ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా.. రూపొందించిన ఈ బడ్జెట్పై అధికారపక్ష నేతలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. ప్రతిపక్షాలు మాత్రం మండిపడుతున్నాయి. ఈ బడ్జెట్లో మా ప్రభుత్వం ఉపాధి ఆధారిత పోత్సాహక పథకాన్ని ప్రకటించింది. ఇది అనేక ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దోహదపడుతుంది. ఈ పథకం కింద కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి మొదటి వేతనాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. నైపుణ్యాభివృద్ధికి మద్దతు ఇవ్వడమే కాకుండా ఇంటర్న్షిప్ ద్వారా కోటి మంది యువతకు పెద్ద కంపెనీల్లో పనిచేసేందుకు అవకాశం లభిస్తుంది. గ్రామాల నుంచి మహానగరాల వరకు అందర్నీ వ్యాపారవేత్తలను చేయడమే మా లక్ష్యం. ఈ ఉద్దేశంతోనే ముద్ర యోజన రుణాలను రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచాం. **-నరేంద్ర మోదీ, ప్రధాని**

### సర్కార్ నిబద్ధతకు నిలువుటద్దం

భారత్ వ్యవస్థాపక శక్తి, వ్యాపారాన్ని సులభతరం చేసి దేశాన్ని ఆర్థిక వృద్ధి వైపు నడిపించడంలో మోదీ సర్కార్ నిబద్ధతను ఈ బడ్జెట్ తెలియజేస్తోంది. పన్ను విధానం శ్లాబుల్లో మార్పులు, నియమాలను సరళీకృతం చేసింది. దీనిద్వారా పన్ను చెల్లింపుదారులకు కేంద్రం ఉపశమనం కలిగిస్తోంది.



**--అమిత్ షా, కేంద్ర మంత్రి**

### రాజకీయ పక్షపాత బడ్జెట్

రాజకీయ పక్షపాత వైఖరితో ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఇది పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్. ఏం తప్పు చేసిందని బంగాల్ను పూర్తిగా విస్మరించారు?



**--మమతాబెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి**

### సంపన్నుల ప్రభుత్వం.. సామాన్యును దోచిపెడుతోంది


మోదీ సర్కార్ పెట్టుబడిదారుల ప్రభుత్వం. సామాన్యులను మాత్రమే దోపిడీ చేస్తుందని తాజా బడ్జెట్ మరోసారి నిరూపించింది. గత పదేళ్లుగా దేశంలోని మధ్యతరగతి, పేదలకు జరుగుతున్న అన్యాయం పునరావృతమైంది. కేంద్రంలోని భాజపా చూపుతున్న ద్వేషాన్ని అరికట్టేందుకు సహకరించాలని విపక్ష ఇండియా కూటమి, కాంగ్రెస్ కార్యకర్తలంతా అభ్యర్థించారు. దేశమంతా ఒక్కటవుతోంది. ఇండియా గెలుస్తుంది. నియంతృత్వం ఓడిపోతుంది



**- సోనియా గాంధీ**

### అభివృద్ధి కోసం కాదు.. ప్రభుత్వాన్ని కాపాడుకునే బడ్జెట్

ఈ బడ్జెట్ దేశ అభివృద్ధి కోసం కాకుండా మోదీ ప్రభుత్వాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ న్యాయ్ యాత్రను కాపీ కొట్టారు. కానీ అది కూడా సరిగ్గా చేయలేకపోయారు. నిరుద్యోగ సమస్యను ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మూడు ఉద్యోగ కల్పన ఆధారిత పథకాలను ఆవిష్కరిస్తామనే విషయంలో ఇప్పటికే చాలా సమయాన్ని వృథా చేశారు. న్యాయ్ పత్రాలో పేర్కొన్న ఇన్టర్న్షిప్ పథకానికి మార్పులు చేర్పులు చేసి ప్రకటించారు. జనాభా గణనకు నిధుల కేటాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి ప్రస్తావించకపోవడం నిరాశ పరిచింది.



**- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే**

### ఇది గత బడ్జెట్ల కాపీ పేస్ట్

ఇది కుర్చీ బచావో బడ్జెట్. మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కనబెట్టి వారికి మాత్రమే వరాలు కురిపించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపశమనం కల్పించకుండా.. ఆశ్రీత పెట్టుబడుదారులకు హామీలు ఇచ్చారు. ఇది గత బడ్జెట్ల కాపీ పేస్ట్ మాత్రమే



**- రాహుల్ గాంధీ**

### ప్రధాన సమస్యల ప్రస్తావనే లేదు


దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యలను తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రస్తావించలేదు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం గురించి ఆర్థిక మంత్రి మాట్లాడలేదు. ఈ బడ్జెట్పై దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం లేదనడంలో ఎలాంటి సందేహం లేదు.



**-శశిథరూర్, కాంగ్రెస్ ఎంపీ**

### నిరాశ పూరిత బడ్జెట్

ఇది ప్రజలకు నిరాశతో కూడిన బడ్జెట్. యువత, రైతులను పూర్తిగా ఈ బడ్జెట్లో విస్మరించారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు బిహార్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు భారీ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించారు. దేశంలోనే అత్యధిక జనాభా ఉన్న ఉత్తర్ప్రదేశ్కు ఎలాంటి సహాయం అందించలేదు.



**--అఖిలేశ్ యాదవ్, ఎస్పీ అధినేత**

### దేశ రాజధానికి ఒక్క పైసా కేటాయించలేదు

దేశానికి ఢిల్లీ గ్రోత్ ఇంజిన్లా పని చేస్తోంది. కేంద్రానికి రూ. 2.32 లక్షల కోట్లకు పైగా పన్నులు చెల్లిస్తోంది. అయినప్పటికీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన బడ్జెట్లో దేశ రాజధానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. పదేళ్ల పాలనలో మోదీ సర్కార్ ఢిల్లీకి ఒక్క మంచి పని చేయలేదు. ఈ విషయం తాజా బడ్జెట్ ద్వారా స్పష్టం అవుతోంది. తమ ప్రభుత్వాన్ని కాపాడుకునేందకు చేస్తున్న ప్రయత్నమే తప్ప.. ప్రజల కోసం కాదు



**-- ఢిల్లీ మంత్రి అతిశీ**

# ప్రాణాధార క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

## ఆరోగ్య రంగానికి పెరిగిన కేటాయింపులు

ఢిల్లీ: ఆరోగ్య రంగానికి కేంద్ర బడ్జెట్లో అధిక ప్రాధ్యానం ఇచ్చారు. గతం కంటే ఈ సారి బడ్జెట్ కేటాయింపులు పెంచారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్ర ఆరోగ్య శాఖకు రూ.90,958.63 కోట్ల నిధులు కేటాయించారు. గత ఏడాదితో పోల్చితే ఇది 12.96 శాతం అధికం. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈ రంగానికి 80,517.62 కోట్ల నిధులు కేటాయించారు.

క్యాన్సర్ రోగులకు ఊరట..

క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీలకమైన మూడు ఔషధాలపై పూర్తిగా కస్టమ్ డ్యూటీని ఎత్తివేశారు. వీటిపై కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి సున్నాకు తగ్గించారు. క్యాన్సర్ రోగులకు ఉపశమనాన్ని అందించడానికి మూడు ఔషధాలను కస్టమ్స్ సుంకాల నుంచి పూర్తిగా మినహాయింపులు ఇస్తున్నాను. మెడికల్ ఎక్స్-రే యంత్రాల్లో వినియోగించే ఎక్స్రే ట్యూబ్లు, ఫ్లాట్ ప్యానల్ డిటెక్టర్లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీలో మార్పులను ప్రతిపాదిస్తున్నాను అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆయూష్ మంత్రిత్వ శాఖకు బడ్జెట్ను రూ.3000 కోట్ల నుంచి రూ.3,712 కోట్లకు పెంపు

ఆరోగ్య శాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్లో.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ.87,656.90 కోట్లు, ఆరోగ్య పరిశోధన శాఖకు రూ.3,301.73 కోట్లు ప్రతిపాదించారు.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు గతంలో కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి.

కేంద్ర ప్రాయోజిత పథకాలలో జాతీయ హెల్త్ మిషన్ కార్యక్రమానికి బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. గతంలో 31,550.87 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.36,000 కోట్లకు దాన్ని పెంచారు.

ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకానికి రూ.7,300 కోట్లు కేటాయించారు.

నేషనల్ టెలీ మెంటల్ హెల్త్ కార్యక్రమానికి రూ.65 కోట్ల నుంచి రూ.90 కోట్లకు బడ్జెట్ను పెంచారు.



నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్కు రూ.200 కోట్లు కేటాయించారు.

స్వయం ప్రతిపత్తి గల ఆరోగ్య సంస్థల బడ్జెట్ను రూ.17,250.90 కోట్ల నుంచి రూ.18,013.62 కోట్లకు పెంచారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఎయిమ్స్కు రూ.4,523 కోట్లు కేటాయించారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్కు కేటాయింపులు రూ.2,295.12 కోట్ల నుంచి రూ.2,732.13 కోట్లకు పెరిగాయి.



# బడ్జెట్పై రేవంత్ గరం గరం

- బడ్జెట్పై సీఎం రేవంత్ మండిపాటు
- తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారు
- 18సార్లు తాము మంత్రుల బృందంతో కలిసి విన్నవించినా ఫలితం శూన్యం
- తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదు
- సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. 18సార్లు తాము మంత్రుల బృందంతో కలిసి రాష్ట్ర విభజన చట్టానికి సంబంధించి సమస్యలు తీర్చాలని కేంద్ర మంత్రులను కోరినట్లు తెలిపారు. చాలా సార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర సమస్యలపై వివరించామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్పై స్పందించారు. జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ప్రధాన మంత్రి మోదీని కలిసి రాష్ట్రానికి రావల్సిన నిధులపై వివరించామన్నారు. తమ రాష్ట్రంపట్ల పెద్దన్న పాత్ర పోషించమని కోరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అనవసరమైన బేషజలకు తాముపోలేదన్నారు. బీహార్, ఆంధ్రకి తప్ప ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఏపీలో పోలవరం నిర్మాణానికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం.. తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించింది. కేంద్రంతో ఫ్రెండ్లిగా ఉండటం తమ చేతగాని తనం కాదన్నారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్టు కనిపిస్తోందన్నారు. మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రాకు మాత్రం అన్ని విధాలుగా నిధులు ఇచ్చారని తెలిపారు. అయితే దానికి తాము ఎలాంటి విమర్శలు చేయడంలేదన్నారు. అదే సందర్భంగా పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ ఇది అని విమర్శించారు. తెలంగాణకు నిధులు కేటాయింపులో పూర్తిగా విఫలం అయినందుకు కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రానికి నిధులు తేనప్పుడు 8మంది బీజేపీ ఎంపీలు ఎందుకు ఉన్నట్లు అని ప్రశ్నించారు. బడ్జెట్ను మరోసారి సవరించి తెలంగాణకు నిధులు విడుదల చేయాలన్నారు. నిధులు విడుదల చేసేంత వరకూ కాంగ్రెస్ ఎంపీలు పోరాడుతూనే ఉంటారని స్పష్టం చేశారు. దీనికి ఎంఐఎం సహకరించాలని కోరారు.

# ఇది దేశ హిత బడ్జెట్

- మోడీ విజనరీకి అద్దం పట్టేలా ఉంది
- మౌలిక రంగాలకు అత్యధిక నిధులు కేటాయింపు భేష్
- వ్యవసాయం, విద్యకు పెద్దపీట వేశాం
- 3 కోట్ల మందికి ఇండ్లు నిర్మించేలా బడ్జెట్ ప్రతిపాదనలు
- తెలంగాణ సహా దేశంలోని వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నిధుల కేటాయింపు
- బీఆర్ఎస్, కాంగ్రెస్కు చురకలంటించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సంజయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాగలికి రెండు ఎడ్ల మాదిరిగా అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ఉండేలా నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం గొప్ప బడ్జెట్ ను రూపొందించింది. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీకగా ఉంది. 2047 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ ను నెంబర్ వన్ గా చూడాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి విజనరీని సాకారం చేసే దిశగా బడ్జెట్ ను రూపకల్పన జరిగింది. బడ్జెట్ లో ఏకంగా 11 లక్షల 50 కోట్ల రూపాయలను మౌలిక రంగాల అభివృద్ధికి కేటాయించడం గొప్ప విషయం. దేశంపట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఉన్న కమిట్ మెంట్ కు నిదర్శనం.

సామాన్యుడి మొదలు.. రైతులు, మహిళలు, మధ్యతరగతి ప్రజలు పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉంది. కోటి కుటుంబాలకుపైగాట ఇంటి అవసరాలను తీర్చేలా, 4 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించేలా బడ్జెట్ లో ప్రతిపాదించడం సంతోషంగా ఉంది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1 లక్షా 50 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించడం ద్వారా రైతులపట్ల, వ్యవసాయం రంగంపట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. వ్యవసాయ పరిశోధనలకు పుట్టిల్లుగా ఉన్న తెలంగాణకు ఈసారి బాగా మేలు జరగబోతోంది. విద్యారంగానికి అత్యధిక నిధులు కేటాయించి పెద్దపీట వేయడం జరిగింది. మహిళలు, బాలికలకు లబ్ది చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్ల మేర ప్రతిపాదనలు చేయడం గొప్ప విషయం. 4 కోట్ల మందికి మేలు కలిగేలా ట్యాక్స్ శ్లాబులను రూపొందించామని తెలిపారు. తెలంగాణకు మొండి చేయి చూపారంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం. వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనం. దేశంలో తెలంగాణసహా వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించబోతోంది. శాఖల వారీగా బడ్జెట్ లో ఈ అంశంపై స్పష్టత వస్తుది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై



సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని మాత్రమే రాష్ట్ర పునర్ విభజన చట్టంలో పొందుపర్చింది ఆనాటి యూపీఏ ప్రభుత్వమైతే...దానికి వంతపాడింది కేసీఆర్ అనే విషయం వాస్తవం కాదా? దీనిపై ఏర్పాటైన నిపుణుల కమిటీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని తేల్చేన మాట వాస్తవం కాదా? కేంద్రం సహకరించినా, సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీని ఏర్పాటు చేసి తీరుతుందని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ పదేళ్లలో ఏ సాధించారో సమాధానం చెప్పాలి. తెలంగాణలో రైల్వే, రోడ్ల నిర్మాణాలతోపాటు ఇతర రంగాల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చింది. వివిధ శాఖల వారీగా బడ్జెట్ పూర్తి కేటాయింపుల తరువాత వాస్తవాలు ప్రజల ముందుంచుతాం. అబద్దాలు, దొంగ హామీలతో పబ్బం గడపాలనుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పిన సంగతిని మర్చిపోయి కేంద్రంపై విషం కక్కుడం ఆ పార్టీల దిగజారుడు తనానికి నిదర్శనం.

# నీట్ మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు

## ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమే : సుప్రీంకోర్టు



ఢిల్లీ: నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సీజేఐ ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. నీట్ మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఝార్ఖండ్లోని హజారీబాగ్, బిహార్లోని పట్నాలోని కేంద్రాల్లో నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకైందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదావు 155 మంది లబ్ధిపొందినట్లు తెలుస్తోంది. ఈ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలి. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధరణకు రావడం ప్రస్తుత దశలో కష్టం. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారు. వారిలో అనేకమంది వందల కి.మీల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదావు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫిజిక్స్ వాలా విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండేతో పాటు మరి కొందరు దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది.

# మైనర్లకూ పెన్షన్ పథకం

## బడ్జెట్లో ఎన్పిఎస్-వాత్సల్య



న్యూఢిల్లీ: తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చిన్నప్పటినుంచి పింఛను పథకంలో పెట్టుబడులు పెట్టుకునేందుకు వీలుగా బడ్జెట్లో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. ఈమేరకు కొత్త పింఛను విధానంలో మార్పులు చేసింది. పెన్షన్ పథకంలో మైనర్లనూ చేర్చేలా ఎన్పీఎస్-వాత్సల్యను ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఈ పథకంతో మైనర్ల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు పిల్లల పేర్లపైనా పెట్టుబడులు పెట్టొచ్చని నిర్మలమ్మ తెలిపారు. వారు మేజర్ అయిన తర్వాత వారి ఖాతా ఆటోమేటిక్గా సాధారణ ఎన్పీఎస్ అకౌంట్గా మారుతుందని పేర్కొన్నారు. దీని సాయంతో ప్లాన్ పూర్తయిన తర్వాత స్థిర ఆదాయం లభిస్తుందని తెలిపారు.

కంపెనీలు చేసే జమ చేసే మొత్తంపై..

ఇక, ఈ బడ్జెట్లో ఉద్యోగుల సామాజిక భద్రతా ప్రయోజనాలను మెరుగుపర్చేలా ఎన్పీఎస్ను మరింత ఆకర్షణీయంగా మార్చారు. ప్రైవేటు కంపెనీలు తమ ఉద్యోగి ఎన్పీఎస్ ఖాతాలో నిధులు జమ చేస్తున్నట్లయితే ఆ సంస్థలు పన్ను రాయితీ పొందేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యాజమాన్యాలు తమ ఉద్యోగుల ఎన్పీఎస్కు తమ వాటాగా చెల్లించే మొత్తం (మూలవేతనం+డీఏ)పై 10శాతం వరకు పన్ను మినహాయింపు వర్తిస్తోంది. తాజా బడ్జెట్లో దీన్ని 14శాతానికి పెంచారు.

కొత్త పన్ను విధానం ఎంచుకున్న వారికీ..

కొత్త పన్ను విధానం ఎంచుకున్న ఉద్యోగులు కూడా తమ ఎన్పీఎస్ వాటాలపై పన్ను మినహాయింపు పొందొచ్చని నిర్మలమ్మ ప్రకటించారు. ప్రైవేటురంగంలో పనిచేసే ఉద్యోగులు లేదా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే వారు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటే.. వారు తమ ఎన్పీఎస్ వాటాపై 14 శాతం వరకు పన్ను రాయితీని పొందొచ్చని తెలిపారు. ఈసందర్భంగా ఎన్పీఎస్పై ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళన అంశాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి త్వరలోనే కొత్త ప్రకటన చేయనున్నట్లు తెలిపారు.

# ఎడ్యుకేషన్పై ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డే స్కూల్ కాకుండా సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ప్రకటించారు. ఇప్పుడున్న ప్రభుత్వ విద్యకంటే నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వివరించారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ... ఒక్కో పాఠశాల కోసం రూ.80 నుంచి రూ. 100 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఒక్రేజ్, బిర్లా ఓపెన్ స్కూల్స్ టైప్ ప్రభుత్వ పాఠశాలలు రాబోతున్నాయని చెప్పారు. ప్రతీ మండలానికి రెండు లేదా మూడు పాఠశాలలు తొలుత రాబోతున్నాయని అన్నారు. రుణమాఫీపై ప్రతిపక్షాలు హైదరాబాద్లో కూర్చొని మాట్లాడొద్దని హితవు పలికారు. రుణమాఫీపై ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్మితా సబర్వాల్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. బీఏసీలో బీఆర్ఎస్ నేతలు పేర్లు మార్చుకున్నారని.. అందుకే ఆ సమావేశం ఆలస్యమైందని చెప్పారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రతీ అంశంలో ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ఆచరణతో

# ముందుకు పోతున్నాం : మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడంలో కేం తెలిపారు. రాజకీయ కోణంలో రాష్ట్రానికి అన్యాయం చేయొద్దని కోరారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చకు ప్రభుత్వం వెనక్కిపోదని స్పష్టం చేశారు. జూలై 31తేదీ లోగా బడ్జెట్కు సంబంధించి అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు పెట్టాలని నిర్ణయించినట్లు.. ఆ లోపు బిల్లును పెట్టకుంటే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం స్పీకర్ని కోరిందని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజులు జరపాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావుకి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ అన్నీ తెలుసునని అన్నారు. తిమ్మిని బమ్మిని చేయాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సమయం ఉన్నా 8 రోజుల కన్నా ఎక్కువ రోజులు అసెంబ్లీని జరపలేదని చెప్పారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించదని స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ఆచరణతో ముందుకు పోతున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్దే తుది నిర్ణయమని చెప్పారు. ప్రతిపక్షాలు ఇచ్చిన అంశాలపై స్పీకర్ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

లా అండ్ ఆర్డర్ , రుణమాఫీ, స్థానిక సంస్థలపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్కు లేదని చెప్పారు. రైతు సమస్యలంటూ బీజేపీ మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. తెలంగాణ అవసరాల దృష్ట్యా ఎక్కువ నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. తెలంగాణకు చట్ట ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించటంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. నిధుల విషయంలో కేంద్రంపై పోరాటం చేస్తామని అన్నారు.

విభజన చట్టానికి సంబంధించి ఏపీకి ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణకు కూడా ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధుల విషయంలో కేంద్రంపై బీజేపీ నేతలు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రతిపక్షం అడిగిన ప్రతి అంశంపై చర్చిస్తామని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీని సీఎంచ రేవంతడ్డి కలిస్తే బీజేపీకి దగ్గర అయినట్టు కాదని తేల్చిచెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసినట్టు బీజేపీ, కాంగ్రెస్ కలవదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## టీడీపీ కార్యాలయంపై దాడి కేసు - వైఎస్సార్సీపీ నేతల బెయిల్ పిటిషన్ వాయిదా

అమరావతి బ్యూరో ప్రతినిధి ... తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన వైఎస్సార్సీపీ నేతల ముందస్తు బెయిల్ పిటిషన్పై విచారణ జరిపిన హైకోర్టు ఆగస్టు 2కు వాయిదా వేసింది. వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, తలశిల రఘురాం, నేతలు దేవినేని అవినాష్, నందిగామ సురేష్ ముందస్తు బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేశారు. అదే విధంగా టీడీపీ కార్యాలయ దాడి కేసులో వైఎస్సార్సీపీ నేతలు సజ్జల, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్లపై కూడా న్యాయస్థానం విచారణ జరిపింది. దాడి కేసులో ఇప్పటివరకు వీరిద్దరినీ నిందితులుగా చేర్చలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. నిందితులుగా చేర్చితే ఐదు రోజుల ముందే సమాచారం ఇస్తామని ప్రభుత్వం న్యాయస్థానంకు వివరించింది. వీరిద్దరి పిటిషన్లను హైకోర్టు డిస్పోజ్ చేసింది.

## టీటీడీ లెటర్స్‌పై మండలిలో ఆసక్తికర చర్చ

● ఎమ్మెల్సీలను ఎమ్మెల్యేల మాదిరి సమానంగా చూడాలని విజ్ఞప్తి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: టీటీడీ లెటర్స్పై మండలిలో ఆసక్తికర చర్చ జరిగింది. ఎమ్మెల్సీలను ఎమ్మెల్యేల మాదిరి సమానంగా చూడాలని ఎమ్మెల్సీలు లక్ష్మణ రావు, రవీంద్ర, వేంకటేశ్వర రావు కోరారు. ఇప్పటి వరకు నాలుగు రోజులు లెటర్కు 6 మందికి దర్శనం అనుమతి ఇచ్చారని ఎమ్మెల్సీలు పేర్కొన్నారు. వారంలో ఆరు రోజులకు లెటర్కు 10 మందికి దర్శనానికి అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్సీలు కోరారు. ఎమ్మెల్యేలతో సమానంగా తమకు టీటీడీ అధికారులు గౌరవం ఇవ్వాలని ఎమ్మెల్సీలు కోరారు. ఇది పెద్దల సభ అని ఎమ్మెల్యేల కంటే ఎక్కువ అడగాలని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు అన్నారు. టీటీడీ లెటర్స్ విషయంలో తాను కూడా ఇబ్బంది పడినట్టు సభలో మంత్రి ఆనం చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో చివరి ఏడాది తన లెటర్కు అనుమతి ఇవ్వని అనుభవం తనకు ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు. టీటీడీ లెటర్లపై సభ్యుల లేవనెత్తిన అంశంపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని మంత్రి సమాధానం చెప్పారు. అంతకుముందు టీటీడీలో అక్రమాలపై మండలిలో చర్చ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమాధానం ఇచ్చారు. టీటీడీలో అక్రమాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విచారణకు ఆదేశించామన్నారు. ప్రాథమిక నివేదిక వచ్చిందని.. ప్రస్తుతం విచారణ జరుగుతోందని వెల్లడించారు. పూర్తి స్థాయి నివేదిక తర్వాత అధికారులు, అనధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

## ప్రతి రెండు, మూడునెలలకు కుప్పం వస్తా



● మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా ● ఏ సమస్య ఉన్నా పరిష్కారానికి సత్వర చర్యలు ● అధికారం శాశ్వతం కాదు మీ ప్రేమాభిమానాలు శాశ్వతం ● కమ్మగుట్టపల్లి మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి వ్యాఖ్య

కుప్పం, కమ్మగుట్టపల్లి: అధికారం శాశ్వతం కాదు..అధికారం ఉందని, మీరు చంద్రబాబుకు ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించారని ఇక్కడకు నేను రాలేదు. మా కుటుంబంపై మీరు 40ఏళ్లుగా చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ప్రతిఫలంగా మీకు ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో నేను మీ ముందుకు వచ్చాను అని కుప్పం నియోజకవర్గం, కమ్మగుట్టపల్లి గ్రామ మహిళలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా గుడిపల్లి మండలం, కమ్మగుట్టపల్లి గ్రామ మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు, ఓటరుకు భువనేశ్వరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ...వై నాట్ 175 అన్నవాళ్లకు రాష్ట్ర ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అరాచకాలు, దౌర్జన్యాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలనుకున్న వారికి ప్రజలు మౌనంగా ఓటుతో సమాధానం చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ఎప్పటికీ సత్యం, ధర్మం, నిజాయితీ, నిజమే గెలుస్తుందని రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో రుజువు చేశారు. కుప్పం ప్రజలు తమపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, ఎంత వేధించినా, ఎంత భయపెట్టినా ఎవరికీ తలొగ్గకుండా ధైర్యంగా నిలబడి టీడీపీ జెండాను ఎగరేశారు. చంద్రబాబును 53రోజులు జైల్లో నిర్బంధించినప్పుడు కుప్పం మహిళలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు చంద్రబాబుకు అండగా నిలబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు చూపించిన చొరవ నాలో కదలిక తీసుకొచ్చింది. ఆ ధైర్యంతోనే నేను నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించాను. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాను. ఆ పర్యటనలో చంద్రబాబుపై మహిళలకు ఉన్న అభిమానం, ఆప్యాయత తెలుసుకున్నాను. నేను నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా కుప్పం వచ్చినప్పుడు ఇక్కడి మహిళలు నన్ను ఓ ఆడపడుచులా ఆదరించారు. ఆ సమయంలో వాళ్లు చూపించిన ప్రేమాభిమానాలే నన్ను మరోసారి ఇక్కడికి తీసుకొచ్చాయి. చంద్రబాబుతో పనిలేకుండా ప్రతి రెండు, మూడు నెలలకు నేను కుప్పం వస్తాను. కుప్పం ప్రజలకు ఉన్న సమస్యలు తెలుసుకుంటాను. వాళ్లకు నేను చేయగలిగిన సాయం చేస్తాను.

ఎన్నికల ప్రచారం సమయంలో నేను చెప్పిన విధంగా కుప్పం నియోజకవర్గానికి 3 పెద్ద పరిశ్రమలు తెచ్చి, ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చంద్రబాబును ఒప్పిస్తాను. చంద్రబాబు కూడా ఎన్నికల సమయంలో కుప్పం నియోజకవర్గానికి ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టో అమలుకు కట్టుబడి ఉన్నారు. ఇచ్చిన హామీలకు మించి కుప్పం ప్రజలకు మేలు చేస్తారు. నారా లోకేష్ కుప్పం గడ్డ మీద నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన ధైర్యం, చూపిన అభిమానంతో లోకేష్ తన పాదయాత్రను ఎన్ని అవాంతరాలు ఎదురైనా నిలబడి, పోరాడి విజయవంతంగా పూర్తిచేశారు.

కుప్పంలో అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. నావంతు నేను కూడా కుప్పం ప్రజలకు చేతనైన సహాయ,సహకారాలు అందిస్తాను. కుప్పం ప్రజలకు నేను, నా కుటుంబం అన్ని వేళలా అందుబాటులో ఉంటామని మాట ఇస్తున్నాను..అని భువనేశ్వరి అన్నారు.

## ఫలించిన బాబు వ్యూహం

● విమర్శలెన్ని వచ్చినా వెనక్కి తగ్గని వైనం ● బడ్జెట్ ముందు చేసిన ఢిల్లీ పర్యటనలు కలసివచ్చాయి ● మిత్రధర్మం పాటించిన జనసేన - బిజేపిలు ● మునుపెన్నడూ లేనట్టు ఏపికి నిధుల వరద ● కూటమి నేతలపై సర్వత్రా అభినందన జల్లు



అమరావతి బ్యూరో ప్రతినిధి... ఎన్డీయే 3.0 కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యంగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో కేంద్ర బడ్జెట్లో అధిక ప్రాధాన్యం దక్కిందనే చెప్పాలి. పార్లమెంటులో తాజాగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్లో వరాల జల్లు కురిపించడం వెనుక చంద్రబాబు గతంలో చేసిన ప్రయత్నాలు ఫలించినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఏపీలో వివిధ సందర్భాలపై ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించమేకాదు విభజన తర్వాత ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రానికి ఆర్థిక సాయం ప్రకటించి చేయూత అందించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే జరిగేలా చూస్తామని చెప్పడం చూస్తుంటే కచ్చితంగా బాబు శ్రమ చాలా ఉందని చెప్పక తప్పదు. దీంతో పాటు ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయిస్తామన్న కేంద్ర ప్రకటన మరింత ఊరట కలిగించేదే. అలాగే, విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి సహకారం హైదరాబాద్ – బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు చేసిన ప్రకటనతో పాటు కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయింపులు తో పాటు విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్లోని నోడ్లకు ప్రత్యేక సాయం వెనుక చంద్రబాబు శ్రమ ఉందని చెప్పక తప్పదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు ఆయన రాష్ట్ర ప్రజల తరవున ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ ధర్నాని నీరుగార్చిన కేంద్ర బడ్జెట్



● కార్యకర్తల్లో నిరుత్సాహం ● వికటించిన జగన్ ప్లాన్ ● బాబు వ్యూహమా? మోడీ మంత్రాంగమా ● సర్వత్రా చర్చ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తలపెట్టిన ధర్నాని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నీరుగార్చింది. బుధవారం ఢిల్లీలో ధర్నాని భారీ ఎత్తున చేపట్టేందుకు జగన్ ఏర్పాట్లు చేసుకున్నారు. రెండు సభల్లోని సభ్యులు, పార్లమెంట్, రాజ్యసభ సభ్యులు బుధవారం గన్నవరం విమానాశ్రయం నుంచి బయలు దేరి ఢిల్లీ వెళ్లారు. కొందరు సభ్యులు ఒక రోజు ముందుగానే అక్కడికి వెళ్లి ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని, రాజకీయ హత్యలు, దాడులు పెరిగిపోయాయంటూ సోమవారం నాటి అసెంబ్లీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, వైసీపీ శాసన సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తున్నారని విధుల్లో ఉన్న పోలీసులు చెబితే వారిపైనా విరుచుకు పడిపోయారు. మొత్తానికి ఆ కార్యక్రమం విజయవంతం చేశామని, ఇక ఢిల్లీలో గట్టిగా చేయాలనే నిర్ణయానికి వచ్చారు. రెట్టించిన ఉత్సాహంతో మిగిలిన రాజకీయ పార్టీలతో కలిసి ధర్నా చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో వారంతా హతాశులయ్యారు.

రాష్ట్రంలోని ప్రాజెక్టులకు నిధులను పెద్ద ఎత్తున కేటాయించడంతో ప్రజల నుంచి హర్షామోదాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సమయంలో ఢిల్లీలో మనం ధర్నా చేసినా పెద్దగా ప్రయోజనం ఉండదనే అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వచ్చేశారు. అంతేకాకుండా ఏపీకి అధికంగా నిధులిస్తే ఆ ప్రభుత్వంతో జత కట్టిన బీజేపీకి వ్యతిరేకంగా వెళితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే భయం కూడా వీరిలో లేకపోలేదు. నిర్మలమ్మ ప్రకటన వైసీపికి షాక్ కు గురిచేసిందనే చెప్పాలి. కేంద్ర బడ్జెట్ లో ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక సహాయం చేయనున్నట్లు ప్రకటించటం, ఏపీలో ప్రభుత్వ పాలన సక్సెస్ చేసేందుకు కేంద్రం తమ మద్దతు ఉంటుందని ప్రకటించడం జగన్ కు అసలు జీర్ణం కాని విషయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందని పేర్కొంటూ ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయలను ప్రకటించటంతో పాటు అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఇదింతా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యూహమా? లేక ప్రధాన మంత్రాంగమా అనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో వినపడుతోంది.

జగన్ ధర్నా విషయాన్ని అసలు సీరియస్ గా తీసుకోవద్దని, కేవలం అసెంబ్లీ సమావేశాలు ఎగగొట్టడానికి ఒక ప్లాన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసిపారేశారు. అదే విషయాన్ని టీడీపీ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులకు వివరించారు. అయితే అప్పుడా సమయంలో టీడీపీ సభ్యులు ఆశ్చర్యపోయారు. దేశ రాజధానిలో ధర్నా అంటే బాబు అంత తేలిగ్గా ఎలా తీసుకుంటారని ఆ పార్టీ నేతలు చర్చించుకున్నారు. అయితే ఆయనే చూసుకుంటాడులే ..ఆయనకు తెలుసని కొందరు టీడీపీ సభ్యులు సర్ది చెప్పుకున్నారు. మొత్తానికి నిర్మలమ్మ బడ్జెట్ జగన్ ధర్నాపై నీళ్లు చల్లిందనే అభిప్రాయం కూడా వినపడుతోంది.

### ప్రధాన విపక్ష హెూదా కోసం
## కోర్టుకు జగన్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో తాజా సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత 11 సీట్లకే పరిమితమైన వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ రాష్ట్ర అసెంబ్లీలో ప్రధాన విపక్షంగా గుర్తింపు కోసం పోరాటం చేస్తోంది. అయితే ప్రభుత్వం మాత్రం నిబంధనల ప్రకారం శాసనసభలో 10 శాతం సీట్లు సాధిస్తేనే ప్రధాన విపక్ష హోదా ఇస్తామంటోంది. దీనిపై ఇప్పటికే వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పీకర్ కు లేఖ రాసినా స్పందన లేకపోవడంతో మంగళవారం హైకోర్టును ఆశ్రయించారు. దినిపైనే కూడా చర్చ జరుగుతోంది.

### అమరావతి అభివృద్ధికి
## కేంద్రం పెద్దపేట

● 15 వేల కోట్లు కేటాయింపు శుభప్రదం ● అసెంబ్లీలో ప్రస్తావించిన విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మన రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్లు కేటాయింపు శుభప్రదమని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు.మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తన ప్రసంగంలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక అభినందనలను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంగళవారం శుభదినమన్నారు. రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి అమరావతి అభివృద్ధి 15 వేల కోట్ల రూపాయలను అందించడం చాలా సంతోషంగా ఉందని సుజనా చౌదరి పేర్కొన్నారు.

### రాజధాని గ్రామాల్లో
## అభివృద్ధి పనులు

### మంత్రి నారాయణ సమీక్ష

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాజధానిలోని పలు గ్రామాల్లో సిటిస్() ఛాలెంజ్ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న పనులను మంత్రి నారాయణ సమీక్ష జరిపారు. ఆయా పనుల ఆయా పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. వచ్చే నెలాఖరులోపు అన్ని నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీచేశారు. మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లోని 24 గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెరగాలన్నారు. ప్రాజెక్ట్ లో భాగంగా 14 ప్రభుత్వ పాఠశాలలు నిర్మాణం,,17 అధునాతన అంగన్వాడీ సెంటర్లు నిర్మాణం,16 ఈ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లు, ఒక బహుళ అత్యాధునిక పర్యావరణ శ్మశాన వాటిక నిర్మాణం పనులు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ పనులన్నీ ఎంతో నాణ్యతతో కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు.

### నరసాపురం ఎంపీడీఓ కుటుంబానికి
## న్యాయం చేస్తాము

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నరసాపురం ఎంపీడీఓ ఎమ్. వెంకట రమణారావు మృతదేహం లభ్యమైంది అనే సమాచారం నిర్ధారణ అయింది. ఆయన మరణం దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ ఆవేదన వ్యక్తం చేశారు. బలవన్మరణానికి పాల్పడే పరిస్థితి తీసుకువచ్చిన వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఇప్పటికే పి.ఆర్. అండ్ ఆర్.డి. అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. వెంకట రమణారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని, ఆ కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని వెల్లడించారు.

## ఏడుగురు విప్‌లను
### అధికారికంగా ప్రకటించే అవకాశం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏడుగురు విప్ లను బుధవారం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే జనసేన పార్టీ తరవున ఒక బీసీ, బీజేపీ నుంచి విష్ణు కుమార్ రాజు, తెలుగుదేశం పార్టీ నుంచి కమ్మ సామాజిక వర్గం నుంచి ఇద్దరికీ, ఒక బీసీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఒకరికి అవకాశం ఉంది.అలాగే చీఫ్ విప్ ప్రకటన కూడా రేపు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. చీఫ్ విప్ రేసులో ఉమ్మడి కర్నూల్ జిల్లా నుంచి బీటీ నాయుడు, ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ధూళిపాళ్ల నరేంద్ర, జీవీ ఆంజనేయులుఉన్నారు. ఈ ముగ్గురిలో ఒకరిని చీఫ్ విప్ గా ప్రకటన చేసే అవకాశం ఉంది.

## లడ్డూ నాణ్యత లేని మాట వాస్తవమే

### టీటీడీ ఈవో శ్యామలా రావు సంచలన వ్యాఖ్యలు

తిరుమల : రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో అన్ని వ్యవస్థలను ప్రక్షాళన చేసే పనిలో అధికార పక్షం నిమగ్నమైంది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోను మార్చిన ప్రభుత్వం.. భక్తులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టింది. ఉచిత దర్శనాల నుంచి అన్న ప్రసాదాల వరకు మార్పులు చేసేందుకు టీటీడీ సమాయత్తమవుతోంది. ముఖ్యంగా లడ్డూలో నాణ్యత లేకపోవడం పట్ల భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రంగంలోకి దిగిన టీటీడీ ఈవో శ్యామలా రావు క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారానికి చర్యలు చెపట్టారు. ఇవాళ ఆయన తిరుమలలో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో నాణ్యత లేని మాట వాస్తవమేనని అన్నారు. ఈ విషయంలో హై లెవెల్ కమిటీని ఈనెల 2న ఏర్పాటు చేశామని తెలిపారు. వెంటనే లడ్డూ నాణ్యతలో మార్పులు వచ్చేలా నాణ్యమైన నెయ్యి కొనుగోలు చేసేందుకు విధివిధానాలు ఖరారు చేస్తామని అన్నారు. అదేవిధంగా లడ్డూ తయారీకి వచ్చిన నెయ్యిని పరీక్షించేందుకు తిరుమలలోనే ల్యాబ్ ఏర్పాటు చేస్తామని ఈవో శ్యామలా రావు స్పష్టం చేశారు.

### మదనపల్లెలో ఫైల్స్ దహనం కేసులో పోలీసుల అదుపులో పెద్దిరెడ్డి అనుచరుడు

● కేసు విచారణను వేగవంతం చేసిన పోలీసులు

మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దహనం కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. కుట్ర కోణంపై ఇప్పటికే నిర్ధరణకు వచ్చిన పోలీసులు.. మాజీ మంత్రి పెద్దిరెడ్డి ప్రధాన అనుచరుడు, వైకాపా నేత మాధవ్రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరగడానికి 10 రోజుల ముందు నుంచి క్రమం తప్పకుండా మాధవరెడ్డి.. సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్టు గుర్తించారు. ఫైల్స్ దహనం కేసులో అతని హస్తం ఉందని నిర్ధరించుకున్న పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పదిరోజుల పాటు వరుసగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఎందుకు వచ్చారు? ఏయే దస్త్రాలకు సంబంధించి ఎవరెవరిని కలిశారనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం.. కుట్ర కారణంగా జరిగినట్లు అన్పిస్తోందని డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సోమవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. పోలీసు అధికారులతో రెండు గంటల పాటు చర్చించారు. ప్రాథమిక విచారణ నివేదికను పరిశీలించాక డీజీపీ మీడియాతో మాట్లాడారు. ఆదివారం రాత్రి 11.30 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. అన్ని కోణాల్లో పరిశీలించాక అది యాక్సిడెంట్ కాదు, ఇన్సిడెంట్గా భావిస్తున్నాం. 22ఏ భూముల దస్త్రాలతో పాటు పలు కీలక పత్రాలున్న గదిలోనే అగ్ని ప్రమాదం జరిగింది. ఇది అనుమానాలకు తావిస్తోందని వివరించారు. ఘటన సమాచారం ఆర్డీవో హరిప్రసాద్కు తెలిసినా కలెక్టర్కు, ఎస్పీకి సమాచారమివ్వలేదు. ఘటన గురించి తెలుసుకున్న సీఐ కూడా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

## ఓటర్లందరికీ పాదాభివందనం

● వికసిత్ ఏపీ లక్ష్యంగా పనిచేస్తాం ● ఆర్థిక సమస్యల కారణంగా బడ్జెట్ పెట్టలేక పోయాం ● గవర్నర్ ప్రసంగానికి నేడు ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రసంగం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అర్ధరాత్రి 12 గంటల వరకూ ఓపికగా క్యూ లైన్లలో నిలబడి ఓటేసిన ఓటర్లందరికీ పాదాభివందనం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కూటమి ప్రభుత్వం మేలు చేయగలదనే నమ్మకంతో ప్రజలు మద్దతు పలికారని ఆయన చెప్పారు. వీరి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు 2047 వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తాను జైల్లో ఉన్నప్పుడు తనను కలిసేందుకు వచ్చిన పవన్.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలొద్దనే మద్దతు ఇస్తున్నట్లు చెప్పిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఎలాంటి కండీషన్ లేకుండా పవన్ తమకు మద్దతిచ్చారని మరోసారి చెప్పారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఏపీ ప్రజల్లో చైతన్యం వచ్చిందనేందుకు నిదర్శనమన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి 57 శాతం ఓట్లు పడ్డాయని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఫలితం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఇది మార్పుకు సంకేతమన్నారు. ఏపీ అసెంబ్లీలో నిన్న గవర్నర్ ప్రసంగానికి నేడు ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టింది ప్రభుత్వం. దీనిపై అసెంబ్లీలో జ్రిగిన త్రో్ఫి చంద్రబాబు ప్రసంగించారు. ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

రెండు నెలలు సమయం తీసుకుని బడ్జెట్ పెట్టాలనుకున్నామని అన్నారు. వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తోందని తెలిపారు. విజన్ 2020 తయారుచేశాక అభివృద్ధి మొదలైందని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో అరాచకాలు చేసిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. అమాయక ప్రజల మెడపై కత్తులు పెట్టి.. భూములను, ఆస్తుల్ని రాయించుకున్నారని విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలకు రక్షణలేకుండా చేశారని దుయ్యబట్టారు. అంతకుముందు టీడీపీ హయాంలో పల్లెల్లో చదువుకుని ఐటీ దిగ్గజాలుగా ఎదిగినవారున్నారని గుర్తు చేశారు. నాడు మద్రాసుతో విడిపోయి.. హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్న చంద్రబాబు ఇప్పుడు పదేళ్లుగా రాష్ట్రానికి రాజధాని లేని దుస్థితి ఏర్పడిందన్నారు. రాజధాని లేని రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ హయాంలో ఐటీ రంగానికి చాలా ప్రాధాన్యమిచ్చామని, వైసీపీ హయాంలో అది కరువైందన్నారు. పోలవరాన్ని పూర్తి చేసేందుకు కావలసిన నిధులను ఇస్తామని కేంద్రం చెప్పడంపై హర్షం వ్యక్తం చేశారు. సమిష్టిగా కృషిచేస్తే ఏపీని అభివృద్ధి చేయడం కష్టం కాదన్నారు. వైసీపీ తీరుతో ఏపీ అభివృద్ధి ఆగిపోయిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసి.. తీరని నష్టం చేశారన్నారు. ఏపీ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, అభివృద్ధి కుంటుపడేలా చేశారన్నారు. ఇసుక, మద్యం, మైనింగ్ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీ చేశారని దుయ్యబట్టారు. ఒక్క మైనింగ్ లోనే రూ.20 వేల కోట్లను దోచుకున్నారని, అక్రమంగా సంపాదించిన సొమ్మునంతా ఎన్నికల్లో ఖర్చు చేశారని తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు అయిందని.. నేటికి రాజధాని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తెలుగు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదేళ్లు మూడు రాజధానులంటూ గత వైసీపీ ప్రభుత్వం నెట్టుకొచ్చిందన్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ తెలుగు జాతి గౌరవం పెంచారన్నారు. తెలుగు జాతి అంటే గతంలో మద్రాస్ అనే వారని.. కానీ తెలుగు వారంటే ఆంధ్రప్రదేశ్ అనేలా చేసిన ఘనత మాత్రం ఎన్టీఆర్‌దేనని ఈ సందర్భంగా చంద్రబాబు స్పష్టం చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పటాయిందని తెలిపారు. వికసిత భారత్ వైపు భారత్ అడుగులు వేస్తుందన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే తొలి స్థానం లేదా రెండో స్థానంలో ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

### గవర్నర్‌ను కలిసిన
## సుజనా చౌదరి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది: రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తి సహకారం అందిస్తూ ప్రజా ప్రభుత్వం కు సహకరిస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు.

మంగళవారం రాజ్ భవన్ లో ఎమ్మెల్యే సుజనా చౌదరి గవర్నర్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుజనా చౌదరి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం గవర్నర్ పూర్తి సహకారాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాడు-నేడు పనులపై విచారణ అవశ్యం

● అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు మేజర్ న్యూస్ :గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన నాడు నేడు పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని, యువ నేత మంత్రి నారా లోకేష్ విద్యా శాఖను ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పథకాన్ని ప్రచారార్భటానికి వాడుకున్నారని ధ్వజమెత్తారు. పేదల కోసం ఈ ప్రాజెక్టును రూపొందించామని గొప్పలు చెప్పారని మండిపడ్డారు. వాస్తవానికి ఈ పథకానికి 2014 -2019 మధ్య ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు అన్ని వసతులతో కూడిన పాఠశాలలో చదువుకోవాలని ముఖ్యంగా పేద బడుగు బలహీన ముస్లిం మైనారిటీల పిల్లలు చదువుకునే పాఠశాలల్లో అన్ని వసతులు ఉండాలని (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 4800 కోట్ల రూపాయలతో వెచ్చించి అన్ని పాఠశాలల్లో పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఇందుకోసం పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అధికారులను భాగస్వామ్యం చేసి పనులు చేసేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో పనులు జరుగుతున్న సమయంలో 2019లో ప్రభుత్వం మారింది. తర్వాత ఆ సభలో జగన్మోహన్ రెడ్డి చాలా ప్రగల్భాలు పలికారు, మూడేళ్లలో రాష్ట్రంలో ఉన్న పాఠశాలల పరిస్థితులు మారుస్తామని చెప్పి ఈ పథకాన్ని నాడు నేడు అని పేరు పెట్టి ఆదాయ వనరుగా మార్చుకున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు అందవలసిన వస్తువుల్లో కూడా కక్కుర్తి పడి సెంట్రల్ ప్రొక్యూర్ మెంట్ సిస్టమ్ ద్వారా అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు.

## స్పష్టత లేని బడ్జెట్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో స్పష్టత లేదని రాష్ట్ర పీసీసీ అధినేత్రి షర్మిల అన్నారు. ఇది బడ్జెట్ కాదని, ఎన్నికల మ్యానిఫెస్టో అని తేల్చేశారు. ఏది పడితే అది చెప్పొచ్చని, ఏదైనా హామీ ఇవ్వొచ్చని సెటైర్లు వేశారు. బడ్జెట్ అంటే అంకెలు ఉండాలి, కాలపరిమితి ఉండాలని కానీ ఇది మ్యానిఫెస్టో అన్నారు. చంద్రబాబు లక్ష కోట్లు కావాలని అడిగారని, ఏపి కి దాదావు 12 లక్షల కోట్లు కావాల్సి ఉందని షర్మిల తెలిపారు. కానీ బాబు అడిగింది కేవలం 1 లక్ష కోట్లు మాత్రమే అన్నారు. 5 ఏళ్లకు 5 లక్షల కోట్లు ఎలా సరిపోతాయో తెలియదన్నారు. ఇవాళ బడ్జెట్ లో కేవలం రాజధానికి నిధులు ఇస్తామని చెప్పారని, పోలవరం మీద ఎన్నో కబుర్లు చెప్పారని షర్మిల ఆక్షేపించారు. లైఫ్ లైన్ అన్నారు.. ఫుడ్ సేఫ్టీ అన్నారు, ఇంత లైఫ్ లైన్ అయితే పోలవరానికి ఎన్ని నిధులు ఇచ్చారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు కాస్ట్ ఎంతో తెలియదని, 12 వేల కోట్లు రీహాబిలిటేషన్ కి కావాలని షర్మిల గుర్తుచేశారు.

ముఖ్యమైన ప్రాజెక్టు అయితే నిధులు ఎంత ఇస్తారు అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓర్వకల్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ కి ఎంత నిధులు ఇస్తారని అడిగారు. హామీలు ఇస్తే సరిపోతుందా ? 500 కోట్లు ఇస్తారా ? 5 వేల కోట్లు ఇస్తారా ? బడ్జెట్ అంటే అంకెలకు సంబంధించిన విషయం అంటూ షర్మిల విమర్శలు గుప్పించారు.

కానీ ఈ బడ్జెట్ లో కబుర్లు మాత్రమే చెప్పారన్నారు. వెనకబడిన ప్రాంతాలకు గ్రాంట్స్ అన్నారని, ఎప్పుడు ? ఎంత అనేది క్లారిటీ లేదన్నారు. కనీసం బాబుకి అయినా క్లారిటీ ఉందా ? అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా బీజేపీ మ్యానిఫెస్టో, అసలు మానేసి కొసరు అన్నట్లు ఉందన్నారు.



# ఐపీఎల్‌కు రాహుల్ రీ ఎంట్రీ

ముంబయి: టీమ్ఇండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ను కోల్కతా నైట్రైడర్స్కు మెంటార్గా నియమిస్తుందని ప్రచారం జరిగింది. అయితే, తాజాగా మరో వార్త బయటికొచ్చింది. టీ20 ప్రపంచ కప్తో టీమ్ఇండియా ప్రధాన కోచ్గా పదవీకాలం పూర్తిచేసుకున్న రాహుల్ ద్రవిడ్ మళ్లీ ఐపీఎల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడని వార్తలొస్తున్నాయి. అనేక ఫ్రాంఛైజీలు అతడిని మెంటార్గా లేదా కోచ్గా తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. గత సీజన్లో కోల్కతా నైట్రైడర్స్ కు మెంటార్గా వ్యవహరించిన గౌతమ్ గంభీర్ టీమ్ఇండియా కోచ్గా నియమితుడయ్యాడు. దీంతో కేకేఆర్ ఫ్రాంఛైజీలో మెంటార్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో కేకేఆర్ ద్రవిడ్ను మెంటార్గా నియమిస్తుందని ప్రచారం జరిగింది. అయితే, తాజాగా మరో వార్త బయటికొచ్చింది. రాజస్థాన్ రాయల్స్తో ద్రవిడ్ చర్చలు

### కేకేఆర్‌కు కాదు.. ఆ ఫ్రాంఛైజీ హెడ్ కోచ్‌గా ద్రవిడ్?

జరువుతున్నట్లు సమాచారం. అతడిని హెడ్కోచ్గా నియమించాలని సదరు ఫ్రాంఛైజీ భావిస్తోందట. రాజస్థాన్ రాయల్స్, రాహుల్ ద్రవిడ్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే దీనిపై ప్రకటన చేసే అవకాశముంది అని ఫ్రాంఛైజీ వర్గాలు తెలిపాయి. ద్రవిడ్కు రాజస్థాన్ ఫ్రాంఛైజీతో అనుబంధముంది. ఆ జట్టుకు కెప్టెన్గానూ వ్యవహరించాడు. ఐపీఎల్కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఆర్ఆర్కు మెంటార్గా పనిచేశాడు. ద్రవిడ్ను హెడ్కోచ్గా తీసుకుంటే 2021 నుంచి రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్గా ఉన్న శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కరను ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్గా కొనసాగించే అవకాశముంది.

# ఖేలో ఇండియాకు అత్యధిక నిధులు

### రూ.3,442 కోట్లు కేటాయింపు







ఢిల్లీ: 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో క్రీడా రంగానికి రూ.3,442.32 కోట్లు కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే ఈ బడ్జెట్లో క్రీడలకు 45.36 కోట్లు మాత్రమే అదనంగా కేటాయించారు. గ్రామీణస్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేలో ఇండియాకు అత్యధికంగా రూ.900 కోట్లు కేటాయించారు.
నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్లకు రూ.340 కోట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు రూ.822.60 కోట్లు కేటాయించారు. నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా)కు రూ.22.30 కోట్లు, నేషనల్ డోప్ టెస్టింగ్ ల్యాబొరేటరీ (ఎన్డిటిఎల్)కు రూ.22 కోట్లు కేటాయించారు.

## సంజును వన్డేలకు
# ఎంపిక చేయలేదంతే



ఢిల్లీ: సంజు శాంసన్ను శ్రీలంకతో వన్డే సిరీస్కు ఎంపిక చేయకపోవడంపై భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప స్పందించాడు. శ్రీలంకతో త్వరలో జరగనున్న మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్లకు భారత జట్లను బీసీసీఐ ఎంపిక చేసింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగర్కార్ నేతృత్వంలో ఆటగాళ్లను ఎంపిక చేశారు. టీ20ల్లో సంజూ శాంసన్ కు అవకాశం కల్పించగా.. వన్డే సిరీస్కు మాత్రం ఎంపిక చేయలేదు. శాంసన్ను వన్డేల్లోకి తీసుకోకపోవడంపై భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప స్పందించాడు. సంజుకు ఇలాంటి పరిస్థితి ఎదురవడం ఇదే మొదటిసారి కాదని, ఇది చివరిసారి కూడా కాదని ఉతప్ప పేర్కొన్నాడు. టీమ్ఇండియా ప్రధాన కోచ్గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టడంతో నాయకత్వంలో మార్పు రావడమే ఇందుకు ప్రధాన కారణమని అభిప్రాయపడ్డాడు.
సంజూ శాంసన్ విషయంలో ఇలా జరగడం మొదటిసారి కాదు. చివరిసారి అని కూడా అనుకోను. కానీ, వన్డే అతడి గణాంకాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. ప్రస్తుతం జట్టు నాయకత్వంలో మార్పులు జరుగుతున్నాయి. వాళ్లు కుదురుకోవడానికి భారత క్రికెట్ జట్టు అభిమానులు, మద్దతుదారులుగా కాస్త సమయం ఇవ్వాలి. సంజుకు ఇతర ఆటగాళ్లతో విభేదాలు లేవని అనుకుంటున్నా. ఈ పరిస్థితి తాత్కాలికమే. అతడు తప్పకుండా మళ్లీ జట్టులోకి వస్తాడు. కానీ, అవకాశాలు వచ్చినప్పుడు వాటిని కచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలి. మంచి ఆటతీరును కనబర్చినప్పుడే జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటాడు అని విశ్లేషించాడు.

# సూర్య సూపర్ క్యాచ్

## కొన్ని సెకన్ల పాటు.. మళ్లీ తెరపైకి



ముంబయిః సౌతాఫ్రికాతో జరిగిన టీ20 వరల్డ్కప్ ఫైనల్ మ్యాచ్లో సూర్యకుమార్ యాదవ్ పట్టిన డేవిడ్ మిల్లర్ క్యాచ్ క్రికెట్ చరిత్రలోనే ఒక వండర్గా నిలిచిపోయింది. ఆ క్యాచ్ భారత జట్టు వరల్డ్కప్ టైటిల్ని కైవసం చేసుకోవడంలో టర్నింగ్ పాయింట్ గా నిలిచింది. టీ20 ప్రపంచకప్ 2024లో టీమ్ఇండియా ఛాంపియన్గా నిలిచిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో 7 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో తొలి బంతికి డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్ను బౌండరీ లైన్ వద్ద సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్తో భారత్ విజయం ఖరారైపోయింది. అయితే, ఈ క్యాచ్ కాస్త వివాదాస్పదమైంది. క్యాచ్ అందుకున్నప్పుడు సూర్యకుమార్ కాలు బౌండరీ లైన్కు తాకిందని కొంతమంది ఆరోపించారు. కానీ, రీప్లేలో చూస్తే సూర్య బౌండరీ లైన్కు తాకలేదని స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు ఈ సూపర్ క్యాచ్ చర్చ మరోసారి తెరమీదకి వచ్చింది. మిల్లర్ క్యాచ్ను పట్టిన అనంతరం సూర్యకుమార్తో జట్టు సభ్యులు ఏం మాట్లాడారనే విషయాన్ని ఆల్రౌండర్ అక్షర్ పటేల్ బయటపెట్టాడు.
డేవిడ్ మిల్లర్ బంతిని బాదినప్పుడు నేను మిడ్ వికెట్లో ఉన్నాను. అది సిక్స్గా మారుతుందని భావించా. కానీ, సూర్యకుమార్ క్యాచ్ అందుకున్నాడు. అప్పుడు జట్టు సభ్యులంతా అతడిని నువ్వు బౌండరీ లైన్కు టచ్ అయ్యావా? అని అడిగారు. సూర్యకుమార్ కూడా కచ్చితంగా చెప్పలేదు. మొదట తాకలేదని నమ్మకంగా చెప్పిన అతడు.. కొన్ని సెకన్ల తర్వాత కొంచెం డౌట్గా ఉందని చెప్పాడు. రీప్లే చూసినప్పుడు 99 శాతం మేం ప్రపంచకప్ గెలిచామని అనుకున్నాం. సూర్య అంత ఒత్తిడిలోనూ శరీర బరువును నియంత్రించుకుంటూ అద్భుతమైన క్యాచ్ పట్టాడు అని అక్షర్ పటేల్ పేర్కొన్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో అక్షర్ పటేల్ సూపర్ క్యాచ్ అందుకున్నాడు. మిచెల్ మార్ష్ ఇచ్చిన క్యాచ్ని అక్షర్ బౌండరీ లైన్ దగ్గరలో గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో ఒడిసిపట్టాడు. మ్యాచ్లో ఇది టర్నింగ్ పాయింట్ అని చెప్పొచ్చు. అయితే, తాను పట్టిన క్యాచ్ కంటే ఫైనల్లో సూర్యకుమార్ పట్టిన క్యాచ్ అత్యుత్తమమైందని అక్షర్ పటేల్ పేర్కొన్నాడు.ఇదే సమయంలో.. సూపర్-8లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో తాను పట్టిన క్యాచ్పై కూడా అక్షర్ పటేల్ మాట్లాడాడు. ఆ మ్యాచ్లో మిచెల్ మార్ష్ భారీ షాట్ కొట్టగా.. బౌండరీ లైన్ వద్ద ఉన్న అక్షర్ గాల్లో ఎగిరి మరీ ఒంటిచేత్తో బంతిని ఒడిసిపట్టాడు. ఆ మ్యాచ్లో అది టర్నింగ్ పాయింట్గా నిలిచింది. అయితే.. తాను పట్టిన ఆ క్యాచ్తో పోలిస్తే సూర్య పట్టిన క్యాచ్ అత్యుత్తమమైనదని అతను పేర్కొన్నాడు. అంత ఒత్తిడిలోనూ శరీర బరువుని నియంత్రించుకుంటూ.. అతడు అద్భుతమైన క్యాచ్ పట్టాడని కితాబిచ్చాడు. ఆ క్యాచ్ తమకు వరల్డ్కప్ అందించిందని అన్నాడు.

# బెస్ట్ మూమెంట్ అదే: అశ్విన్



ఢిల్లీ: టీ20 ప్రపంచకప్లో భారత జట్టు విశ్వవిజేతగా నిలవడంతో దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. ఆటగాళ్లతోపాటు అభిమానులు పెద్దఎత్తున సెలబ్రేషన్స్ చేసుకొన్నారు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్లో భారత జట్టు విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. 11 తర్వాత టీమ్ఇండియా ఐసీసీ టైటిల్ అందుకోవడంతో ఆటగాళ్లతోపాటు అభిమానులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఆటగాడిగా ఒక్క ఐసీసీ టైటిల్ను అందుకోని రాహుల్ ద్రవిడ్.. కోచ్గా ఆ కలను నెరవేర్చుకున్నాడు. ఫైనల్లో గెలిచిన అనంతరం ద్రవిడ్ ట్రోఫీని పట్టుకొని భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నాడు. తాజాగా భారత్ టీ20 ప్రపంచకప్ విజయం గురించి టీమ్ఇండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడాడు. టీ20 ప్రపంచకప్ ట్రోఫీని పట్టుకొని సంబరాలు చేసుకోవడం కోసం రాహుల్ ద్రవిడ్ని విరాట్ కోహ్లి పిలిచాడు. ట్రోఫీ అందుకున్న తర్వాత ద్రవిడ్ ఎమోషనల్ అయ్యాడు. ఆనందంతో గట్టిగా అరిచి కప్ని కౌగిలించుకొని కన్నీరుపెట్టుకోవడం నేను చూశాను. నా వరకైతే టీ20 ప్రపంచకప్లో ఇదే బెస్ట్ మూమెంట్ అని అశ్విన్ పేర్కొన్నాడు.
రాహుల్ ద్రవిడ్ కెరీర్లో ఎదుర్కొన్న సవాళ్ల గురించి కూడా అశ్విన్ మాట్లాడాడు. ద్రవిడ్ కెప్టెన్సీలో 2007 వన్డే ప్రపంచకప్లో భారత్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. దీంతో అతడు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడని గుర్తు చేశాడు. తర్వాత ద్రవిడ్ వన్డేల్లో సారథ్య బాధ్యతల నుంచి తప్పుకొని ఓ ఆటగాడిగా మాత్రమే జట్టులో కొనసాగాడని పేర్కొన్నాడు. ద్రవిడ్ భారత కోచ్గా ఎంతో నిబద్ధతతో పనిచేశాడని, ఇంట్లో ఉన్నప్పుడు కూడా జట్టు మెరుగైన ప్రదర్శన చేయడం కోసం ప్లానింగ్ చేసేవాడని అశ్విన్ వివరించాడు.

# భారత్-పాక్ టీ20 సిరీస్ పై.. పాకిస్తాన్ బోర్డు క్లారిటీ



కరాచీ: భారత్, పాక్ జట్ల మధ్య టీ20 సిరీస్ను ఇంగ్లాండ్ లేదా ఆస్ట్రేలియాలో నిర్వహించే అవకాశంపై బీసీసీఐ అధికారులతో పీసీబీ ఛైర్మన్ మొహసిన్ నఖ్వీ చర్చలు జరిపినట్లు వార్తలొచ్చాయి. వాటిని పీసీబీ ఖండించింది. పాకిస్థాన్ వెలుపల భారత్తో టీ20 సిరీస్ ఆడేందుకు తాము ఎలాంటి ప్రతిపాదన చేయలేదని పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్పష్టం చేసింది. ప్రస్తుతం తమ దృష్టి ఛాంపియన్స్ ట్రోఫీని సజావుగా నిర్వహించడంపైనే ఉందని పేర్కొంది. భారత్, పాక్ జట్ల మధ్య టీ20 సిరీస్ను ఇంగ్లాండ్ లేదా ఆస్ట్రేలియాలో నిర్వహించే అవకాశంపై బీసీసీఐ అధికారులతో పీసీబీ ఛైర్మన్ మొహసిన్ నఖ్వీ చర్చలు జరిపినట్లు వార్తలొచ్చాయి.
అయితే వాటిని పీసీబీ ఖండించింది. ప్రస్తుతం మా ముందున్న అతిపెద్ద సవాలు ఛాంపియన్స్ ట్రోఫీ. ఈ టోర్నీని సజావుగా నిర్వహించడం పైనే దృష్టి పెట్టాం. అంతేకాదు పాకిస్థాన్ జట్టుకు తీరిక లేని అంతర్జాతీయ మ్యాచ్ల షెడ్యూల్ ఉంది. కాబట్టి, భారత్తో ద్వైపాక్షిక సిరీస్ గురించి ఆలోచించం అని పీసీబీ వర్గాలు తెలిపాయి. 2012 తర్వాత ఇరుదేశాల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక సిరీస్లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి.

### ఆ విషయం గురించి చర్చించలేదు

పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఎనిమిది దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9వ తేదీ వరకు జరగనుంది. ఇప్పటికే డ్రాఫ్ట్ షెడ్యూల్ను ఐసీసీకి పాక్ క్రికెట్ బోర్డు అందజేసింది. అయితే, ఈ టోర్నీలో భారత్ పాల్గొంటుందా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. భారత ప్రభుత్వం అనుమతిస్తేనే టీమ్ఇండియాకు పాక్ వెళుతుంది. తాజాగా కొలంబోలో ముగిసిన ఐసీసీ వార్షిక సమావేశంలో దీని గురించి చర్చ జరుగుతుందని భావించారు. కానీ, ఈ అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని సమావేశానికి హాజరైన బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ పాక్లో జరిగితే భారత్ పాల్గొంటుందా? లేదా అనే అంశం సమావేశం అజెండాలో లేదని, అందుకే దీనిగురించి చర్చ జరగలేదని పేర్కొన్నారు. టోర్నీకి ఇంకా చాలా సమయం ఉందని, ఈ విషయాన్ని ఐసీసీ చూసుకుంటుందని సంబంధిత అధికారి తెలిపారు.

# భారత్‌తో టీ20 సిరీస్..


### జట్టు ప్రకటించిన శ్రీలంక.. కెప్టెన్ ఎవరంటే?



కొలంబో: భారత్తో త్వరలో జరగనున్న మూడు టీ20ల సిరీస్ కోసం శ్రీలంక జట్టును ప్రకటించింది. శ్రీలంక సెలక్షన్ కమిటీ చరిత్ అసలంక కెప్టెన్గా 16 మంది సభ్యులతో టీమ్ని ఎంపిక చేసింది. టీ20 ప్రపంచ కప్లో జట్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ వానిందు హసరంగ కెప్టెన్సీ నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. దీంతో అసలంకను కెప్టెన్గా ఎంపిక చేశారు. పల్లెకెలె వేదికగా జులై 27, 28, 30 తేదీల్లో మూడు టీ20లు జరగనున్నాయి. ఈ సిరీస్ కోసం టీమ్ఇండియా సోమవారం శ్రీలంక చేరుకుంది. భారత్తోనే ఆగస్టు 2 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్ కోసం శ్రీలంక జట్టును ప్రకటించాల్సి ఉంది. ఈ టూర్లో టీ20ల్లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్, వన్డేల్లో రోహిత్ శర్మ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు.
భారత్తో మూడు టీ20లకు శ్రీలంక జట్టు
చరిత్ అసలంక (కెప్టెన్), పాథుమ్ నిశాంక, కుశాల్ జనిత్ పెరీరా, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్, దినేశ్ చండిమాల్, కమిందు మెండిస్, డాసున్ శనక, వానిందు హసరంగ, దునిత్ వెల్లలాగే, మహీశ్ తీక్షణ, చమిందు విక్రమసింఘే, మతీశా పతిరణ, నువాన్ తుషార, దుష్మంత చమీరా, బినూర ఫెర్నాండో.

## వాళ్లిద్దరూ 2027 ప్రపంచ కప్ వరకు..


# రోహిత్, కోహ్లీలపై గంభీర్



ముంబయి: అంతర్జాతీయ టీ20ల నుంచి రిటైరైన సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి.. టీమ్ఇండియా ఆడబోయే వన్డేలు, టెస్టుల్లో చాలా మ్యాచ్లకు అందుబాటులో ఉంటారని భావిస్తున్నానని కొత్త చీఫ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్లో ఆడేందుకు వాళ్లు ఫిట్గా ఉంటారని ఆశిస్తున్నానని అన్నాడు. భారత జట్టు ప్రధాన కోచ్గా నియమితుడైన తర్వాత తొలిసారి మీడియాతో మాట్లాడిన గంభీర్.. ఫాస్ట్బౌలర్ బుమ్రా పనిభార నిర్వహణ ముఖ్యమని చెప్పాడు. అదే సమయంలో రోహిత్, కోహ్లి క్రమం తప్పకుండా ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఈ విషయం ఇంతకుముందు కూడా చెప్పా. బుమ్రా లాంటి వారి విషయంలో పనిభారం తగ్గించడం ముఖ్యం. ఇక బ్యాటర్లు మంచి ఫామ్లో ఉంటే అన్ని మ్యాచ్లూ ఆడొచ్చు. విరాట్, రోహిత్ టీ20 క్రికెట్ వీడ్కోలు పలికారు. ఇక రెండు ఫార్మాట్లే ఆడతారు. కాబట్టి చాలా మ్యాచ్లు అందుబాటులో ఉంటారని ఆశిస్తున్నా అని గంభీర్ అన్నాడు. బుమ్రా అరుదైన బౌలరని, అతడి విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పాడు. బుమ్రాను ఎప్పుడూ తాజాగా ఉంచడం మా బాధ్యత. అందుకే పనిభార నిర్వహణ. బుమ్రాకు ఒక్కడికే కాదు, చాలా మంది ఫాస్ట్బౌలర్లకు ఈ నిర్వహణ చాలా ముఖ్యం అని అన్నాడు. కీలక సమరాల్లో రాణించగలమని టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్లలో కోహ్లి, రోహిత్ నిరూపించుకున్నారు. వాళ్లిద్దరిలో ఇంకా చాలా క్రికెట్టుంది. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆస్ట్రేలియా పర్యటన వారికి ప్రేరణనిస్తాయి. 2027 ప్రపంచకప్లో ఆడేందుకు వాళ్లు ఫిట్నెస్ కాపాడుకుంటారని ఆశిస్తున్నా అని భారత టీ20 జట్టుతో కలిసి శ్రీలంకకు బయల్దేరే ముందు గంభీర్ చెప్పాడు.
అందుకే సూర్య: ఫిట్నెస్, ఆటగాళ్ల అభిప్రాయాలు, నిలకడగా అందుబాటులో ఉండడం వంటివి హార్దిక్ పాండ్యను కాదని సూర్యకుమార్ యాదవ్ను టీ20 కెప్టెన్గా నియమించడానికి కారణమయ్యాయని సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ అన్నాడు. కెప్టెన్గా సూర్య ఎందుకు? ఎందుకంటే అర్హత ఉన్న ఆటగాళ్లలో అతడూ ఒకడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి కూడా ఎన్నో అభిప్రాయాలు వచ్చింది. సూర్యకు మంచి క్రికెటింగ్ బుర్ర ఉంది. అతడు ప్రపంచంలోనే అత్యుత్తమ టీ20 బ్యాటర్లలో ఒకడు అని చెప్పాడు. ఓ కెప్టెన్ అన్ని మ్యాచ్లూ ఆడగలిగేలా ఉండాలి. సూర్యకు కెప్టెనయ్యే అర్హత ఉందని మేం భావించాం. అతడు తన పాత్రలో ఎలా ఎదుగుతాడో ముందు ముందు మనం చూస్తాం. ఇక హార్దిక్ విషయానికొస్తే.. అతడు ఇప్పటికీ జట్టుకు చాలా ముఖ్యమైన ఆటగాడు. అంతటి నైపుణ్యమున్న ఆటగాళ్లు అరుదు. గత కొన్నేళ్లుగా హార్దిక్కు ఫిట్నెస్ పెద్ద సవాలుగా మారింది అని అగార్కర్ చెప్పాడు. శ్రీలంక పర్యటనకు ఆల్రౌండర్ జడేజాను తప్పించలేదని, ఈ విషయంపై తాము ముందే వివరణ ఇవ్వాల్సిందని పేర్కొన్నాడు. భారత జట్టుకు అతడు చాలా ముఖ్యమైన ఆటగాడని అన్నాడు.



# ఏపీకి నిధుల వరద



## అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు

ఢిల్లీ: ఏపీకి మంచి రోజులు రానున్నాయి. ఏ కూటమిని చూసి గంపగుత్తగా ఓట్లేశారో ఇప్పుడు అదే కూటమి ఏపీ ప్రజలకు అండగా నిలబడుతున్నామని సంకేతం ఇస్తోంది. జగన్ పాలనలో అభివృద్ధి పనులకు నిధుల కొరత ఆటంకం కావడంతో అటు రాజధాని, ఇటు పోలవరం రెండూ పూర్తిచేయలేక ప్రజాగ్రహానికి గురయ్యారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఉమ్మడిగా జతకట్టాయి. ముఖ్యంగా ఈ కూటమిని ప్రజలు గెలిపించడానికి కారణం ఏపీకి మేలు జరుగుతుందనే ఆశతోనే. చంద్రబాబు రాజకీయ అనుభవాన్ని జోడించి కేంద్రం నుంచి నిధులు రాబడతారని పూర్తి విశ్వాసంతో ఓట్లేశారు. ఇప్పుడదే నిజమవుతోంది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విభజన చట్టాన్ని గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులను బడ్జెట్లో కేటాయిస్తున్నామని ఆమె ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయాన్ని బడ్జెట్‌లో కేటాయించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.

అలాగే విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన నిధులు కేటాయింపు బడ్జెట్‌లో చేసినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడిగా ఆమె అభివర్ణించారు. భారతదేశ ఆహార భద్రతకు పోలవరం ప్రాజెక్టు ఎంతో కీలకమైనదిగా ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ చెప్పారు.

వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ

### కేంద్రం వరాల జల్లు



2024-25 కేంద్ర బడ్జెట్ లో ఏపీకి నిధుల వర్షం కురిసింది. కేంద్రం వరాల జల్లును కురిపించింది. అంతా ఊహించినట్లుగానే మంగళవారం కేంద్ర బడ్జెట్ లో ఏపీ రాజధానికి నిధులు సమకూరేలా ప్రకటన చేశారు. ముందుగా అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జార్ఖండ్, బీహార్ రాష్ట్రలతో పాటు ఏపీకి సైతం కేంద్రం ప్రత్యేక నిధులు అందిస్తామని భరోసా ఇచ్చారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. అంతేకాదు నిధులు లేక దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న పోలవరం ప్రాజెక్టుకు కూడా నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు.

కానీ.. అందులో వెయ్యి కోట్లు పెండింగ్‌లో పడిపోయాయి. ఆ తర్వాత అమరావతికి ఎలాంటి సాయం అందలేదు. కానీ ఇప్పుడు ఏకంగా పదిహేను వేల కోట్ల సాయం ప్రకటించారు.

### ఆ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ

ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ తెలిపారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే, విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి సహకారం అందిస్తామని అన్నారు. హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృాఎద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.

### సర్వత్రా హర్షం

నిర్మలమ్మ ప్రకటనతో ఏపీవాసులు పండగ చేసుకుంటున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే వచ్చిన తొలి బడ్జెట్‌లో ఏపీకి కేంద్ర సాయం అందేలా చేశారని సోషల్ మీడియాలో బాబుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి బడ్జెట్‌లోనూ ఏపీకి అన్యాయం జరుగుతూనే ఉంది. అయితే ఈ సారి పరిస్థితి కొంత మెరుగుపడింది. కూటమిని ఎన్నుకుని మంచి పని చేశామని ఆంధ్రా ఓటర్లు ఆనందిస్తున్నారు. నిర్మలా సీతారామన్ కేటాయింపులపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అమరావతి అభివృద్ధికి ఇది ఆరంభమేనని ముందు ముందు మరింత అభివృాఎద్ధి ఉండబోతోందని కేంద్ర బడ్జెట్ సూచన ప్రాయంగా చెప్పినట్లయింది.

### కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు- లోకేష్



ఆంధ్రప్రదేశ్‌కు బడ్దెట్‌లో ప్రాధాన్యం దక్కింది. అమరావతికి రూ. పదిహేను వేల కోట్లు ప్రకటించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ప్రకటించారు. పోలవరానికి పెట్టే ప్రతి ఖర్చు నాబార్డు ద్వారా రీఎంబర్స్ చేస్తారు కాబట్టి బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఎంత మొత్తం అని చెప్పలేదు. ఇంకా ఏపీకి పారిశ్రామిక కారిడార్లు కూడా ప్రకటించారు. ఈ కేటాయింపులపై టీడీపీ నేతలు సంతృప్తి ప్రకటించారు. అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.

### హర్షణీయం

ఏపీ రాజధాని అమరావతికి కేంద్రబడ్జెట్లో రూ. 15 వేలు కోట్లు కేటాయించడంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ అర్థం చేసుకున్నారన్నారు. ఏపీకి కేంద్రం అండగా నిలబడుతోందని చెప్పారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ఏపీని నాశనం చేశారని ఆరోపించారు. ఐదేళ్ల పాటు రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ ఉందని, 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ఎప్పుడూ తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేశారే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ దేశంలో ఏపీ ఒక రాష్ట్రంగా ఉందన్నారు. ఏపీకి కాంగ్రెస్ ఏం చేసిందో అందరికీ తెలుసని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ ద్వారా ఏపీకి జరిగిన నష్టాన్ని మోడీ ప్రభుత్వం పూడ్చే ప్రయత్నం చేస్తోందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఏపీలోని వెనుకబడిన జిల్లాలకు కూడా ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రానికి ఒక్కొక్కటిగా నిధులు విడుదలవుతున్నాయన్నారు. కేంద్ర బడ్జెట్‌ను తాను స్వాగతిస్తున్నానని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.





### మారిపోనున్న అమరావతి రూపురేఖలు



చంద్రబాబు మొదటి సారి సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు అమరావతిని రాజధానిగా ఖరారు చేసి.. భూసమీకరణ చేసి , ఎన్జీటీలో పడిన కేసుల్ని పరిష్కరించుకుని నిర్మాణాలు ప్రారంభించే సరికి మూడున్నరేళ్లు దాటిపోయింది. ఏడాదిన్నరలోనే వీలైనంత ఎక్కువ ప్రోగ్రెస్ చూపించారు . కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమరావతిని పక్కన పెట్టేయడంతో పరిస్థితి మారిపోయింది. ఐదేళ్ల పాటు అమరావతి పిచ్చి మొక్కల ప్రాంతంగా మారిపోయింది. కానీ ప్రభుత్వం మారడం.. కేంద్రం ఏపీ రాజధానికి పదిహేను వేల కోట్ల సాయం ప్రటించడంతో ఇక నిర్మాణాలు పరుగులు పెట్టనున్నాయి. ప్రభుత్వ నిర్మాలతో పాటు ప్రైవేటు సంస్థలు పెద్ద ఎత్తున విద్యా సంస్థలు.. ఏర్పాటు చేయనున్నాయి. అలాగే ప్రముఖ కార్పొరేట్ సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నాయి. ప్రైవేటు పెట్టుబడుల ప్రవాహం పెరిగితే ఇక అమరావతి ఐదేళ్లలో ఓ భారీ సిటీగా మారే అవకాశం ఉంది.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి కూడా కేంద్రం ప్రత్యేక సహకారం ఉంటుందన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ , హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు బడ్జెట్‌లో కేటాయించారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల్లో నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు.

విశాఖ-చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లో ఓర్వకల్లుకు నిధులు ప్రత్యేకంగా విడుదల చేయనునట్లు తెలిపారు. విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ కూడా ఉంటుందన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు.

ప్రత్యేకంగా వెనకబడిన జిల్లాలైన ప్రకాశం, రాయలసీమకు స్పెషల్ ఎకానమీ ప్యాక్‌ను కేంద్రం అందిస్తుందని తెలిపారు. ముందు ముందు అవసరాన్నిబట్టి మరిన్ని నిధులు కేంద్రం ఏపీకి అందజేస్తామని తెలిపారు.

### గతంలో ఎప్పుడూ ఇవ్వనంత సాయం

2014లో రాజధాని లేకుండా ఏపీ ఏర్పాటయింది. ఎన్నికల ప్రచారంలో కూటమిగా పోటీ చేసిన టీడీపీ, బీజేపీ ఢిల్లీని మించిన రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చాయి. స్వయంగా ప్రధాని మోదీ ఇలాంటి ప్రకటన చేశారు. కారణం ఏదైనా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నుంచి అనుకున్నంత సాయం రాలేదు. ఏపీ రాజధాని అమరావతి ప్రణాళికలు మోదీ సహకరించారు కానీ నిధుల విషయంలో మాత్రం అనుకున్నంత సపోర్టు రాలేదు. కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు చొరవతో రెండున్నర వేల కోట్లు మంజూరయ్యాయి



### అమరావతికి ఊపిరిపోసిన కేంద్రం



అమరావతికి కేంద్ర ప్రభుత్వం ఊపిరి పోసింది. అలా ఇలా కాదు ఏకంగా పది హేను వేల కోట్ల రూపాయలు సమకూరుస్తామని .. అదీ కూడా ఈ ఒక్క ఏడాదిలోనే అని స్పష్టమైన ప్రకటన చేయడంతో ఇక అమరావతి అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఆగిపోయిన నిర్మాణాలు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులు పుంజుకోనున్నాయి. పరిపాలనా నగరానికి ఓ రూపు రావడానికి రాష్ట్రం ఒక్క రూపాయి ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా సాయం అందనుంది. అదే సమయంలో ప్రైవేటు సంస్థల పెట్టుబడులు పెరగనున్నాయి. దీంతో అమరావతి ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చెందే సూచనలు కనిపిస్తున్నాయి.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
బుధవారం
24 జూలై 2024


# సూర్య సినిమా

## కోడి రామకృష్ణ 75వ జయంతి వేడుకలు

టాలీవుడ్ చరిత్రలో గొప్ప గొప్ప చిత్రాలను తెరకెక్కించిన దర్శకులు అరుదు. అలాంటి అరుదైన దర్శకుల్లో కోడిరామకృష్ణ ఒకరు. తెలుగు చిత్ర సీమ గురువుగారు అంటూ పిలుచుకునే దర్శక రత్న దాసరి నారాయణరావు శిష్యుడిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు కోడి రామకృష్ణ. విజయవంతమైన చిత్రాలను రూపొందిస్తూ ఒక్కో సినిమాకు ఒక్కో మెట్టుకు ఎక్కుతూ శతాధిక దర్శకుడిగా పేరు తెచ్చుకుని గురువుకి తగ్గ శిష్యుడిగా పేరు సంపాదించుకున్నారు.



ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత కె.రాఘవ నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' చిత్రంతో కోడి రామకృష్ణ దర్శకుడిగా తన ప్రయాణం ప్రారంభించారు. మెగాస్టార్ చిరంజీవి తొలి నాళ్లలో హీరోగా నటించిన ఆ చిత్రం అప్పట్లో 560 రోజులకు పైగా ప్రదర్శింపబడి సెన్సేషన్ క్రియేట్ చేసింది. అక్కడి నుంచి ఆయన వెనుదిరిగి చూసుకోలేదు. ఫ్యామిలీ డ్రామాలు, యాక్షన్ చిత్రాలు, పొలిటికల్ సెటైర్స్, ఫిక్షన్, ఫాంటసీ, థ్రిల్లర్ ఇలా జోనర్ ఏదైనా సరే! ఆయన బ్లాక్ బస్టర్ సినిమాలు తీసి ప్రేక్షకుల హృదయాల్లో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు. చిన్న సినిమాలు తీసి భారీ విజయాలను దక్కించుకున్నారు. స్టార్ హీరోలతో బాక్సాఫీస్ రికార్డులను షేక్ చేయించారు. టాలీవుడ్‌లో మరే దర్శకుడికీ లేనన్ని సిల్వర్, గోల్డెన్ జూబ్లీ మూవీస్ చేసిన ఘనత ఆయనకే సొంతం. ఎ.ఎన్.ఆర్, కృష్ణ, కృష్ణంరాజు, చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, రాజశేఖర్ వంటి హీరో లతో బ్లాక్ బస్టర్స్‌ను తెరకెక్కించటమే కాకుండా దర్శకుడిగా తనదైన ముద్రను వేయటం కోడి రామకృష్ణకే చెల్లింది.



## 'కంగువ' ఫస్ట్ సింగిల్ 'ఫైర్ సాంగ్'

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈరోజు సూర్య పుట్టిన రోజు సందర్భంగా 'కంగువ' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఫైర్ సాంగ్' రిలీజ్ చేశారు. ఈ పాటలో యుద్ధ వీరుడిగా సూర్య మేకోవర్, ఫెరోషియస్ లుక్స్ ఆకట్టుకుంటున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ 'ఫైర్ సాంగ్' కు ఫైర్ ఉన్న పవర్ ఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. శ్రీమణి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా అనురాగ్ కులకర్ణి ఎనర్జిటిక్‌గా పాడారు. 'ఆది జ్వాల.. అనంత జ్వాల..వైర జ్వాల.. వీర జ్వాల..దైవ జ్వాల..దావాగ్ని జ్వాల.. 'అంటూ ఈ పాట సాగుతుంది. 'ఫైర్ సాంగ్' "కంగువ"కు స్పెషల్ అట్రాక్షన్ కానుంది. "కంగువ" చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషర్స్ తెలుగులో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.

### సూర్య44 బర్త్‌డే స్పెషల్ గ్లింప్స్ లాంచ్


వెర్సటైల్ స్టార్ సూర్య గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూర్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక స్పెషల్ గ్లింప్స్ ని లాంచ్ చేశారు. Somewhere in the sea...అనే వర్డ్స్‌తో గ్లింప్స్ ప్రారంభమైయింది. హీరో డెన్ రాయల్ ఎస్టేట్ బయట గ్యాంగ్ మెంబర్స్ అతని రాక కోసం ఎదురుచూస్తుంటారు. "A love, a laughter, a war, awaits for you, the one!"అనే టెక్స్ట్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. ఫ్రెంచ్ గడ్డంతో, సూర్య రగ్గడ్ అవతార్‌లో స్టైల్‌గా డెన్ నుంచి బయటకు వచ్చారు. ఒకరిపై గన్ గురిపెట్టి సూర్య, థియేటర్లలో ఇంటెన్స్ మాస్-యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు ప్రామిస్ చేశారు.

## 'శివం భజే' ట్రైలర్



ఇటీవల విడుదలైన 'రం రం ఈశ్వరం' పాట లిరికల్ వీడియోకి ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో అనూహ్య స్పందన లభించడంతో చిత్ర నిర్మాత మహేశ్వర రెడ్డి రెట్టింపు ఉత్సాహంతో ట్రైలర్ లంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హీరో విశ్వక్ సేన్, దర్శకుడు అనిల్ రవిపుడి, సంగీత దర్శకుడు తమన్ హాజరవ్వగా ట్రైలర్ అద్భుతంగా ఉందంటూ వాళ్ళు ప్రశంసలు కురిపించారు. ట్రైలర్ చూస్తే ఇంటర్నేషనల్ క్రైమ్, మర్డర్ మిస్టరీ, సీక్రెట్ ఏజెంట్, శివుడి ఆట లాంటి అనేక అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. వికాస్ బడిస నేపథ్య సంగీతం కొన్ని సన్నివేశాలని ఎలివేట్ చేయగా శివేంద్ర విజువల్స్ మరికొన్ని చోట్ల హైలైట్ అయ్యాయి. హీరో అశ్విన్ నటనలో విశ్వరూపం చూపించేలా ఉన్నారు. అప్సర్ దర్శకత్వంలో తెరకక్కనున్న ఈ న్యూ ఏజ్ డివైన్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంలో అశ్విన్ సరసన, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించారు. అర్బాజ్ ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీ శర్మ, సాయి ధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యప్ప శర్మ, శకలక శంకర్, కాశీవిశ్వనాథ్, ఇనాయ సుల్తాన తదితరులు ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు.


## "భగవంతుడు" స్పెషల్ పోస్టర్




యంగ్ టాలెంటెడ్ హీరో తిరువీర్ నటిస్తున్న కొత్త సినిమా "భగవంతుడు". ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ నటుడు రిషి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను ఏషియన్ ఫిలిమ్స్ నారాయణ దాస్ నారంగ్, పనస శంకరయ్య గౌడ్ సమర్పణలో రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1గా నిర్మిస్తున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రవి పనస. ఈ సినిమాతో గోపి.జి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న "భగవంతుడు" సినిమా నుంచి హీరో తిరువీర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. "భగవంతుడు" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది.

## 'మిస్టర్ బచ్చన్' సెకెండ్ సింగిల్

ఫస్ట్ సింగిల్‌తో మెలోడియస్ ట్రీట్ తర్వాత 'మిస్టర్ బచ్చన్' మేకర్స్ స్పీకర్‌లను బ్లాస్ట్ చేసే ఎనర్జిటిక్ మాస్ చార్ట్‌బస్టర్‌ను రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ ల మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' నుంచి సెకండ్ సింగిల్ రెప్పల్ డప్పుల్ జూలై 25 న విడుదల కానుంది. ఈ పాట పోస్టర్ రవితేజను కలర్ ఫుల్ అవుట్ ఫిట్ లైవ్లీ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. రవితేజ మాస్, గ్రేస్‌ఫుల్ మూవ్‌లో కనిపించారు. మిక్కీ జె మేయర్ స్కోర్ చేసిన ఈ పాటలో రవితేజ డ్యాన్స్ ఫ్లోర్ ను అదరగొట్టబోతున్నారు. రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్ నటిస్తుండగా, జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. నామ్‌తో సునా హెూగా అనేది సినిమా ట్యాగ్‌లైన్. అయాంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్.



## ఒకల్ట్ థ్రిల్లర్‌తో బెల్లంకొండ సాయి శ్రీనివాస్





యాక్షన్-హల్క్ బెల్లంకొండసాయిశ్రీనివాస్ 12వ సినిమాని లెజెండరీ కోడి రామకృష్ణగారి 75వ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకుంటూ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. పరిశ్రమలోకి అడుగుపెట్టి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కి 12 ప్రతిష్టాత్మక చిత్రం. హై బడ్జెట్, అత్యుత్తమ సాంకే తిక విలువలతో మ్యాసీవ్ స్కేల్‌లో రూపొందుతోంది. ఈ చిత్రానికి డెబ్యూటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహి స్తుండగా, మూన్‌షైన్ పిక్చర్స్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న ఈ చిత్రం బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కి మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ మూవీ. 400 ఏళ్ల నాటి గుడి నేపథ్యంలో ఒకల్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తోంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో హీరో పురాతన ఆలయం ముందు నిలబడి ఉన్నాడు. గుడిపై సూర్యకిరణాలు పడడంతో పోస్టర్ మొత్తం డివైన్ వైబ్ కనిపించింది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ తుపాకీ పట్టుకుని గుడిని చూస్తున్నారు. పోస్టర్ అదిరి పోయింది, గొప్ప ఇంపాక్ట్ క్రియేట్ చేసింది.

## ఆగస్టు 22న పరాక్రమం




బిఎస్ కె మెయిన్ స్ట్రీమ్ప్రతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శక త్వం వహిస్తున్న చిత్రం "పరాక్రమం". శృతి సమన్వి, నాగలక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సిని మా ఆగస్టు 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈరోజు హైదరాబాద్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూవీ రిలీజ్ అనౌన్స్ మెంట్ టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ - మా పరాక్రమం సినిమాను చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్టు 22న విడుదల చేస్తున్నాం. చిరంజీవి ని గారు అని పిలవమని కొందరు కామెంట్స్ పెడుతున్నారు. మన ఇంట్లో అమ్మను అమ్మ అనే పిలుస్తాం అమ్మ గారు అని పిలవం. అలాగే నన్ను ఎంతో ఇన్స్ పైర్ చేసిన చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తాను. ఆయన నాకు శివుడిలా భావిస్తా. పరాక్రమం సినిమా విషయానికి వస్తే ఇదొక సంఘర్షణతో కూడుకున్న కథ. నేను మిడిల్ క్లాస్ కుటుంబం నుంచి వచ్చాను. నారాయణగూడ బాయ్స్ హాస్టల్ లో ఉండేవాడిని. ఆర్టీవో ఆఫీసర్ అబ్బాయి మా పొరుగునే ఉండేవాడు. వాళ్లది రిచ్ ఫ్యామిలీ. నేను ఒక రోజు రోడ్డు మీద క్రికెట్ ప్రాక్టీస్ చేస్తుంటే క్రికెటర్ అవుతావా మీ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఏంటి.. వెనక చూసి ముందుకు వెళ్లాలి బ్రదర్ అన్నాడు. ఆరోజు ఆయన అన్న మాటలు నాలో కసిని నిం పాయి. ఒకరోజు అతను నన్ను తలెత్తుకుని చూడాలి అనుకున్నా. ఆ ఫైర్ తోనే ఈ సినిమాలో నా లోవరాజు క్యారెక్టర్ రాసుకున్నా. అతను ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో. బ్రదర్ నీకు థ్యాంక్స్ చెబుతున్నా. నేను గతంలో నిర్భందం , నిర్భందం 2 , మాంగళ్యం సినిమాలను రూపొందించాను.

## ఎటో వెళ్లిపోయింది మనసు రీ రిలీజ్



ప్రేమ కథా చిత్రాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. పైగా గౌతమ్ మీనన్ వంటి దర్శకులు తీసిన చిత్రాలను అయితే ఎప్పుడూ మరిచిపోలేరు. ఆయన తీసిన ఎన్నో ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ మూవీస్ ఇప్పటి తరాల్ని కూడా అలరిస్తూ ఉంటాయి. నాని, సమంత కలిసి చేసిన 'ఎటో వెళ్లిపోయింది మనసు' అనే సినిమా కుర్రాళ్ల హృదయాల్ని హత్తుకుంది. ఈ మూవీని ఫోటాన్ కథాస్ సమర్పణలో తేజ సినిమా బ్యానర్ మీద సి.కళ్యాణ్ నిర్మించారు. ఆగస్ట్ 2న ఈ చిత్రాన్ని లక్ష్మీ నరసింహా మూవీస్ బ్యానర్ మీద సుప్రియ, శ్రీనివాస్ రీ రిలీజ్ చేస్తున్నారు. పన్నెండేళ్ల క్రితం వచ్చిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ మూవీని మళ్లీ ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నారు. అసలే టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తుండగా.. ఇప్పుడు నాని, సమంతల క్యూట్ లవ్ స్టోరీని తెరపైకి తీసుకు రాబోతున్నారు. గౌతమ్ మీనన్ దర్శకత్వం, ఇళయరాజా సంగీతం ఈ సినిమాను క్లాసిక్‌గా నిలబెట్టాయి.

## ఆపరేషన్ రావణ్ నన్ను హీరోగా ప్రేక్షకులకు మరింత దగ్గర చేస్తుంది



పలాస, నరకాసుర వంటి చిత్రాలతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న రక్షిత్ అట్లూరి నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ సినిమాలో రాధిక శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబో తోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు హీరో రక్షిత్ అట్లూరి కోవిడ్ టైమ్ లో "ఆపరేషన్ రావణ్" మూవీ ఆలోచన మొదలైంది. "పలాస" సినిమా తర్వాత మా సుధాస్ మీడియాలో ఎలాంటి సినిమా చేయాలనే చర్చ మొదలైనప్పుడు ఇప్పుడు యంగ్ జనరేషన్ ఆడియెన్స్‌కు రీచ్ అయ్యేలా థ్రిల్లర్ మూవీ నిర్మిస్తే బాగుంటుందని అనిపించింది.

- నాన్నగారికి సినిమాల మీద ఉన్న ప్యాషన్ నాకు తెలుసు. పలాస టైమ్ నుంచి ఆయన కథా చర్చల్లో పాల్గొనేవారు. ఆ కాన్ఫిడెన్స్ తోనే ఈ మూవీ చేయాలనుకున్నాం. కథ అను కున్న తర్వాత సెట్స్ మీదకు వెళ్లేందుకు కావాల్సినంత టైమ్ దొరికింది. అప్పుడు నేను నరకాసుర, శశివదనే రెండు సినిమాలు చేస్తున్నా. ఈ రెండు సినిమాలు కంప్లీట్ చేసేప్ప టికి "ఆపరేషన్ రావణ్" కథను బాగా డెవలప్ చేసేంత టైమ్ దొరికింది. పర్ఫెక్ట్ స్క్రిప్ట్ అయ్యాక సెట్స్ మీదకు వెళ్లాం.
- షూటింగ్ టైమ్ లో నాన్నగారి డైరెక్షన్ పట్ల నాతో పాటు రాధిక, చరణ్ రాజ్ లాంటి వాళ్లంతా హ్యాపీగా ఫీలయ్యారు. వాళ్లందరినీ సంతృప్తిపరచడం అంత సులువు కాదు. దర్శకుడిగా ప్రతిభ చూపిస్తేనే అది సాధ్యమవుతుంది. రాధిక గారు కూడా మా మూవీకి బాగా సపోర్ట్ చేశారు. సినిమా షూటింగ్ టైమ్ లో నాన్న గారే నన్ను గైడ్ చేసేవారు. నేను ఆయనకు చెప్పేంత అవకాశం ఉండదు. ఆయన అన్నీ తెలుసుకునే దర్శకత్వంలోకి వచ్చారు. తండ్రి దర్శకత్వంలో నటించే అవకాశం ఎంతమంది పిల్లలకు వస్తుందో తెలియదు. ఆయన నాకు ఈ అవకాశం ఇచ్చారని అనుకుంటా.

## "పురుషోత్తముడు" ప్రీ రిలీజ్

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "పురుషోత్తముడు". ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. "ఆకతాయి", "హమ్ తుమ్" చిత్రాలతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రామ్ భీమన "పురుషోత్తముడు" సినిమాను రూపొందిస్తున్నారు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్‌తో రూపొందిన



ఈ సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. "పురుషోత్తముడు" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ డా.రమేష్ తేజావత్ మాట్లాడుతూ - మేము సినిమాల మీద ప్యాషన్‌తో ఇండస్ట్రీకి వచ్చాం. తొలి ప్రయత్నంగా పురుషోత్తముడు సినిమాను నిర్మించాం. మొత్తం ఫ్యామిలీ మెంబర్స్ అంతా కలిసి చూసే ఒక మంచి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చేశామని గర్వంగా చెప్పగలను. మా మూవీలో రాజ్ తరుణ్ 100కి 101 పర్సెంట్ తన ఎఫర్ట్స్ పెట్టారు. అలాగే హీరోయిన్ హాసిని సుధీర్ 104 ఫీవర్‌లో కూడా షూటింగ్ చేసింది. మీరు ఆమె ఫీవర్‌తో ఉండి చేసిన సీన్స్ లేకుండా చేసిన సీన్స్ లో తేడా చెప్పలేరు. చెబితే గిఫ్ట్ ఇస్తాం. అంత బాగా నటించింది. మా డైరెక్టర్ రామ్ భీమన డెడికేషన్ ఉన్న డైరెక్టర్. ప్రొడ్యూసర్స్ యాంగిల్‌లో ఆలోచించే డైరెక్టర్. ఆయన ఆయన సెలెక్ట్ చేసుకున్న వండర్ ఫుల్ టీమ్ పురుషోత్తముడు మూవీని మీ అందరికీ నచ్చేలా అందంగా రూపొందించారు. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నాం అన్నారు.

## 'బహిష్కరణ' సక్సెస్ మీట్

యాభైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి తాజాగా 'బహిష్కరణ' అంటూ వచ్చారు. జీ 5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందిన ఈ వెబ్ సిరీస్‌కు ముఖేష్ ప్రజాపతి దర్శకత్వం వహించారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందిన ఈ వెబ్ సిరీస్ జూలై 19 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజలి మాట్లా



డుతూ.. 'ఏదైనా కొత్తగా ట్రై చేయాలనే క్రమంలోనే పుష్ప అనే పాత్రను ఎంచుకున్నాను. ఈ కారెక్టర్ నాతో ఏడాదిన్నరకు పైగా ట్రావెల్ చేసింది. ఈ పాత్రను నేను అంత ఈజీగా వదిలి పెట్టలేను. పుష్ప ఆడియెన్స్ అందరికీ నచ్చింది. నటిగా నేను బెస్ట్ ఇవ్వాలని అనుకుంటాను. కానీ ఇలాంటి పాత్రలు రాయడం గొప్ప. బహిష్కరణను ఇంత గొప్పగా రాసిన ముఖేష్ గారికి థాంక్స్. ప్రసన్న విజువల్స్ గురించి అందరూ చెబుతున్నారు. సిద్దార్థ్ ఆర్ఆర్ అదిరిపోయింది. రవీంద్ర విజయ్ వంటి ఆర్టిస్టతో పని చేయడం కిక్కిస్తుంది. శివయ్య పాత్రను రవీంద్ర తప్పా ఇంకెవ్వరూ ఇంత బాగా పోషించలేరు. దర్శిగా శ్రీతేజ్ బాగా నటించారు.



సోనమ్‌కపూర్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.